Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్
విజయవాడ్ • వైజాగ్ • గోపాలపట్నం • విజయనగరం • అనకాపల్లి
గాజువాక • శ్రీకాకుళం • కాకినాడ • భీమవరం • అమలాపురం
రాజమహేంద్రవరం • గుంటూరు • ఒంగోలు • నరసారావుపేట
అనంతపురం • కర్నూలు • కడప • సూళ్లూరుపేట • గూడూరు
నెల్లూరు • చిత్తూరు • తిరుపతి • తుని
హైదరాబాద్ - సోమాజిగూడ • దిల్‌సుఖ్‌నగర్ • కూకట్‌పల్లి • చందానగర్
సుచిత్రా సర్కిల్ • సికింద్రాబాద్ • నిజామాబాద్ • ఖమ్మం
వరంగల్ • మిర్యాలగూడ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం

: fb.com/vaartha Digital

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 237 పేజీలు: 8+16 వెల: 6.50

Lalithaa
లలితా జ్యువెల్లరి మార్ట్ లిమిటెడ్




మరెక్కడ ఊహించలేనంత తక్కువ తరుగు!
Bracelets
V.A. 3%
8%
8%
8%
8%
8%
10%
11%
V.A. 9%
9.5%
10%
12%
14%
Oddiyanam
Haaram
10%
Bangles
7%
8%
8%
8.5%
9%
9%
9%
9%
12%
11%
11%
11%
9%
Bangles
Ring
Haaram
Jhumkas
Necklace
Drops
5.5%
5.5%
8%
8%
Blackbeads
10%
10%
10%
12%
12%
12%
Jhumkas
Haaram
Jhumkas
Haaram
12%
12%
Pendants
8%
11%
ఇండియాలోనే అతి తక్కువ ధరకు వజ్రాభరణాలు
రూ. 54000 / క్యారెట్
1 Carat = 200 Milligrams
ఇతర షోరూం మాదిరిగా తరగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు.
V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!
నాణ్యత సర్టిఫికెట్ | E-F కలర్‌గ్రేడ్ & VVS క్లారిటి | ఎక్స్ఛేంజ్ పాలసి
తరుగు V.A. 10%
ఇలాంటి వందలాది బ్లాక్ బీడ్స్ డిజైన్లు, కేవలం 10% తరుగుకే మా వద్ద లభిస్తాయి.
Lalithaa
www.lalithaajewellery.com
PLEASE WATCH MY VIDEOS
@M.KIRANKUMAR_TELUGU
MY PERSONAL INSTAGRAM PAGE
సికింద్రాబాద్ • నిజామాబాద్ • ఖమ్మం • వరంగల్ • మిర్యాలగూడ
హైదరాబాద్ - సోమాజిగూడ • దిల్‌సుఖ్‌నగర్
కూకట్‌పల్లి • చందానగర్ • సుచిత్రా సర్కిల్
లక్షలాది డిజైన్లు!
100% HUID
Customer Care:
90 99 999 916
VIRAL VIDEO
2.5+M
VIEWS


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఖమ్మం
: fb.com/vaartha Digital
Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
27-9-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 237 పేజీలు: 8+16 వెల: 6.50



అక్టోబర్ నెలాఖరుకు డిసిసి అధ్యక్షుల నియామకాలు! 7లో

భారత్ అమెరికా మధ్య త్వరలోనే వాణిజ్య ఒప్పందం 8లో


## ట్రంప్ మరో సుంకాల బాంబు!

# ఔషధాలపై 100% టారిఫ్

### అక్టోబరు 1 నుంచి అమలులోకి

### భారత్ ఫార్మా రంగానికి దెబ్బ



**వాషింగ్టన్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. వ్యాపారులు తొలుత విధించిన సుంకాలకు అలవాటు పడుతున్న క్రమంలోనే ట్రంప్ కొత్త సుంకాలతో అలజడి సృష్టిస్తున్నారు. అక్టోబర్ 1 నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే అన్ని బ్రాండెడ్ లేదా పేటెంట్ ఉన్న ఔషధాలపై 100 శాతం టారిఫ్ విధించనున్నట్లు ఆయన >>7

## కొత్త డిజిపిగా బి. శివధర్ రెడ్డి

### అక్టోబరు 1న బాధ్యతల స్వీకారం

### మరోసారి సీనియర్లను పక్కనపెట్టిన వైనం

### భారీగా సీనియర్ ఐపిఎస్‌ల బదిలీలు?



**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ నూతన డిజిపిగా బత్తుల శివధర్ రెడ్డిని సర్కారు నియమించింది. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణా రావు శుక్రవారం రాత్రి ఆదేశాలు జారీ చేశారు. 1994 బ్యాచ్ ఐపిఎస్ అధికారి అయిన శివధర్ రెడ్డికి వచ్చే యేడాది ఏప్రిల్ వరకు సర్వీసు వుంది. రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం తులేకాలన్ గ్రామానికి చెందిన శివధర్ రెడ్డి ఇంతకు ముందు నల్లగొండ, శ్రీకాకుళం, ఆదిలాబాద్, గుంటూరు జిల్లాల ఎస్‌పిగానూ గ్రే హౌండ్స్ విభాగం కమాండర్‌గానూ హైదరాబాద్‌లోని >>7



శుక్రవారం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్ చాదర్‌ఘాట్ ప్రాంతంలో నీట మునిగిన ఇళ్లు

# మళ్లీ కుండపోత

### మూసారాంబాగ్ బ్రిడ్జి మూసివేత, కుటుంబాల తరలింపు

### అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు26:** రాష్ట్రంలో భారీ వర్షాలపై సిఎస్, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సిఎం సూచించారు. లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అన్నివిభాగాల అధికారులు అప్రమ >>7

# బిసిల కోటా జీవో జారీ


### 42% బిసి రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు సిద్ధం

### నేడో రేపో విడుదల కానున్న షెడ్యూలు

### మండల, జిల్లాపరిషత్ రిజర్వేషన్ల విధివిధానాలు ఖరారు

### నేడు రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం

### పార్టీల సమక్షంలో డ్రా ద్వారా మహిళా రిజర్వేషన్లు




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు26:** స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు వేగవంతం చేసింది. ఈ దిశగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లపై బిసి సంక్షేమశాఖ జీవోను(ప్రభుత్వ ఉత్తర్వులను) విడుదల చేసింది. డెడికేటెడ్ కమిషన్ చేసిన సిఫార్సు మేరకు బిసిలకు 42శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ జీవో నంబర్ 9ను విడుదలచేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఉన్న 50 పరిమితిని ఎత్తివేసి, బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వ ఉత్తర్వులు (జీవో) ఇవ్వాలని ఇటీవల కేబినెట్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. మరోవైపు సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు జరగాలని హైకోర్టు గడువు నిర్దేశించినందున దానికి అనుగుణంగా 42శాతం బిసి రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం జీవో జారీచేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 40 ప్రకారం స్టేట్ పాలసీ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టంచేసింది. ఆర్టికల్ 243డి(6) రాష్ట్రానికి ఏదైనా పంచాయతీలో సీట్లు లేదా పంచాయతీలలోని చైర్‌పర్సన్ల కార్యాలయాలను ఏ స్థాయిలోనైనా లేదా వెనుకబడిన తరగతుల పౌరులకు అనుకూలంగా రిజర్వేషన్ చేయడానికి అధికారం ఇస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇదే రకంగా మున్సిపాలిటీలలోనూ బీసీలకు రిజర్వేషన్ కల్పించేందుకు ఆ ఆర్టికల్ అధికారం ఇచ్చింది. ఈ క్రమంలో రిజర్వేషన్ల నిష్పత్తిని పేర్కొనడానికి 2024లో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బుసాని వెంకటేశ్వరరావు అధ్యక్షతన ప్రత్యేక(డెడికేటెడ్) కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రంలోని వివిధ కులాల ఆర్థిక, సామాజిక, విద్యా,ఉపాధి, రాజకీయ స్థితిగతులపై సర్వే నిర్వహించడం, తర్వాత క్రమాలను ఈ ఉత్తర్వులో ప్రభుత్వం వివరించింది. వన్ మ్యాన్ కమిషన్ స్థానిక సంస్థలలో బిసిలకు 42శాతం రిజర్వేషన్‌ను సిఫార్సు చేస్తూ ప్రభుత్వానికి >>7

## స్పీకర్‌తో ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ

### వివరణకు 30 దాకా గడువు కోరిన కడియం శ్రీహరి

### విదేశ పర్యటనకు ముందే స్పీకర్ విచారణ జరిపే అవకాశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు26:** తెలంగాణ అసెంబ్లీస్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్‌తో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కాలే యాదయ్య, అరికపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్‌లు శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులకు ఇప్పటికే కాలే యాదయ్య, అరికపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్‌లు వివరణ ఇచ్చారు. అయితే, ఈ నెల 30వ తేదీ వరకు కడియం శ్రీహరి గడువు కోరారు. ఈనెల 29 నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యక్ష విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. అక్టోబర్ >>7



మాగంటి సునీత

### జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ అభ్యర్థిగా

## మాగంటి సునీత గోపీనాథ్

### ఖరారుచేసిన పార్టీ అధినేత కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు26:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాగంటి సునీత గోపీనాథ్‌ను పార్టీ అధినేత కెసిఆర్‌ప్రకటించారు. సిట్టింగ్‌ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో, >>7

## భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి

### మొదటి ప్రమాద హెచ్చరిక జారీ, అధికార యంత్రాంగం అప్రమత్తం



**భద్రాచలం టౌన్ సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరిగింది. శుక్రవారం ఉదయం ఆరు గంటలకు 34.8 అడుగుల వద్ద గోదావరి నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతూ శనివారం ఉదయం 6 గంటలకు చేరుకుంది. ఉదయం 8 గంటలకు 41.6 అడుగులు, 9 గంటలకు 42 అడుగులు,10 గంటలకు 42.30 అడుగులు, 11 గంటలకు 42.5 అడుగులు, 12 గంటలకు 43 అడుగులకు చేరుకోగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. అదేవిధంగా మధ్యాహ్నం 1 గంటకు 43.27 అడుగులు,2 గంటలకు 43.50 అడుగులు మూడు గంటలకు 43.90 డుగులు, నాలుగు గంటలకు 44. 20 అడుగులు ఐదు గంటలకు 44.50 అడుగులు, 6 గంటలకు 44.70 అడుగులు ఎనిమిది గంటలకు 45.10 అడుగులు ఎత్తులో 10,18,806 క్యూసెక్కుల వరద నీరు దిగువ ప్రాంతానికి పయనం అవుతుంది. కాగా నేడు ఉదయం 47 అడుగుల చేరువలో గోదావరి ప్రవాహం ఉండనుందని సంబంధిత అధికారులు అంచనాకు వస్తున్నారు. ఆ తర్వాత మరో రెండు అడుగులు తగ్గి మరల అదే స్థాయికి పెరగనుందని తెలుపుతున్నారు. ఈ వారం రోజులు కూడా గోదావరి ఇదే స్థాయిలో ప్రవహించనుందని వెల్లడిస్తున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయగానే అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. గోదావరి నది పరివాహక ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద పరిస్థితులను జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షి స్తున్నదని, ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే అవసరమైన చర్యలు తీసుకోబడతాయని పేర్కొ న్నారు. అప్రమత్తమైన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ముంపుకు గురయ్యే ప్రాంతాల జాబితాను సిద్ధం చేయగా ఆ గ్రామాలను తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించి ఆ గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించి ఎప్పుడు వరదలు ముంచుకొచ్చినా అప్రమత్తంగా ఉండాలని, వెంటనే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని సూచిస్తున్నారు. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేపల వేటకు వెళ్లవద్దని

## ఎలుగుబంటి దాడిలో దంపతులు మృతి

### అనాథలైన ముగ్గురు కూతుళ్లు, కొడుకు

**సిర్పూర్ (టి), సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సిర్పూర్ (టి) మండలంలోని పెద్ద బండ ఫారెస్ట్ బీట్ భీమన్నదేవర సమీపంలో అచెల్లి గ్రామానికి చెందిన పశువుల కాపలదారులు శేఖర్, సుశీల మృతదేహాలు గురువారం రాత్రి లభ్యం కావడం కలకలం రేపింది. కాగజ్‌నగర్ డిఎస్పి, అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా ఎలుగుబంటి దాడిలో మృతి చెందినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. మృతులకు ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు.

విషయం తెలుసుకున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ దండే విట్టల్ సిర్పూర్ సామాజిక ఆసుపత్రికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికిగల కారణాలు అడిగి తెలు సుకున్న ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అందే సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని బాధిత కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అటవీ శాఖ అధికారుల సమగ్ర నివేదిక అందిన తర్వాత తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రభుత్వం తరపున ఇందిరమ్మ ఇల్లు, కుటుంబంలో ఒక రికి కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగం ఇప్పిస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. ఫోరానిక్స్ వారు ఇచ్చిన సమాచారంతో మృతులు ఎలుగుబంటి దాడిలో మరణించినట్లు ఎఫ్డిఓ సుశాంత్ కుమార్ తెలిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఒకరికి పదిలక్షలచొప్పున ఎక్స్రేషియా అందిస్తామన్నారు. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు బాధిత కుటుంబానికి పదివేల రూపాయల అందించారు.

## భారీగా లగ్జరీ కార్ల స్మగ్లింగ్!

### విక్రయదారు బషరత్‌ఖాన్, సహచరుల ఇళ్లలో ఇడి సోదాలు

### అతడివద్ద కారుకొన్న వారిలో కెటిఆర్ మరికొందరు రాజకీయ నేతలు?



బషరత్‌ఖాన్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** విదేశాల్లో తక్కువ ధరకు లభించే ఖరీదైన లగ్జరీకార్లను భారత్‌లో అక్రమంగా స్మగ్లింగ్ చేస్తూ దండిగాలాభాలు గడిస్తున్న కార్లడీలర్లపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) శుక్రవారం నాడు హైదరాబాద్‌లో పలుచోట్ల సోదాలు నిర్వహించింది. ఇందులో భాగంగా లగ్జరీ కార్ల విక్రయ డీలర్‌గా పేరొందిన బషరత్ ఖాన్ ఇంటితో పాటు కార్యాలయంలో, అతని అనుచరుల ఇళ్లలో ఇడి అధికారులు నాలుగు గంటల పాటు సోదాలు నిర్వహించారు. ఫెమా ఉల్లంఘన కింద బషరత్ ఖాన్‌పై ఇడి అధికారులు ఇప్పటికే కేసు నమోదు చే యగా ఇతని వద్ద లగ్జరీ కార్లు కొన్న వారిని విచారించేందుకు సిద్ధమవుతున్నారు. బసరత్‌ఖాన్‌వద్ద లగ్జరీకారు కొన్నవారిలో >>7

### కార్లవిషయంలో తప్పుచేస్తే

## చర్యలకు రెడీ

### లై డిటెక్టర్‌కు సిద్ధం: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు26:** కార్ల విషయంలో తాను తప్పు చేస్తే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు కెటిఆర్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్ మాట్లాడారు. తన అరెస్టుపై కాంగ్రెస్ నేతలు కలలు కంటున్నారని కెటిఆర్ విమర్శించారు. తనఅరెస్టు కోసం >>7

## రహదార్ల నిర్మాణంలో రాజీ లేదు

### 17 కోట్లతో పలు రోడ్లకు శంకుస్థాపన చేసిన మంత్రి ఉత్తమ్

### మండల నాయకుల తీరుపై మంత్రి అసహనం



శుక్రవారం రహదారుల పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి ఉత్తమ్

**గరిడేపల్లి, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో రహదారుల నిర్మాణంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో రహదారులు నిర్మిస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గరిడేపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు 17 కోట్లతో నిర్మిస్తున్న రహదారుల పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలోని రోడ్ల నిర్మాణంలో నిరక్ష్యం వహించడంతో పూర్తిగా దెబ్బతిన్నాయని, వాటి స్థానంలో కొత్తగా రహదారులు నిర్మించేందుకు గరిడేపల్లి మండలానికి 17 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రహదారులు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రోడ్డు నిర్మాణం జరిగే సమయంలో సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యత విషయంలో రాజీపడవద్దని కోరారు. ఈ రహదారు లన్నీ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. సరైన రహదారుల నిర్మాణం ఉన్న ప్రాంతంలో నే అభివృద్ధి అధికంగా జరుగుతుందని తెలిపారు. మండలంలోని గానుగ బండ నుంచి పర్ రెడ్డిగూడెం గ్రామం వరకు కోటి 40 లక్షలతో రెండు కిలోమీటర్లు, గానుగ బండనుంచి మఠంపల్లి మండలంలోని హనుమం తుల గూడెం వరకు 3.5 కోట్లతో కిలోమీటర్లు, కల్మలచెరువు నుంచి చెవ్వారిగూడెం మీదుగా నేరేడుచర్ల మండలం దర్శించర్ల వరకు 3.5 కోట్లతోతో 4.6 కిలోమీటర్లు, కల్మలచెరువు నుంచి గానుగ బండ వరకు 2.8 కోట్లతో 4 కిలోమీటర్లు, కల్మలచెరువునుంచి పాలకీడు మండలం లోని సబ్ స్టేషన్ వరకు 4.2 కోట్లతో 6 కిలోమీటర్లు, కల్మలచెరువు నుంచి బత్తల పాలెం వరకు 3.5 కోట్లతో 5 కిలోమీటర్లు, కల్మలచెరువు నుంచి సోమల తండా వరకు 84 లక్షలతో 1.2 కిలోమీటర్ల దూరం తో రోడ్లు నిర్మిస్తున్నట్లు ఆయన వివరించారు. అనంతరం గానుగ బండలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాన్ని దర్శించుకుని అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ ఆయన బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

**మండల నాయకుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన మంత్రి :**

గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై మంత్రి ఉత్తమ్ అసహనం వ్యక్తం చేయడమే కాకుండా ఒకింత ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. గానుగ బండ గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మంత్రి అభివృద్ధి పనులపై ప్రజలకు వివరించేందుకు కనీసం మైక్ సక్రమంగా ఏర్పాటు చేయకపోవడం పట్ల ఆయన సభా ప్రాంగణంలోనే అసహనాన్ని వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న పనులను ప్రజలకు వివరించకుంటే ఎలాఅని ఆయన ప్రశ్నించారు. తమ పర్యటనకు వచ్చినప్పుడు తనతోపాటు నాయకులు ఉండేందుకు, కనిపించేందుకు చూపిస్తున్న శ్రద్ధ గ్రామాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై చూపించడం లేదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అక్కడ నుంచి కల్మలచెరువులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనపాల్గొన్నారు. అక్కడ మాట్లాడుతూ కూడా గానుగ బండలో చేసిన అభివృద్ధి పనులపై వివరిద్దామంటే మైక్ సరిగ్గా పనిచేయలేదని ఇక్కడైనా పనిచేస్తుందా లేదా అని ఆయన అనడం గమనార్హం. మరోసారి ఇలాజరగకుండా మండల పార్టీబాధ్యులు చూసుకోవాలని ఆయన చురకలు అంటించారు. కార్యక్ర మంలో హుజూర్నగర్ ఆర్డీవో శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఈ ఈ వెంకటయ్య, తహసిల్దార్ బండ కవిత, హుజూర్నగర్ సిఐ చరమంద రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మండల పార్టీనాయకులు పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్, మూల గుండ్ల సీతారాం రెడ్డి, బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చామకూరి రజిత, పెండెం ముత్యాలగౌడ్, గుండు రామాంజిగౌడ్, పరమేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

వార్త

చాలా మంది లోభులవడం వల్ల ఎందరో ఆకలితో అలమటిస్తున్నారు. ఇతరులతో పంచుకోవడం ఎలాగో తెలుసుకుంటే సమస్య ఉండదు.

-జి.ముర్రే

# స్వదేశీ ఉద్యమ సంకేతం!

స్వాతంత్ర్యోద్యమ సమరంలో విదేశీ వస్త్రాల బహిష్కరణకు ఉద్యమకారులు ఎంతగా ఉత్సాహంలో నడుంకట్టారో, ఇప్పుడు విదేశీ తయారీ వస్తువులను మించి స్వదేశీ తయారీని ఆహ్వానించాల్సిన ఆవశ్యకతను ప్రధాని నరేంద్రమోడీ పదేపదే నొక్కి చెబుతున్నారు. అప్పటిలోలా బహిష్కరణ వంటి ఘాటైన పదాలను కాకుండా మన ఉత్పత్తులే మనకు శ్రీరామరక్ష అనే ధోరణిలో తన స్వీయ అభిప్రాయాన్ని భారతీయులకు నచ్చచెబుతున్నట్లుగా ప్రస్తావిస్తున్నారు. ఈపరిస్థితి భారత దేశానికి ఎందుకు అవసరమయ్యిందో అందరికీ తెలిసిందే. విదేశాల నుంచి భారత్‌కు దిగుమతి చేసుకుంటున్న వస్తువుల విషయంలో అమెరికా భిన్న వైఖరి అవలంబిస్తూ విద్వేష భావాలను వెళ్లగక్కుతున్న పరిస్థితులే అందుకు కారణం. నరేంద్రమోడీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి భారతీయులకు అనేక సందర్భాల్లో, వివిధ విషయాల్లో ఎలా ఉండాలో చెబుతూనే ఉన్నారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్, స్వచ్ఛభారత్ వంటి అనేక నిర్మాణాత్మక పథకాలను ప్రవేశపెట్టారు. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం కింద చిప్‌ల నుంచి షిప్‌ల వరకు మనమే రూపకల్పన చేసుకోవాలని ప్రధాని భారతీయులను ప్రోత్సహిస్తున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన దాదిగా తొలినాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ రూపొందించిన విధానాలను సైతం ప్రస్తుత కాలమాన పరిస్థితులకుఅనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. దేశ రక్షణ వ్యవస్థకు సంబంధించి అన్ని ఆయుధాల విడిభాగాల మీద 'మేక్ ఇన్ ఇండియా' ముద్ర ఉండేలా నిర్ణయించినట్లు ప్రధాని ఇటీవల సమావేశాల్లో చెప్తున్నారు. ఢిల్లీ గ్రేటర్ నోయిడాలో ఉత్తర్‌ప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ప్రారంభ సభలో మాట్లాడుతూ ప్రధాని ఇటీవల తలెత్తిన పరిస్థితుల రీత్యా స్వదేశీ తయారీపై బాగా దృష్టి సారించాల్సిన పరిస్థితులను వివరించారు. భారత సైనిక వ్యవస్థ దేశీయ ఆయుధాలనే కోరుకుంటోందని ఇతర దేశాల ఆయుధ బేహారులపై ఆధారపడరాదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లో కేవలం రక్షణఉత్పత్తుల కోసం ప్రత్యేక కారిడార్‌నే ఏర్పాటు చేస్తున్నట్లు, రష్యా భాగస్వామ్యంలో యుపిలోనే ఏకె 203 రైఫిళ్లనుతయారు చేస్తున్నట్లు వివరించారు. దేశంలో 55 శాతం మొబైల్ ఫోన్లను ఉత్తరప్రదేశ్‌లోనే తయారు చేయనున్నట్లు వెల్లడించారు. మొబైల్ల తయారీలో భారతదేశం ప్రపంచంలోనే ద్వితీయ స్థానంలో ఉండడం గర్వకారణమని ప్రధాని వివరిస్తున్నారు. కొత్తగా తెచ్చిన జిఎస్టీ సంస్కరణలతో స్వదేశీ వస్తువులకు, ఆటోమేటిక్, రవాణా వాహనాలపై సైతం పన్నులు తగ్గినందున ఇక్కడ సమకూర్చుకునేందుకు భారతీయులు ముందుకొస్తున్నారన్నారు. భారత్ స్వయం సమృద్ధిని సాధించాల్సిన ఆవశ్యకత ఉందని, ఇతర దేశాలపై ఆధారపడడం తగదని, దానిని తగ్గించుకోవాలని చూస్తోందన్నది ప్రభుత్వ సంకల్పం. అమెరికాఅధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ వాచాలత, సుంకాల వడ్డింపు తర్వాత భారత్ మరింత దృఢనిశ్చయంతోఉంది. బ్రహ్మోస్ క్షిపణుల తయారీకి ఇప్పుడు భారత్‌పెట్టింది పేరు. సొంత అణ్వాయుధాలతో పాటు, ఆయుధ సంపత్తి కలిగి ఉండ డంలో భారత్ ముందంజలో ఉంది. గత 11ఏళ్లుగా 'మేకిన్ ఇండియా' కార్యక్రమం సాగుతోంది. దేశీయ కంపెనీలను ఉత్పత్తులను ప్రోత్సహించడానికి తెచ్చిన పథకంగాఘనత కెక్కింది. అయినా ఎందుకో ఈపథకం కింద ప్రారంభించిన ఎన్నోరంగాల స్టార్టప్‌లు ప్రస్తుతం మూసివేతకు గురైనట్లు కొన్ని గణాంకాలు చెబుతున్నాయి. స్వదేశీ మంత్రం దేశ స్వాతంత్ర్యానికి శక్తినిచ్చి ముందుకు నడిపించినట్లే తాజా పరిస్థితులు భారతదేశ శ్రేయస్సుకు ఆలవాలమవుతాయని ప్రధాని ఆదినుంచి చెబుతూనే ఉన్నారు. ట్రంప్ సుంకాల తాకిడి తర్వాత ఈనినాదం మరింత దద్దరిల్లిపోయింది. 11ఏళ్లుగా కొద్దోగొప్పగానో సాగుతున్న మేక్ ఇన్‌ఇండియా ప్రయత్నాలు ఈసారైనా మరింత ముందుకు సాగిపోతాయని ఆశిద్దాం. ప్రస్తుతం తెలిసోతెలియకో విదేశీవస్తువులు మన దైనందిన జీవితంలో భాగమయ్యాయి. కాని ఇక పైనైనా స్వదేశీతయారీ వస్తువుల వినియోగం అవసరమన్న విషయం విస్తృత ప్రాచుర్యంలోకి వినిమయంలోకి రావాలి. ఇకపై భారతీయులంతా దేశంలోతయారైన వస్తువులనే వినియోగించాలి. కొనుగోలు చేయాలి. ప్రతిదుకాణమూ స్వదేశీ వస్తువులనే అలంకరించాలి. స్వదేశీవస్తువులనే కొంటానని గర్వంగా ప్రతినపూనాలని ప్రధాని కోరుతున్నారు. ఈమేరకు అన్ని సందర్భాల్లోనూ విస్తృత ప్రచారం చేపడుతున్నారు. ఆ మేరకు తయారీ రంగం అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తిచేశారు. ఇతర దేశాలపై ఆధారపడడ మన్నది భారత్‌కు అతిపెద్దశత్రువని ఆనాడే ప్రధాని చెప్పారు. 140 కోట్లమంది ప్రజల భావితవ్యాన్ని విదేశీ శక్తులపాలు చేయబోమని ఎంతో ఆత్మనిర్భరతతో ప్రకటించారు. 2014 సెప్టెంబరు 25న పెద్దఎత్తున ప్రచారంలోకి వచ్చిన'మేకిన్ ఇండియా' మళ్లీ స్వదేశీ వస్తు తయారీ ఉద్యమానికి పునరంకితం కావడం ఆహ్వానించదగినదే. ఈదేశానికి అవసరం కూడా. ఏడున్నర దశాబ్దాలుగా నెరవేరని ఆశయంకొత్త సంకల్పంతో ముందుకుసాగడం ఎంతోఅవసరం. తయారీ రంగంలోయేటా 12-14శాతం వృద్ధిరేటు, 2022 నాటికి జిడిపిలో తయారీరంగం వాటాను 25 శాతానికి పెంచడమనే లక్ష్యంతో తొలిఅడుగులు వేసినాపూర్తి లక్ష్య సాధన జరుగలేదు. ఆనాటికి కనీసం 10కోట్ల ఉద్యోగాల కల్పన జరుగుతుందని కేంద్రప్రభుత్వం అంచనా వేసింది. కానీ ఇప్పుడదే లక్ష్యంతో మేకిన్ ఇండియా పునఃసంకల్పంతో పరుగులుపెట్టాలని జాతిజనులందరూ కోరుకుంటున్నారు.

ఘర్షణల వల్ల శక్తి వృథా అవుతుంది. హెచ్చుతగ్గులు వస్తాయి. ఆందోళనలు చెలరేగుతాయి. అశాంతి కలుగుతుంది.



ఐ.జాన్సన్

ఎవరైనా మనకు ఇచ్చేది తాత్కాలికమైనది. కృషితో సంపాదించుకునేది శాశ్వతమైనది.



మహాత్మా గాంధీ

# తెలుగుపై ఆర్భాటాలే కానీ ఆచరణేది?

**స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనే కాదు అంతకుముందు బ్రిటిష్ కాలంలో కూడా సివిల్ సర్వీస్ అధికారులకు, వారు పనిచేసే ప్రాం తాల్లోని స్థానిక భాష కొంతవరకు వచ్చి ఉండాలని నిబం ధనలను విధించారు. ఆ నిర్ణయం మేరకు 1816లో భారత్ లో అడుగుపెట్టిన సివిల్ సర్వీస్ ఉద్యోగి చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవడమే కాదు ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. అలాగే మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ తెలుగుకు పుట్టినిల్లు అయిన ఉభయ రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం చేయడం ఏమాత్రం సమంజసం కాదు.**

దామెర్ల సాయిబాబ

మాతృభాషను సంరక్షించుకోవాల్సిన అవసరం, ఆవశ్యకత గురించిపెద్దలు పదేపదే చెబుతుంటారు. అమ్మ భాషలో ఉన్న ఆత్మీయత, ఆనందం మరెందులోనూ లభించదని తెలియని విషయం కాదు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో భాషలకు లిపి లేకపోవడంతో విద్యారూపంలో అందించే ప్రయత్నాలు చేయకపోవడం వల్ల కాలగర్భంలో కలిసిపోతున్నాయి. ఇప్పటికే ఎన్నో భాషలు కనుమరుగయ్యాయి. రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర కలిగిన తెలుగు భాష పరిస్థితి అంత ఆశాజనకంగా కన్పించడం లేదు. ఒకనాడు సంస్కృతం, ప్రాకృతం, అరబిక్, పార్సీ, ఉర్దూ, పోర్చుగీస్, ఇంగ్లీష్‌తోసహా అనేక భాషల ప్రభావాన్ని తట్టుకొని నిలబడగలిగిన తెలుగుకు ప్రస్తుతం ఆశించిన మేరకు ఆదరణ లభించడం లేదేమోననిపిస్తున్నది. మాతృభాష అయిన తెలుగుపై పాలకులకు అభిమానం, ప్రేమవాత్సల్యం లేదనుకోలేం. తెలుగుకు ఉన్న ప్రాముఖ్యతను చాటిచెప్పేందుకు ప్రపంచవ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోట్లాదిరూపాయలు వెచ్చిస్తున్నారు. తెలుగుభాషపై ఉన్న మక్కువను చాటేందుకు తెలుగును నలుదిశలా వ్యాప్తి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలే ఇవి. అందులో మరో వాదనకు తావులేదు. కానీ మరోకపక్క తెలుగు రాష్ట్రాల్లోనే క్షేత్రస్థాయిలో ఇంగ్లీషు మోజులో పడి తెలుగుకు తీరని అన్యాయం చేస్తున్నారనే వాదనను కొట్టివేయలేం. తెలుగు భాషకు జరుగుతున్న ద్రోహం అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించిఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. ఇదంతా పరాయి ప్రభువులు ఎవరో చేస్తున్నది కాదు. ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటున్న నేతలే కావడం విచారకరం. ప్రపంచం గ్లోబల్ విలేజ్‌గా మారిందనే మాట వాస్తవం కావచ్చు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అని పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులిడాల్సిందే. కానీ మాతృభాషపై అభిమానం పెంచుకోవడం, ప్రోత్సహించడం తప్పుకాదు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ తెలుగు రాష్ట్రాల్లోనే మమ్మీడాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగులో బోధించే ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థలు దాదాపు మూతపడ్డాయనేచెప్పొచ్చు. అక్కడక్కడ కొద్దిగా మిగిలి ఉన్నా అవికూడా కనుమరుగయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. ఇంగ్లీషు చదివించడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. తెలుగు మాట్లాడేవారినిప్రభుత్వ కార్యాలయాల్లో చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత హిందీతో పోటీపడిన తెలుగు భాష దేశంలోనే ఒక విశిష్ట గుర్తింపు పొందింది. తమిళ, కన్నడ, మలయాళం వంటి వాడుకలో ఉన్న ఇరవైఆరు ద్రవిడ భాషల్లో తెలుగుది ప్రత్యేక స్థానంగా చెప్పొచ్చు. ఒకప్పుడు రాజ్యాలేలిన భాషలు క్రమేపీ కనుమరుగయ్యే పరిస్థితికి చేరుకుంటున్నాయి. ఐరోపాలో గ్రీక్, లాటిన్, భారత్‌లో సంస్కృతం తదితర భాషల పరిస్థితి అలాగే ఉంది. కానీ ఎన్నోదేశాలు తమ మాతృభాషలోనే విద్యాబోధనవైపు అడుగులు వేస్తూ ఆయా భాషల ఉనికిని కాపాడుకోవడమే కాదు ప్రోత్సహించి ఉన్నత స్థానంలో ఉంచేందుకు నిరంతరం ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి. జపాన్, సింగపూర్, కాంబోడియా, వియత్నం, థాయిలాండ్, మలేసియా తదితర దేశాల్లోవిద్యాబోధన పాఠశాలల స్థాయిలోనే మాతృభాషలో జరుగుతుంది. జింబాబ్వే తదితర ఆఫ్రికా దేశాలు పాఠశాల విద్యను మాతృభాషకే పరిమితం చేస్తున్నాయి. ఇక రష్యా, ఫ్రాన్స్, చైనా తదితర దేశాధ్యక్షులు ఆంగ్లభాషలో సరైన పరిజ్ఞానం ఉన్నా విదేశీ నాయకులతో

ఒక్క మాట

తమతమ భాషల్లోనే మాట్లాడుతున్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగులో తమభావాలను స్పష్టంగా చెప్పగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసేంత పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడడం, నామోషిగా భావించే రోజులు దాపురించాయి. ఇంకొకపక్క తెలుగు అమలుకు ఎన్నోచట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అమలుకు నోచుకోవడం లేదు. పేరుకు అధికారభాష సంఘాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత రెండు అధికార భాషాసంఘాలు ఏర్పడ్డాయి. ఏదో నామ మాత్రపు అధికారాలు కూడా ఆసంఘాలకు లేకుండాచేశారు. గతంలో పనిచేసిన అధికార భాషసంఘం అధ్యక్షులు జిల్లాల్లో పర్యటించి ఏమేరకు అమలు చేస్తున్నారో, చేయకపోతే ఎందుకు చేయలేదంటూ సమీక్షలు, సమావేశాలు పెట్టి సంబంధిత అధికారులకు నోటీసులు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అవి అలంకారప్రాయంగా తయారయ్యాయి. ఇంతటి సుదీర్ఘచరిత్ర కలిగిన తెలుగును 1966 మే 14న ఆనాటి ఉమ్మడి రాష్ట్రంలో అధికార భాషగా గుర్తించారు. పరిపాలనకు సంబంధించిన ఉత్తరప్రత్యుత్తరాలు, ఫైళ్లు అన్నీ తెలుగులో ఉండాలని నిర్దేశించారు. ప్రాథమిక స్థాయి నుండి తెలుగు బోధనకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చారు. కానీ అన్ని పక్కన పెట్టి ఇప్పుడు ఇంగ్లీషుకు అగ్రపీఠం వేస్తున్నారు. ఒకటో తరగతే కాదు, అంతకుముందు రెండేళ్లనుండి ప్రారంభమయ్యే విద్యాభ్యాసంలో నర్సరీ, ఎల్‌కేజి అంటూ ఇంగ్లీషులోనే మొదలు పెడుతున్నారు. జీవిత సారాంశాన్ని వడబోసి రచించిన, సుమతీ, వేమన, దాశరథి, ధర్మపురి లక్ష్మీనర్సింహ లాంటి శతకాలు కనుమరుగైపోతున్నాయి. తెలుగుకు ఆదరణ తగ్గిపోతుందని తెలుగుభాషాభిమానులు పడే ఆవేదన అర్థం చేసుకునేవారే లేకుండాపోయారు. ఇదంతా ఒక ఎత్తైతే ఉభయ రాష్ట్రాల్లో తెలుగు అమలులో జరుగుతున్ననిర్లక్ష్యం, అశ్రద్ధ సామాన్యులను సైతం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది. గతంలో ఒకసారి పోలీసు అకాడమీ నిర్వహించిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. నేరాల్లో చార్జ్‌షీట్ పకడ్బందీగా తయారుచేసి న్యాయస్థానాల్లో దాఖలు చేయకపోవడం వల్ల కేసులు వీగిపోతున్నాయనే వాదనలు అప్పట్లో బాగా వినిపించాయి. దీనిపై ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పోలీసు అకాడమీ సమగ్ర అధ్యయనం చేసేందుకు క్షేత్రస్థాయిలో ఐదారువేల మందికిపైగా కింది స్థాయి పోలీసు ఉద్యోగులను కలుసుకొని సమాచారాన్ని సేకరించింది. ఆంగ్లభాష అంతగా రాని టైపిస్టులతో అభియోగ పత్రాన్ని తయారు చేయిస్తున్న విషయం ఆ అధ్యయనంలో వెలుగు చూసింది. తాను చెప్పదలుచుకున్నది పూర్తిగా, స్పష్టంగా, వివరంగా బాధితులు తెలుగులో చెప్తున్న విషయాలు ఆంగ్లంలోకి తర్జుమా చేయడంలో అంతగా ప్రావీణ్యత లేని కిందిస్థాయి ఉద్యోగులు తర్జుమా చేయడంలో చాలా మారిపోతున్నాయి. బాధితుల్లో చాలా వరకు ఆంగ్లభాష పరిజ్ఞానం లేకపోవడంతో చార్జ్‌షీట్‌లో ఏమిరాశారో తెలియకుండాపోయి కేసులు వీగిపోతున్నాయి. కంప్యూటర్లు వచ్చిన తరువాత మరింత సులభమైపోయింది. ఇది పోలీసు శాఖకు సంబంధించిన ఉదాహరణ మాత్రమే. ప్రజలతో నేరుగా సంబంధాలుండే రెవెన్యూ, మున్సిపల్, రవాణా వైద్యఆరోగ్యం తదితర అన్ని శాఖల్లోనూ ఇవే ఇబ్బందులు సామాన్యులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే ఎందరో బీదాబిక్కీలకే కాదు మధ్యతరగతి వర్గాలకు కూడా ఎంతోమేలు జరుగుతుంది. ఇది పాలకులకు తెలియంది కాదు. దేశంలో ఎన్నో రాష్ట్రాల్లో కిందిస్థాయి పోలీసు అధికారులతోపాటు ప్రభుత్వ కార్యాలయాల్లోతమ ఉత్తరప్రత్యుత్తరాలను ఆయా స్థానిక భాషల్లోనే జరుపుకుంటున్నారు. తెలుగురాష్ట్రాల్లో అమలు చేయాలంటే పెద్ద కష్టం కాదు. కొత్త చట్టం కూడా చేయాల్సిన పనిలేదు. ఇటీవల కాలంలో కొన్ని జిల్లాల్లో న్యాయాధికారులు తెలుగులో కూడా తీర్పులిస్తున్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పులను దేశంలోని ఆయా భాషల్లోకి తర్జుమా చేసి అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతనే కాదు అంతకుముందు బ్రిటిష్ కాలంలో కూడా సివిల్ సర్వీస్ అధికారులకు, వారు పనిచేసే ప్రాంతాల్లోని స్థానిక భాష కొంతవరకు వచ్చి ఉండాలని నిబంధనలను విధించారు. ఆ నిర్ణయం మేరకు 1816లో భారత్‌లో అడుగుపెట్టిన సివిల్ సర్వీస్ ఉద్యోగి చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్ తెలుగు భాషను నేర్చుకోవడమే కాదు ఏకంగా ఒక నిఘంటువును రూపొందించి తెలుగు ప్రజలు మరిచిపోలేని సేవలు అందించారు. సభలు, సమావేశాలు ఏర్పాటు చేసి తెలుగు గురించి గొప్పలు చెప్పుకుంటే చెప్పుకోండి. అలాగే మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనివ్వండి. కానీ తెలుగుకు పుట్టినిల్లు అయిన ఉభయ రాష్ట్రాల్లో తెలుగుకు ద్రోహం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. ●

# హెచ్-1బి కొత్త విధానంతో ప్రతికూల ప్రభావం?

రామ కిష్టయ్య సంగన భట్ల

అమెరికాలో ఉన్నత నైపుణ్యాలు కలిగిన విదేశీ ఉద్యోగులను నియమించడానికి ఉపయోగించే ప్రధాన వీసా పథకం హెచ్-1బీ. 1990లో యూఎస్ కాంగ్రెస్ ఆమోదించిన ఇమ్మిగ్రేషన్ యాక్ట్ ద్వారా ఈ వీసా ప్రవేశపెట్టబడింది. అప్పటి నుండి ఇది అమెరికా టెక్నాలజీ, ఇంజినీరింగ్, వైద్య, పరిశోధన రంగాల్లో కీలక పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతంప్రతి సంవత్సరం 85,000 హెచ్-1బీ వీసాలను జారీ చేస్తున్నారు. అందులో 65,000 సాధారణ కేటగిరీకి, 20,000 అమెరికా విశ్వవిద్యాలయాల్లో మాస్టర్స్ డిగ్రీ లేదా అంతకంటే పైచదువులు పూర్తిచేసిన వారికి కేటాయిస్తారు. గణాంకాల ప్రకారం ఈవీసాలలో దాదాపు 70శాతం వరకు భారతీయులకే లభిస్తున్నాయి. ఉదాహరణకు, 2022లో జారీ చేసిన మొత్తం హెచ్-1బీ వీసాలలో 72.6 భారతీయులే. 2019లో జారీ చేసిన 188,123 హెచ్-1బీ వీసాలలో 131,549 భారతీయులే పొందారు. ఈ సంఖ్యలు భారతీయ ఐటీ ప్రతిభ ప్రపంచ వ్యాప్తంగా ఎంత ప్రాధాన్యం పొందిందో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ వంటి ఐటీ సంస్థలు వేలాది మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లను అమెరికాలోని ప్రాజెక్టుల కోసం పంపుతున్నాయి. అయితే తాజాగా అమెరికా ప్రభుత్వం ప్రకటించిన కొత్త విధానం ఈ సమీకరణాన్ని పూర్తిగా మార్చే అవకాశం ఉంది. కొత్త మార్పుల ప్రకారం లాటరీ విధానానికి బదులు నైపుణ్యాలు, జీతస్థాయి ఆధారంగా వీసాలను కేటాయించనున్నారు. అంటే, ఎక్కువ జీతం ఇచ్చే ఉద్యోగదారులకు ప్రాధాన్యం లభిస్తుంది. దీనివల్ల తక్కువ జీతాలతో భారతీయులను నియమించే ఔట్‌సోర్సింగ్ కంపెనీలకు గట్టి దెబ్బ తగలవచ్చు. అలాగే వీసా గడువు పొడిగింపు కఠినతరం చేయడం, డాక్యుమెంటేషన్ ప్రక్రియను మరింత కఠినతరం చేయడం వంటి అంశాలు కూడా చేరాయి. ఈ మార్పులు భారతీయ ఐటీ రంగంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. భారతీయ ఐటీ సేవల నుండి అమెరికాకు వచ్చే ఆర్థికలాభం 2023-24 ఆర్థిక సంవత్సరంలోనే దాదాపు 150 బిలియన్ అమెరికన్ డాలర్లు. అమెరికాలో పనిచేస్తున్న భారతీయ ఐటీ నిపుణులు సుమారు 4.5 లక్షల మంది ఉన్నారని అంచనా. వీరి మీద వీసా పరిమితులు విధించడం వల్ల ఆర్థిక లావాదేవీలు మాత్రమే కాదు, వారి కుటుంబాల భవిష్యత్తు పైనా ప్రతికూల ప్రభావం చూపుతుంది. గ్రీన్ కార్డ్ ప్రక్రియలో భారతీయులకు ఎదురయ్యే ప్రధాన సమస్యలు వేచి చూసే కాల వ్యవధి. ప్రస్తుతం గ్రీన్‌కార్డ్ కోసం సుమారు 10-15 సంవత్సరాలు వేచి ఉండాల్సివస్తోంది. దీనివల్ల భారతీయ కుటుంబాలు అనిశ్చితి, ఆందోళనలో మునిగి పోతున్నాయి. చాలామంది ఇతర దేశాలు కెనడా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాలను ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారు. భారత ప్రభుత్వం ఈ విషయంపై పలు మార్లు అమెరికా అధికారులతో చర్చలు జరిపింది. 2017లో ప్రధాని నరేంద్రమోడీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైనప్పుడు కూడా హెచ్-1బీ వీసా సమస్య ప్రస్తావనలోకి వచ్చింది. ఇటీవల ప్రధాని మోడీ-ప్రెసిడెంట్ జో బైడెన్ సమావేశాల్లో కూడా ఇదేఅంశం ప్రస్తావనలోకి వచ్చింది. అమెరికా వీసాపరిమితులు భారతీయ ఐటీరంగాన్ని మాత్రమే కాకుండా అమెరికా టెక్‌రంగాన్నే దెబ్బతీయవచ్చని భారత్ స్పష్టంగా చెబుతోంది. ●

# ఆర్థిక ప్రగతిలో పర్యాటక రంగం కీలకం



డాక్టర్ రామకృష్ణ బండారు

ప్రపంచంలో వ్యాపార రంగాలలో పర్యాటక రంగం ఒక ప్రత్యేకమైనది. పర్యాటక రంగం ద్వారా దేశాలమధ్య సామజిక సాంస్కృతిక సంబంధాలు ఏర్పడతాయి. ఒకప్పుడు పర్యాటక రంగాన్ని దేశాల మధ్య వారధిగా, దేశ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించే ఒక మార్గంగా 'వ్యాపారేతర'దృష్టితో చూసేవారు. కానీ గడచిన కొన్ని దశాబ్దాలుగా పర్యాటక రంగాన్ని పక్కా వ్యాపార దృక్పథంతో చుస్తున్నారు. తమ దేశ అభివృధికి దోహదం చేసే ఒక 'వ్యాపార సేవ' గా పరిగణించి పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక ప్రదేశాలను సుందరీకరించుతున్నారు. ముఖ్యంగా విదేశీ పర్యాటకులను ఆకర్షించుటే ధ్యేయంగా దేశీయవిధానాలను సైతం సరళీకరించుతున్నారు. కారణం, విదేశీ పర్యాటకులతో విలువైన విదేశీ ద్రవ్యం లభించడమే కాకుండా దేశాలకు ఆదాయ వనరుగా ఆర్థిక వ్యవస్థకు ఇంధనంగా మారడమే. ప్రపంచంలో కొన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు పూర్తిగా పర్యాటక రంగం ఆదాయం పైనే ఆధారపడి ఉన్నాయి. ఒకప్పుడు పర్యాటకం ఒక 'విలాసం' కాగా ఇప్పుడు ఇది ఒక 'నిత్యవసరం', ప్రజల జీవన స్థాయిలో వచ్చిన మార్పులే దీనికి కారణంగా చెప్పుకోవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలో అయితే ఇది నిత్యకృత్యం. గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక రంగంలో నమోదవుతున్న వృద్ధే దీనికి నిదర్శనం. కరోనా ముందు, కరోనా తరువాత పర్యాటకరంగం ఆకాశమే హద్దుగా దూసుకుపోయింది. వరల్డ్ బ్యాంకు డేటా ప్రకారం, 1995సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకుల సంఖ్య 1.08 బిలియన్ కాగా 2019 సంవత్సరం నాటికి పర్యాటకుల సంఖ్య 2.4 బిలియన్ చేరుకుంది. ఇక ఆదాయ పరంగానుమిగిలిన సేవ రంగాలకంటే పర్యాటక రంగం ముందంజలో ఉన్నది. 1995 సం॥లో ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక ఆదాయం 427.57 బిలియన్ ఉంటే అది 2019 నాటికి 1.47 ట్రిలియన్‌కు చేరుకుంది. ప్రపంచ పర్యాటక మరియు ప్రయాణ మండలి 2020 గణాంకాల ప్రకారం, 1995లో ప్రపంచ 'స్థూల జాతీయోత్పత్తిలో' ట్రావెల్ అండ్ టూరిజం రంగం వాటా సుమారు 1.5 శాతం ఉండగా అది 2019 నాటికి ఆ సంఖ్య 10.3 శాతానికి చేరుకుంది. 2019 గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా సుమారు 330 మిలియన్ల మందికి పర్యాటక రంగంలో ఉపాధి లభించింది. ప్రతీ పది మందిలో ఒకరు పర్యాటక రంగంలో ఉపాధి పొందుతున్న వారే. ప్రత్యక్ష ఉద్యోగ కల్పన కన్నా పరోక్ష ఉపాధి కల్పన ఈ రంగం ప్రత్యేకత. ఇక పెట్టుబడుల విషయానికి వస్తే 2010లో ఈ రంగంలో సుమారు 754. 6 బిలియన్ డాలర్ల పెట్టుబడుల ప్రవాహం జరిగితే అది 2019 నాటికి 1.1 ట్రిలియన్‌కు చేరుకుంది. ఇది మొతం ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల పెట్టుబడుల ప్రవాహంలో 4.5 శాతం.



ఈ గణాంకాలు చాలు పర్యాటక రంగం ప్రాముఖ్యతను ప్రపంచ స్థాయిలో అర్థం చేసుకోవడానికి. ఇక, మనదేశంలోను పర్యాటక రంగం చాలా కీలకమైనది. దేశ జిడిపిలో సుమారు 9 శాతం ఈ రంగం నుండే వస్తుంది. 2001 సంవత్సరంలో విదేశీ పర్యాటకుల రాక కేవలం 2.54 మిలియన్ ఉండగా అది 2019 కి 10.93 మిలియన్ కు చేరుకుంది. అదేవిధంగా, విదేశీ మారక ద్రవ్యం 2001లో 3,198 మిలియన్ ఉండగా అది 2019 కి సుమారు 30,058 మిలియన్‌కు చేరుకుంది. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా ఈ రంగంలో ఎక్కువే. 2019 వరకు ఇలా దేశ ఆర్థిక వ్యవస్థకే కాక ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సైతం ఇంధనంలా దోహదపడిన పర్యాటక రంగం కరోనా మహమ్మారి కారణంగా దారుణంగా దెబ్బతిన్నది. వరల్డ్ టూరిజం బారోమీటర్ 2025 నివేదిక ప్రకారం, అంతర్జాతీయ పర్యాటకుల సంఖ్య 2020 సంవత్సరంలో 407 మిలియన్, 2021లో 457 మిలియన్, 2022 లో 960 మిలియన్ 2023 లో 1286 మిలియన్ కాగా 2024 నాటికి 1400 మిలియన్‌కు చేరుకుంది. గత నాలుగేళ్లలో పర్యాటక రంగం ఎంతగానో పుంజుకుంది. ఇక అంతర్జాతీయ పర్యాటక ఆదాయం కూడా 2020లో 558 బిలియన్, 2021లో 638 బిలియన్, 2022 లో 1120 బిలియన్, 2023 లో 1380 బిలియన్, 2024 లో 1,900 బిలియన్ డాలర్‌కు చేరుకుంది. అటు ఉద్యోగ అవకాశాలు కూడా పర్యాటక రంగంలో రోజురోజుకు పెరుగుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచ జిడిపి పర్యాటక రంగంవాటా సుమారు 10 శాతం. కరోనా తరువాత ఇండియాలో పర్యాటక రంగం గాడినపడటానికి అటు రాష్ట్ర ప్రభుత్వాల చొరవతోపాటు, ఇటు కేంద్ర ప్రభుత్వం కూడా తగు చర్యలు తీసుకుంటున్నాయి. స్వదేశ్ దర్శన్ స్కీమ్ క్రింద, 71 ప్రాజెక్ట్స్ అభివృది కోసం 2022 సంవత్సరంలోలో సుమారు రూ.5500 కోట్లు కేటాయించింది కేంద్రప్రభుత్వం. అలాగే, 500 కంటే ఎక్కువ పర్యాటక ప్రదేశాలలో పర్యాటక సంబంధిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసింది. ఏప్రిల్ 2022లో, హెరిటేజ్ సర్క్యూట్ థీమ్ కింద మంత్రిత్వశాఖ 10కొత్త ప్రాజెక్టులను మంజూరు చేసింది. కేవలం సాంప్రదాయ టూరిజం ప్రొడక్ట్స్ కాకుండా, నిచ్ టూరిజం ప్రొడక్ట్స్‌లను డెవలప్ చేసి ఎక్స్పీరియన్స్ టూరిజంను పర్యాటకులకు అందించే విధంగా నిర్ణయాలను తీసుకుంటుంది కేంద్ర ప్రభుత్వం. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హెల్త్ టూరిజంలో భారత్ ప్రపంచంలోనే 5వ స్థానంలో ఉంది. 2023లో దేశ హెల్త్ టూరిజం మార్కెట్ 6.79 బిలియన్ డాలర్లకు చేరుకుంది. గణాంకాల ప్రకారం, ఇండియా నుండి విదేశాలు చూడ్డానికి వెళ్లే పర్యాటకుల సంఖ్య ఎక్కువ. అందుకే డొమెస్టిక్ పర్యాటక ప్రాంతాలను అభివృది చేసి 'ఇన్ బౌండ్ టూరిజం'ను పెంచేలా కేంద్రం నిర్ణయాలు తీసుకుంటుంది. కేవలం పాలసీల రూపకల్పన, కేటాయింపులతో సరిపెట్టకుండా, స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ సైతం తన పర్యటనల ద్వారా దేశంలోని వివిధ పర్యాటక ప్రదేశాలను ప్రమోట్ చేస్తున్నాడు. గత ఏడాది ప్రధానిమోడీ లక్షద్వీప్పు ఎందుకు సందర్శించారో, అందులోనిలక్ష్యమేంటో తెలియనిది కాదు! భారతీయ పర్యాటక ప్రాంతాల ప్రమోషన్ లో భాగంగానే లక్షద్వీప్ స్నార్కెలింగ్, గుజరాత్ పంచకుయ్ బీచ్ లో స్కూబా డైవింగ్ చేశారు ప్రధాని మోదీ. తద్వారా, ఆయాప్రాంతాలలో పర్యాటకుల తాకిడి పెరిగింది. అంతే కాదు, వచ్చే ఐదేళ్లలో స్విట్జర్లాండ్ను మరిపించేలా కశ్మీర్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు ప్రధాని. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలవలన కశ్మీర్ ప్రాంతం పర్యాటకంగా కొత్త రికార్డులు సృష్టిస్తోంది. ఇలా పర్యాటక రంగం అభివృద్ధి వలన ఆర్థిక వ్యవస్థ బలపడడంతో పాటు సామాజిక, సాంస్కృతిక సంబంధాలు బలపడతాయి. పర్యాటక రంగం వికసిత భారత్ 2047లో కీలకపాత్రను పోషించనుంది. ●

# ప్రజావాక్కు



## నగరీకరణతో తడబడుతున్న నవీన సమాజం

నగరీకరణ అంటే గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాలకు జనాభా తరలిపోవడం, నగరాల విస్తరణ జరగడం, ఆధునిక జీవనశైలులు ఏర్పడటాన్నిసూచిస్తుంది. ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు, విద్యావైద్య సదుపాయాలు, ఆధునిక జీవన సౌకర్యాలు నగరాలవైపు ప్రజలను ఆకర్షించే ప్రధాన కారణాలు. అయితే వేగంగా జరుగుతున్న నగరీకరణ అనేక సమస్యలకు కారణమైంది. అధిక జనాభా ఒత్తిడి, స్లమ్‌లు, మౌలిక వసతులకొరత, ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం వంటి సమస్యలు పెరిగాయి. ఖర్చు జీవన విధానం పెరగడంతో న్యూ రిచ్ పీపుల్"లో కొత్త అలవాట్లు - లగ్జరీ షాపింగ్, వినోదం, రెస్టారెంట్ కల్చర్ విస్తరించాయి. దీని వలన పేద-ధనిక మధ్య అంతరం పెరుగుతోంది. గ్రామీణాభివృద్ధి, డీసెంట్రలైజేషన్, పర్యావరణ పరిరక్షణ, ప్రజల అవగాహనతోనే ఈ సవాళ్లను ఎదుర్కోవాలి.

- వెంకటరమణ, గిలకత్తుల

## విస్తరిస్తున్న కేన్సర్ ముప్పు

ప్రపంచవ్యాప్తంగా ప్రతిసంవత్సరం కోటికిపైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. భారతదేశంలో మహిళల్లో రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు, పురుషుల్లో నోటి, ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఎక్కువగా ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు ముందస్తు స్క్రీనింగ్, అత్యాధునిక పరిశోధనల ద్వారా ఈ మహమ్మారిని సమర్థవంతంగా ఎదుర్కొంటున్నాయి. అయితే, భారతదేశంలో వైద్య సౌకర్యాలు, ఆంకాలజిస్టులు, ఆధునిక యంత్రాలు చాలాతక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఈ మహమ్మారిని ఎదుర్కోవడానికి ఒక సమగ్రవ్యూహం అవసరం. దీనిలో నివారణ, ముందస్తు గుర్తింపు, నాణ్యమైన చికిత్స, మానవ వనరుల పెంపు వంటి అంశాలు ఉండాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## దసరాకు బస్సు చార్జీలు పెంచరాదు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా స్పెషల్ అంటూ ఆకస్మాత్తుగా బస్సు చార్జీలు పెంచరాదు. గతంలో రాఖీ పౌర్ణమికి అధికచార్జీలు వసూలుచేసింది. దీంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడ్డారు. పేద, మధ్యతరగతి వారిపై ఆర్థికభారం పడే అవకాశంఉంది. కావున దీని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## దిగజారిపోతున్న నైతిక విలువలు

రెక్కలొచ్చాక ఎగిరిపోవడం తప్పుకాదు. కానీ, ఆరెక్కలకు ప్రాణం పోసిన కన్నవారిని మరచిపోవడం ముమ్మాటికీ తప్పే! వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను ఆదరించి, వారి సంరక్షణ కన్నబిడ్డలుతీసుకోవాలి. కాని, నేడు అలాజరగడం లేదు. కన్నబిడ్డలే తల్లిదండ్రులను వీధిపాలు చేస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి. కొందరు వృద్ధాశ్రమంలో జీవనం కొనసాగిస్తున్నారు. అందుకే సమాజంలో నైతిక విలువలు, మానవతా విలువలు దిగజారిపోతున్నాయి. దాంతో కుటుంబసంబంధాలు బలహీనపడుతున్నాయి. ధనవచ్చాక గతాన్ని మర్చిపోవడం, పెళ్ళికాగానే కన్నవారిని వదులుకోవడం మంచిదికాదు. తల్లిదండ్రులను సంరక్షించడం, వారి బాగోగులు చూసుకోవడం కొడుకుల విధి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## విదేశీ దిగుమతులను ఆపాలి

ఈమధ్య మన ప్రధానమంత్రి నరేంద్రమోడీ విదేశీ వస్తువులను కొనకుండా స్వదేశంలో ఉత్పత్తి అవుతున్న వాటినే కొలుగోలు చేయాలని సందేశాలు ఇస్తున్నారు. స్వాతంత్ర్య సమరం కొనసాగుతున్నసమయంలో గాంధీగారు ఇలాగే సందేశాలను యివ్వగా రోడ్ల మధ్యలో కొన్న విదేశీవస్త్రాలు, ఇతర సామాగ్రిని రాసిగా పోసి తగులబెట్టారు. మోడి గారి ఉపదేశం కార్యాచరణం కావాలంటే ముందుగా విదేశీ వస్తుతులను దిగుమతి చేయడం ఆపాలి. ఆపకపోతే జనాలు వాటికోసమే ఎగబడికొంటారు. కారణం ఏమంటే అవి చవకగా చక్కని పనితనం కలిగి ఉంటాయి. ఎగుమతి దిగుమతులు లేకపోతే దేశాలు అభివృద్ధి పథంలోకి పయనించలేవు. సాధ్యమైనంత వరకు స్వదేశీ తయారీలకు అన్ని రకాలసదుపాయాలు కలుగజేసి ప్రోత్సాహం ఇస్తే చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రతీ మండలంలోనూ నెలకొల్పేందుకు పారిశ్రామిక వేత్తలు ఉత్సాహం చూపించగలరు.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## నిధుల కేటాయింపులు జరపాలి

ట్రంప్ మనకు అవకాశము కల్పిస్తున్నారు స్వశక్తితో ఎదగడానికి స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేసుకోవడానికి తద్వారా ఆత్మనిర్భరత సాధించడానికి. ఇప్పుడు భారత్ చేయవలసింది ఏమిటీ 8 వ ప్రణాళికలో అమలు చేసిన విధానాన్ని అమలు చేయడం ఇప్పుడు భారత్‌కు ఉన్న అతిపెద్ద బలం. ప్రపంచంలోనే అత్యుత్తమైన టెక్నో క్రాట్లు భారత్‌లోనే ఉన్నారు కాబట్టి వారి సేవలను భవిష్య తారలను అంతే నిపుణులుగా తయారు చేసుకోవడానికి ఉపయోగించాలి.

-భారత అవినాష్, జనగామ

మన వి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)



# గడ్చిరోలిలో 716 మంది మావోయిస్టుల లొంగుబాటు

### రెండురోజులక్రితం లొంగిపోయిన మల్లోజుల వేణుగోపాల్ సతీమణి

**ముంబయి,సెప్టెంబరు 26:** మావోయిస్టులకు అడ్డాగా నిలిచిన మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లాలో ఈఏడాది ఇప్పటివరకూ 716 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రభుత్వం ప్రకటించింది. లొంగుబాటు పునరావాస విధానం కింద చేపట్టిన కార్యాచరణకు మావోయిస్టులనుంచి మంచి స్పందన ఉన్నట్లు చెపుతోంది. ఈ ఏడాది మూడు కీలక కార్యక్రమాలు జరిగాయి. 24 మంది మావోయిస్టు కమాండర్లు, వారి కేడర్ మొత్తం వారి ఆయుధాలను త్యజించి లొంగిపోయారు. 12 మంది జనవరి ఒకటో తేదీ, 11 మందిజూన్ ఆరోతేదీ, ఆరుగురు ఈనెల 24వ తేదీ లొంగిపోయారన్నారు. మొదటి రెండు కార్యక్రమాలకు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ హాజరు అయ్యారు. రెండురోజులక్రితం జరిగిన లొంగుబాటు కార్యక్రమానికి మహారాష్ట్ర డిజిపి రష్మి శుక్లా వచ్చారు. లొంగిపోయిన ప్రముఖుల్లో కీలకనేతలున్నారు. సపనా అలియాస్ సపనక్క, విమన చంద్ర సిదం అలియాస్ తారక్కలు కూడా ఉన్నారు. వీరిలో తారక్క సిపిఐ కేంద్రకమిటీ సభ్యులు మల్లోజుల వేణుగోపాల్ సతీమణి. మొత్తం 35 ఎన్‌కౌంటర్లలో పాలుపంచుకుంది. 24వ తేదీ మావోయిస్టు జంట భీమన్న కులమెంతే, విమలక్క సాద్‌మేక్‌లు ఇద్దరూ ఆయుధాలు త్యజించి లొంగిపోయారు. కొత్త విధానం ప్రకారం టాప్‌ర్యాంక్ కేడర్లు రూ.2.5 లక్షలు, మధ్యస్థాయి మావోయిస్టులకు రూ.1.5 లక్షలు వారిపేరిట మూడేళ్లపాటు ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసారు. సిఎస్ఆర్ నిధులు ఇందుకోసం వినియోగిస్తున్నారు. 14,412 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ఉన్న గడ్చిరోలి ఇప్పటికీ లెఫ్ట్‌వింగ్ ఎక్స్‌ట్రీమిస్టుల కేంద్రంగా నిలుస్తోంది. మొత్తం సి-60 కమాండోలు, ఎఎన్ఒ యూనిట్; ఇఆర్‌పిఎఫ్ కోబ్రా బెటాలియన్‌లు ఈప్రాంతంలో పట్టుసాధించి మావోయిస్టుల ఏరివేతకు కీలకంగాపనిచేస్తున్నారు.

## నేటి నుంచి పిజి లాసెట్-2025 కౌన్సెలింగ్ ప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు లా కాలేజీల్లో ఎల్ఎల్ఎం కోర్సులో చేరడానికి నిర్వహించిన పిజి లాసెట్-2025 మొదటి విడత కౌన్సెలింగ్‌ను నేటి(శనివారం) నుంచి ప్రారంభించనున్నారు. నేటి నుంచి అక్టోబర్ 6 వరకు అభ్యర్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసుకోవడానికి, సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఎన్‌సిసి, పిహెచ్ అభ్యర్థులకు అక్టోబర్ 8న, సిఎపి, స్పోర్ట్స్ అభ్యర్థులకు అక్టోబరు 9న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వ హించనున్నారు. అక్టోబర్ 10న సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తయిన వారి వివరాలను ప్రకటించనున్నారు. అక్టోబరు 11, 12 తేదీల్లో వెబ్‌ఆప్షన్లు ఇచ్చుకోవడానికి అవకాశం కల్పించారు. 13న వెబ్‌ఆప్షన్లకు ఎడిట్ సౌకర్యం కల్పించారు. 15న మొదటివిడత సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీట్లు పొందినవారు 16 నుంచి 18 వరకు కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది.

## ఎసిబి వలలో మణుగూరు ఎస్ఐ

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబరు 26:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై-2గా విధులు నిర్వహిస్తున్న బత్తిని రంజిత్‌ను శుక్రవారం ఏసీబీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఓ కేసులో ముద్దాయికి స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసిన నేపథ్యంలో నిందితులతో జరిగిన కాల్‌రికార్డు, వీడియో రికార్డుల ఆధారంగా రంజిత్‌ను అదుపులోకి తీసుకొని విచారించిన అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్ విలేకరులకు తెలిపారు. రూ.40వేలు డిమాండ్ చేయగా డిమాండ్ నగదును చెల్లించేందుకు సిద్ధపడ్డ ఫిర్యాదుదారులు తమను ఆశ్రయించిన నేపథ్యంలో కేసు నమోదుచేసినట్లుగా ఏసీబీ డీఎస్పీ తెలిపారు. ఈ నెల 19న నగదు చెల్లిం చేందుకు స్టేషన్‌కు వచ్చినప్పటికీ ఎస్సై రంజిత్ ఆ రోజు నగదు తీసుకోలేదని తెలిపిన ఏసీబీ డీఎస్పీ ఆ మరుసటి రోజు నుంచి పదేపదే ఫిర్యాదుదారులకు ఫోన్‌లు చేసిన నేపథ్యంలో సదరు రికార్డుల ఆధారంగా శుక్రవారం మణుగూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైని అదుపులోకి తీసుకొని పూర్తిస్థాయిలో విచారణ చేసి అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.



ఎసిబి దాడిలో పట్టుబడ్డ ఎస్సై రంజిత్

## బెంగళూరులో అమానవీయ ఘటన

### చీరెలు దొంగిలించిందనే నెపంతో మహిళపై దుకాణం యజమాని, కార్మికుల పైశాచిక దాడి

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** బెంగళూరులో అమానవీయ ఘటన వెలుగు చూసింది. తమ దుకాణంలో రూ90 వేల చీరెలు దొంగిలించందనే కారణంగా సదరు దుకాణం యజమానితో పాటు ఉద్యోగులు ఆ మహిళను ఇష్టం వచ్చినట్లు కొట్టడంతో పాటు బూటుకాలితో పొట్టలో పలుమార్లు తన్నారు. ఈ నెల 20న జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడి యో తాజాగా వైరల్ కావడంతో మహిళపై దాడిచేసిన దుకాణం యజమానితో పాటు ఉద్యోగుల ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 20వ తేదీన చోరీ జరగగా మరుసటి రోజు ఆ మహిళ దుకాణం పరిసర ప్రాంతాలలో కనిపించడంతో దుకాణం యజమాని ఒక్కసారిగా కోపంతో రగిలిపోయి దాడిచేశాడు. ఈ దాడిలో ఉద్యోగులు కూడా పాల్గొన్నారు. కాగా ఈ ఘటనపై విచారించిన పోలీసులు దుకాణం యజమానితో పాటు ఉద్యోగులను అరెస్టు చేశారు.

## యువకుడి హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 26 :** ఓ యువకుడిపై కత్తితో దాడిచేసి హత్య చేసిన కేసులో ఇద్దరి పాత నేరస్థులకు జీవితఖైదు విధిస్తూ నల్లగొండ ఫ్యామిలీ కోర్టు అదనపు3వ జడ్జి డి.దుర్గా ప్రసాద్ శుక్రవారం తీర్పు వెల్లడించారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డు శ్రీనగర్ కాలనీలో అనుముల రమేష్ అనే వ్యక్తి నివసించే వాడు. ఇతడికి వంశీ కృష్ణ అనే కుమారుడు ఉన్నాడు. ఏప్రిల్ 25, 2014న ఇతడి స్నేహితులైన ఉజ్వల్, శరత్, వంశీ, శ్రీకాంత్ లు గ్రీన్స్ హిల్స్ కాలనీలో పార్టీ చేసుకుంటున్నారు. అదే సమయంలో నలపురాజు రాజేష్, పెరిక సాయితేజలు (టిల్లు) అక్కడి వెళ్లారు.

మాటామాటా పెరగడంతో వంశీకృష్ణను తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడు తండ్రి ఫిర్యాదుతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు దర్యాప్తు చేసి, కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి కోర్టులో వాయిదాలపై నడుస్తున్న కేసు, శుక్రవారం ఫైనల్ కు వచ్చింది. కేసు పూర్వాపరాలను జడ్జి దుర్గాప్రసాద్ పరిశీలించి రాజేష్ ను, శ్రవణ్ కుమార్ (టిల్లును) సెక్షన్ 302 ఆర్/డబ్లూ 34 ఐపీసీ కింద దోషులుగా నిర్ధారించి, యావజ్జీవ కారాగార శిక్ష, రూ.10వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. కోర్టులో సాక్షాదారాలను నిరూపించి నిందితునికి శిక్ష పడేవిధంగా కృషిచేసిన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

# నేడే దేశవ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

### ప్రారంభించనున్న ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** దిగ్గజ ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ స్వదేశీ 4బి సేవల ను ఈనెల 27న దేశవ్యాప్తంగా అందుబాటులోకి రానున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఈ కొత్త సేవలు ప్రారంభం కానున్నాయి. ఇక్కడ విశేషం ఏంటంటే ఈ 4జి సేవల్ని పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇక్కడ మరో విశేషం ఏంటంటే ఇది క్లౌడ్ ఆధారిత నెట్‌వర్క్. దీంతో భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా 5జి కి సులువుగా అప్‌గ్రేడ్ కావొచ్చని కేంద్ర టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు. శనివారం బీఎస్ఎన్ఎల్ 4జి సేవల్ని దేశ వ్యాప్తంగా సుమారు 98 వేల సైట్స్‌లో అందుబాటులోకి తీసుకొస్తున్నామని సింధియా వివరించారు. వేర్వేరు రాష్ట్రాల్లో కూడా ఒకేసారి ప్రారంభోత్సవం జరగనున్నట్లు చెప్పారు. మోడీ ఒడిశాలోని జార్సు గుడా నుంచి ఈ నెట్‌వర్క్ ఆవిష్క రించనున్నారు. ఈ కార్యక్రమం గువా హాటిలో జరగనుండగా సింధియా కూడా అందులో పాల్గొన నున్నారు. టెలికాం పరికరాల ఉత్పత్తి, తయారీలో అగ్రదేశాల సర సన స్థానం సంపాదించింది. డెన్మా ర్క్, చైనా, దక్షిణకొరియా, స్వీడన్ మాత్రం ఈ రంగాల్లో ఉండగా.. భారత్ ఇప్పుడు ఐదో దేశంగా నిలిచిందని సింధియా పేర్కొన్నారు. ఇదే ప్లాట్‌ఫాం వేదికగా ప్రధాని మోడీ 100 శాతం 4జిసాచురేషన్ ప్రాజెక్ట్ కూడా ప్రారంభించనున్నారు. దీంతో దాదాపు 30 వేల గ్రామాల్లో టెలికాం సేవలు అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ ఒకప్పుడు అగ్రగామి టెలికాం సంస్థగా ఉన్నప్పటికీ తర్వాత వచ్చిన ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, జియో దీనిని అధిగమించేశాయి. వాటి నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. ఇప్పటికే ఆయా సంస్థలు.. 5జి నెట్‌వర్క్‌ను కూడా తీసుకురాగా బీఎస్ఎన్ఎల్ ఇప్పుడిప్పుడే.. 4జి సేవల్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. అయినప్పటికీ ఇతర నెట్‌వర్క్ సంస్థలతో పోలిస్తే బీఎస్ఎన్ఎల్ ప్లాన్లు చవకగా ఉంటాయి. ఇతర టెలికాం కంపెనీలతో పోలిస్తే దీంట్లో దాదాపు సగం ధరకే ప్లాన్స్ అందుబాటులో ఉన్నాయని చెప్పొచ్చు.

# లైంగిక దాడికి పాల్పడుతున్నాడని బాలిక ఆత్మహత్య

### నిందితునికి జీవిత ఖైదు, రూ.65వేలు జరిమానా చెల్లించాలని కోర్టు ఆదేశం

### ఆరేళ్ల తర్వాత సంచలన తీర్పు వెల్లడించిన ఎస్సీ, ఎస్టీ, కోర్టు

**నల్లగొండ, ప్రభాతవార్త, సెప్టెంబరు 26 :** పెళ్లై పిల్లలున్న ఓ వ్యక్తి, తన భార్య చెల్లెలితో లైంగిక దాడికి పాల్పడి, ఆమె చావుకు కారకుడు కావడంతో నల్లగొండ ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడించింది. ఏకంగా పలు సెక్షన్లకింది రెండు సార్లు జీవిత ఖైదు, రూ.65వేల జరిమానా చెల్లించాలని ఎస్సీ, ఎస్టీ కోర్టు, పోక్సో చట్టం నల్లగొండ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్. రోజారమణి శుక్రవారం సంచలన తీర్పు వెల్లడించారు. నారాయణ పూర్ మండలం సర్వేల్ గ్రామానికి చెందిన కట్టెల సైదులు, చిట్యాల గ్రామానికి చెందిన ఓ మహిళను వివాహం చేసుకున్నాడు. అతడికి పిల్లలు కూడా ఉన్నారు. ఈ క్రమంలో ఆమె చెల్లెలితో సైదులు వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయం తన భార్యతో పాటు, యువతి తల్లిదండ్రులకు తెలవడంతో సైదులును 12 జూన్ 2019న అత్తగారింటికి పిలిచి మాట్లాడారు. ఈ క్రమంలో యువతి ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకున్నది.

నల్లగొండ జిల్లాకేంద్రంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినది. మృతురాలి బంధువుల ఫిర్యాదుతో కేసు వివరాలు క్రైం నెంబర్ 161/2019 ఎస్పీ నెంబర్ 53/2020 యూ/ఎస్ 376(2),ఐ, 306, 323,504,506 , ఆర్/ డబ్ల్యూ34 ఐపీసీ, 5() (ఎస్) ఆర్/డబ్ల్యూ 6 ఆఫ్ పోక్సో చట్టం 2012 కింద పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి కోర్టులో ఈ కేసు వాయిదాలపై నడుస్తూ, శుక్రవారం కేసు ఫైనల్ కు వచ్చింది. జడ్జీ రోజామరణి కేసు పూర్వాపరాలను, సాక్షాలను పరిశీలించి కట్టెల సైదులను దోషిగా నిర్ధారించారు. జైవిత ఖైదును రెండు సార్లు విధిస్తూ, రూ.65వేల జరిమానా విదించారు. అప్పటి చిట్యాల ఎస్ఐ ఏ.రాములు, సీఐలు, ఎం.నరేందర్, కె.శంకర్ రెడ్డి ప్రస్తుత సీఐ కె.నాగరాజు, ప్రస్తుత చిట్యాల ఎస్ఐ రవి కుమార్, సీడీవో కె.యాదయ్య బరోసా లీగల్ ఆఫీసర్ ఎం.కల్పన, లైజన్ అధికారుల పి.నరేందర్, ఎన్.మల్లికార్జున్ లను ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.



# కుప్పకూలిన స్టీల్‌ప్లాంట్ నిర్మాణం

### ఆరుగురు మృతి, మరో ఐదుగురికి తీవ్రగాయాలు

**నయారాయ్‌పూర్, సెప్టెంబరు 26:** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. రాజధాని రాయ్‌పూర్ లోని స్టీల్ ప్లాంట్‌లో ఘోరం జరిగింది. ఓ ప్రైవేట్ స్టీల్ ప్లాంట్‌లో శుక్ర వారం నిర్మాణంలో ఉన్న ఒక నిర్మాణం కూలిపోవడంతో ఆరుగురు కార్మికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో మరో ఐదుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. నిర్మాణం కుప్పకూలిపోవడంతో అక్కడే పనిచేస్తున్న పలువురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయినట్లు భావిస్తున్నారు. ఈ దుర్ఘటన రాయ్‌పూర్ నగర శివారులో ఉన్న సిల్తారా ప్రాంతంలోని గోదావరి ఇస్పాత్ లిమిటెడ్ స్టీల్ ప్లాంట్‌లో చోటు చేసుకుంది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే పోలీసులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాయి. ఇక ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఒక సీనియర్ పోలీస్ అధికారి వెల్లడించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఆరుగురు కార్మికులు మరణించారని మరో ఐదుగురు గాయపడ్డారని తెలిపారు. గాయపడిన కార్మికులను వెంటనే దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. అయితే శిథిలాల కింద మరికొందరు కార్మికులు చిక్కుకుని ఉండవచ్చనే భయంతో రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి.

# రాష్ట్రానికి 7.88 లక్షల టన్నుల యూరియా

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రానికి ఆరు నెలలో మొత్తం 7.88 లక్షల టన్నుల యూరియా వచ్చిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వీటిలో ఒక్క ఈ నెలలోనే 1.84 లక్షల టన్నులు సరఫరా అయ్యిందన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో గత నెలలో ప్రతి సారి కేటాయించిన యూరియా కంటే తక్కువగా సరఫరా అవడం వలన రైతులు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని చెప్పారు. దిగుమతి టెండర్లలో ఆలస్యం, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా దిగుమతి సక్రమంగా లేక రాష్ట్రాలకు సరిపడా యూరియా రాలేదని తెలిపారు. అయితే ప్రభుత్వం రైతుల అవసరాలు తీర్చడానికి కృషి చేసిందన్నారు.

ఈ రోజు, రేపు వరుసగా మరో 9,864 టన్నులు, 9,674 టన్నుల యూరియా రాష్ట్రానికి రానుందని తెలిపారు. మరో 34,700 టన్నుల యూరియా ఈ నెలాఖరుకు రాష్ట్రానికి చేరుకునే అవకాశం ఉందన్నారు. గత ఖరీఫ్‌లో ఇదే సమయానికి 9.30 లక్షల టన్నుల యూరియా అమ్మకాలు జరగ్గా, ఈ ఏడాది ఇప్పటి వరకు 9.50 లక్షల టన్నులు సరఫరా చేసినట్లు పేర్కొన్నారు. ఇక రబీని దృష్టిలో ఉంచుకొని అక్టోబర్ నుండి ప్రతి నెలకు 2 లక్షలకు తగ్గకుండా యూరియా సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరడం జరిగిందన్నారు. రబీలో 10.40 లక్షల టన్నులు అవసరం ఉండగా, మొదటి 3 నెలల్లో 6 లక్షల టన్నులకు తగ్గకుండా యూరియాను సరఫరా చేయాలని సూచించామని తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమయానికి అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

# పాడి పశువుల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### రైతు కమిషన్‌తో వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పాడి పశువుల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలంగాణ వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. గత పదేండ్లుగా పాడి పరిశ్రమ కుంటుపడిందని, ప్రస్తుత ప్రభుత్వం పాడిపరిశ్రమ అభివృద్ధి కోసం నిధులు, నియమకాలు చేపట్టాలన్నారు. హైదరాబాద్‌లో రైతు కమిషన్ కార్యాలయంలో చైర్మన్ కోదండరెడ్డితో తెలంగాణ వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు భేటీ అయ్యారు. పశుసంవర్ధక శాఖలో నెల కొన్న పలు సమస్యలు, శాఖ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన చర్యలపై ప్రతినిధులు చైర్మన్‌కు వివరించారు. డివిజన్ స్థాయి నుంచే పశుసంవర్ధక శాఖను బలోపేతం చేసినప్పుడే, డిపార్ట్ మెంట్ పూర్తిస్థాయిలో బలపడుతుందని తెలిపారు. పాడి పరిశ్రమ అభివృద్ధి చెందితేనే రాష్ట్రంలో సేంద్రియ వ్యవసాయం పెరుగుతుందని ప్రతినిధులు తెలిపారు.

ప్రధానంగా ప్రభుత్వమే పశువులకు ఇన్సురెన్స్ డబ్బులు చెల్లించాలని, రెగ్యూలర్ గా గొర్రెలకు, మేకలకు నట్టల మందులను పంపిణి చేయడంతో పాటు హెల్త్ క్యాంపులను నిర్వహించాలన్నారు. పశుసంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న వెటర్నరీ డాక్టర్స్ పోస్టులు, ఇతర పోస్టులను భర్తీ చేయాలని కోరారు. రైతు కమిషన్‌ను కలిసిన వారిలో తెలంగాణ వెటర్నరీ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్‌బాబు, విజయలక్ష్మి ౖ, శ్రీధర్‌రెడ్డి, కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## చాకలి ఐలమ్మకు కెసిఆర్ ఘన నివాళి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 26:** పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను అటు న్యాయస్థానాల్లో ఇటు క్షేత్ర స్థాయిలోనూ పోరాడి గెలవాలనే ప్రజాస్వామిక స్ఫూర్తిని చిట్యాల ఐలమ్మ తెలంగాణ సమాజానికి అందించిందని బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యాల(చాకలి)ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా వారి పోరాట స్ఫూర్తిని కేసీఆర్ స్మరించుకున్నారు. నాటి రాచరిక పాలనలో, భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థ మీద ఐలమ్మ చేసిన పోరా టం..తెలంగాణ మహిళా చైతన్యానికి బహుజనవర్గాల ప్రజాస్వామిక, ఆత్మగౌరవ పోరాట పటిమకు నిదర్శనమన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అమలు చేసిన విధానాలను, పథకాలను కొనసాగించడమే ఐలమ్మకు మనమందించే ఘననివాళి అని కెసిఆర్ స్పష్టం చేశారు.

# తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల సమస్యలు పరిష్కరిస్తాం

### మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఉద్యోగాల క్రమబద్ధీకరణ, ప్రతీనెలా ఒక నిర్ణీత తేదీన వేతనాలు, పిఆర్సీ అమలు, వాహన సదుపాయం తదితర సమస్యల పరిష్కారానికి తమ ప్రజాప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తుశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. ఈమేరకు తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జరిగిన తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి విచ్చేసి మాట్లాడారు. సాంస్కృతిక సారధి కళాకారులకు హెల్త్‌కార్డులు, మృతిచెందిన కళాకారుల కుటుంబాలకు పరిహారం, మెటర్నిటీ సెలవులు, బాకీలు, ఇందిరమ్మ ఇళ్లు, బస్‌పాస్‌లు వంటి అంశాలను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని భరోసానిచ్చారు. కళాకారులకు జిల్లాకో వాహనం, దానికి మైక్- సౌండ్ సిస్టమ్స్ కల్పిం చేందుకు కృషిచేస్తానని హామీనిచ్చారు. అయితే ముఖ్యంగా సారధి కళాకారులు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, సామా జిక రుగ్మతలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రూపొందించిన పాటల సీడిని మంత్రి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. ఏనుగు నరసింహారెడ్డి, సాంస్కృతిక సారధి ఛైర్‌పర్సన్ డా. వెన్నెల గద్దర్‌లు పాల్గొని ప్రసంగించారు.



ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు, నరసింహారెడ్డి

## నేటి నుండి జూనియర్ కాలేజీలకు

# దసరా సెలవులు

### అక్టోబరు 6న పునఃప్రారంభం

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జూనియర్ కాలేజీలకు నేటి(శనివారం) నుంచి దసరా సెలవులు ప్రకటించారు. అక్టోబర్ 5 వరకు దసరా సెలవులు కొనసాగి.. అక్టోబర్ 6(సోమవారం) జూనియర్ కాలేజీలు పునఃప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలన్నీ కూడా నేటి నుంచి అక్టోబర్ 5 వరకు దసరా సెలవులను కొనసాగించాలని.. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి దసరా సెలవుల్లో తరగతులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య హెచ్చరించారు. మొదట ప్రకటించినట్టుగా ఈ నెల 28 నుంచి దసరా సెలవులు ఉన్నప్పటికీ ఒక రోజు ముందు నుంచే(శనివారం 27) దసరా సెలవులను ఇంటర్ బోర్డు ప్రకటించింది. ఇప్పటికే ఈ నెల 21 నుంచే రాష్ట్రంలోని పాఠశాలలకు, డిగ్రీ కాలేజీలకు దసరా సెలవులను ప్రకటించిన నేపథ్యంలో.. నేటి నుంచి జూనియర్ కాలేజీలకు దసరా సెలవులను ప్రకటించారు. పాఠశాల విద్య శాఖ ప్రకటించిన 2025-26 విద్యా సంవత్సరపు అకడమిక్ క్యాలెండర్ ప్రకారం సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు కొనసాగుతాయి. సెప్టెంబర్ 22 సోమవారం కావడం.. సెప్టెంబర్ 21 ఆదివారం కావడంతో 21 నుంచే దసరా సెలవులు ప్రారంభమయ్యాయి. అక్టోబర్ 3 వరకు సెలవులు కొనసాగనున్నాయి. తెలంగాణలో పెద్ద పండుగగా జరుపుకునే దసరా పండుగకు పాఠశాలలకు 12 రోజులపాటు దసరా సెలవులు కొనసాగి తిరిగి అక్టోబర్ 4న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి.

## దసరా పండుగ నేపథ్యంలో తాత్కాలిక స్టాప్‌లపై రైల్వే చర్యలు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** దసరా పండుగ నేపథ్యంలో సికిందరాబాద్ రైల్వేస్టేషన్ రద్దీని నియంత్రించేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని 26 నుంచి అక్టోబరు 5 వరకు పది రోజులపాటు తాత్కాలిక రైళ్ల స్టాప్‌లను ఏర్పాటు చేసింది. హైటెక్‌సిటీ, చర్లపల్లి, లింగంపల్లి స్టేషన్‌ల్లో పలు రైళ్లు ఆగుతాయని వివరించింది. హైటెక్‌సిటీ స్టాప్‌లో విశాఖపట్నం-లింగంపల్లి, హడప్సర్-కాజీపేటతోపాటు ఆరు రైళ్లకు తాత్కాలిక స్టాప్‌లు ఉన్నాయని తెలిపింది. అదేవిధంగా హైటెక్‌సిటీ, చర్లపల్లిస్టేషన్ స్టాప్‌లో నర్సాపూర్-లింగంపల్లి, కాకినాడటౌన్-లింగంపల్లితోపాటు నాలుగు రైళ్లు ఆగుతా యని, లింగంపల్లి స్టేషన్‌లో సికిందరాబాద్-రాజ్‌కోట్, హైదరాబాద్-సిఎస్‌టి ముంబయ్‌తోపాటు ఎనిమిది రైళ్లు ఆగుతాయని వెల్లడించింది.

# సృష్టి ఆస్పత్రి గోల్‌మాల్ వ్యవహారంపై ఇడి సోదాలు

### కోట్లాది రూపాయలు అక్రమంగా చేతులు మారాయని గుర్తింపు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సలచంనం రేపిన సృష్టి ఆస్పత్రి సరోగసీస్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెం ట్ డైరెక్టరేట్ విచారణలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. గత జూలై నెలలో ఈ ఆసుపత్రిలో సరోగసి స్కాం జరుగుతున్నట్లు హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా సృష్టి ఫర్టిలిటీ కేంద్రంలో జరుగుతున్న చైల్డ్ ట్రాఫికింగ్ అక్రమాలను రట్టు చేయడం విదితమే. పిల్లలు కలగని దంపతులకు సరోగసి ద్వారా పిల్లలు కనేలా చేస్తామని లక్షలాది రూపాయలు దండుకుని, నవజాత శిశు విక్రయ ముఠాల నుంచి పిల్లలను కొనుగోలు చేసి ఈ పసికందులను దంపతులకు అంటగడుతున్నట్లు పోలీసులు తేల్చడం విదితమే. ఈ కేసులో ఆసుపత్రి నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతతోపాటు 30 మంది అరెస్టు చేయగా మరో 20 మందికిపైగా పరారీలో ఉన్నారు. వీరి కోసం దేశ వ్యాప్తంగా గాలిస్తున్నా రు. కాగా సృష్టి ఫర్టిలిటీ కేంద్రం దేశవ్యాప్తంగా గల శిశువిక్రయ ముఠాలతో సంబంధాలు కలిగి వుండి, పదుల కోట్ల రూపాయలను దండుకుందని, ఇదంతా మనీలాండరింగ్ కోణంలో జరిగిందని నిర్ధారించిన ఇడి దీనిపై విచారించేందుకు ఆగస్టు నెల మొదటి వారంలో రంగంలో దిగింది. మూడు ప్రాంతాల్లోని గల ఆసుపత్రుల బ్యాంకు ఖాతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కేసులో ఇడి అధికారులు త్వరలో కొందరిని అరెస్టు చేసే వీలుంది.

## తమ పోరాటంతోనే బిసిలకు 42శాతం రిజర్వేషన్‌ల జిఒ జారీ

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం శుభపరిణామం అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య. అన్నారు. డెడికేటెడ్ కమిటీ సిఫార్సుల మేరకు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9ని విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాల నుంచి తాము బీసీల పక్షాన పోరాటం చేసిన ఫలితంగా ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్‌లు కేటాయించడం సాధ్యమైందని, ఇది తమ విజయమన్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు.తాను 1984 నుంచి బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లు ఇవ్వాలని పోరాటం చేస్తూ వస్తున్నానని, మొదటి దశలో 20 శాతం, రెండవ దశలో 24 శాతం, తర్వాత మూడో దశలో బీసీల శాతాన్ని తగ్గించడం, నాల్గవ దశలో ఎట్టకేవలకు 42శాతం రిజర్వేషన్‌లు కేటాయిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం చారిత్రాత్మక అని, ఇది తాము సుదీర్ఘకాలంగా చేసిన పోరాట ఫలితంగానే సాధ్యమైందని, ఇందుకు సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్.కృష్ణయ్య ధన్యవాదాలు తెలిపారు.

## వ్యవసాయానికి రియల్ టైమ్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** వ్యవసాయంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందుబాటులోకి రానుంది. వాతావరణ వైవిధ్యానికి అనుగుణంగా, జాతీయ, అంతర్జాతీయ సంస్థల సహకారంతో ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది సెమీ-అరిడ్ ట్రాపిక్స్ (ఇక్రీశాట్) రైతులకు రియల్‌టైమ్, వ్యక్తిగతీకరించిన వాతావరణ సలహా సేవలను అందించడానికి కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఎఐ), మెషిన్ లెర్నింగ్ (ఎమ్ఎల్) లను ఉపయోగించుకునే కొత్త చొరవను ప్రారంభించింది. కృత్రిమ మేధస్సు ఆధారిత ఈ ప్రాజెక్ట్, చిన్న రైతులను హైపర్ లోకల్, కార్యాచరణ వాతావరణం మరియు వాతావరణ అంతర్‌రాష్ట్రాల కృషితో సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుని ప్రారంభించింది. ఈ చొరవకు కేంద్ర ప్రభుత్వ మాన్సూన్ మిషన్-3 కింద మద్దతు ఇస్తోంది. రుతుపవనాల సమయంలో అభివృద్ధి చేయబడిన ఇంటెలిజెంట్ సిస్టమ్స్ అడ్వైజరీ టూల్, పైలట్ చేయబడిన డిజిటల్ ప్లాట్‌ఫామ్‌గా అందుబాటులోకి తీసుకొస్తోంది. సంక్లిష్ట వాతావరణం, వ్యవసాయ డేటాను వ్యక్తిగతీకరించిన, సైన్స్ ఆధారిత సలహాగా సరళీకరించడానికి ఇంటిలిజెంట్ సిస్టమ్స్ ఆధారిత వ్యవస్థగా అప్‌గ్రేడ్ చేయబడుతోంది.

మారుమూల ప్రాంతాలలో కూడా నిర్ధారించే కృత్రిమ మేధస్సు ఆధారిత వాట్సాప్ బాట్‌తో సహా వినియోగదారు స్నేహపూర్వక డిజిటల్ ఛానెల్‌ల ద్వారా సలహాలు అందించబడతాయి. ఈ అధునాతన పరిజ్ఞానాన్ని తొలుత చిన్న భూస్వామ్య రైతులపై దృష్టి సారిస్తుంది. అంతరాష్ట్రాల జాతీయ విస్తరణకు మార్గనిర్దేశం చేయడండో పాఉ, గ్లోబల్ సౌత్ అంతటా అనుసరణకు ఒక నమూనాగా పనిచేస్తాయి. డిజిటల్ ప్లాట్‌ఫామ్ మోసమ్‌జిపిటికి ప్రాథమిక ఇన్‌పుట్‌లను కూడా అందిస్తుంది. ఇలాంటి వాతావరణ సవాళ్లను ఎదుర్కొంటున్న ప్రాంతాలలో ఈ ప్లాట్‌ఫామ్ విస్తృతంగా స్వీకరించే అవకాశం ఉందని హైదరాబాద్ ఇక్రీశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ హిమాన్షు పాఠక్ అన్నారు.

# బాంచన్ అన్న జనంతో బందూక్ పట్టించిన చాకలి ఐలమ్మ



**పశుసంవర్ధక, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** బాంచన్ నీ కాల్మొక్తా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పశు సంవర్ధక, క్రీడలు,యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకల్లో పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి మంత్రి వాకిటి శ్రీహరి నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ వారసులతో కలిసి మంత్రి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మినరల్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్, మెట్టు సాయి కుమార్, ఐలమ్మ వారసులను, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ వారసులం మేము అని గర్వంగా చెప్తాను అని అన్నారు. ఇంత టెక్నాలజీ ఉన్న ధైర్యం చేయలేని పరిస్థితులు మనవని కానీ ఆరోజుల్లోనే ఆమె పీడనపై పోరాటం చేశారని అన్నారు. దేశంలోని మహిళలు,యువత ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలు ఆమె బాటలో నడవాలని చెప్పారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందంటే ఈరోజు ఇలా ఉండటానికి అది ఐలమ్మ స్ఫూర్తితోనే అని ఆయన అన్నారు. ఐలమ్మ కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వారు కాదు అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారని అన్నారు. ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో మంత్రిగా పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు.

**చాకలి ఐలమ్మ, మాజీ ప్రధాని మన్మోహన్‌కు నివాళులు అర్పించిన మంత్రి సీతక్క**

మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శుక్రవారం మధ్యాహ్నం గాంధీ భవన్‌లో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి, మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా వారికి పుష్పాంజలితో నివాళులు అర్పించారు. తొలుత ఐలమ్మ చిత్రపటానికి పూలదండవేసి జోహార్లు అర్పించారు. అనం తరం మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివా ళులు అర్పించారు. మంత్రి సీతక్క వెంట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, ఇతర నేతలు ఉన్నారు.



## సామాజిక బాధ్యతతో కార్పొరేట్ కంపెనీలు ముందుకు రావాలి

**వరద బాధితులకు నిత్యావసరాలు అందించడానికి నెస్లే, బోస్కొనెట్ ముందుకు రావడం హర్షణీయం**

**పౌర సరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహాన్**

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** సామాజిక బాధ్యతతో కార్పొరేట్ కంపెనీలు ముందుకు రావాలని పర్యావరణ మార్పులతో తలెత్తుతున్న ప్రకృతి వైపరీత్యాలకు అతితక్కువ ఆదాయ వర్గం ప్రజలు బాధితులుగా మారుతున్నారని వారిని ఆదుకోవడానికి నెస్లే, బోస్కొనెట్ వంటి సంస్థలు ముందుకు రావడం గొప్ప అంశమని పౌరసరఫరాలశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ డిఎస్ చౌహాన్ అన్నారు. ఎర్రమంజిల్‌లోని సివిల్‌సప్లయ్‌భవన్‌లో శుక్రవారం నెస్లే, బోస్కొనెట్ వరద ప్రాంతాల బాధితులకు రూపొందించిన నిత్యావసరాల కిట్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించడంతోపాటు ఆయా జిల్లాల ప్రతినిధులకు స్టాక్ లాంఛనంగా అందించారు.తెలంగాణలో వర్షా కాలంలో సంభవించిన వరదలతో తీవ్ర ఇబ్బందులు పడ్డవారికి నిత్యా వసరాలు సరఫరా చేసేందుకు నెస్లే, బోస్కొనెట్ కిట్ రూపొందించారని తెలిపారు. ఇటీవల వరదలతో ఇబ్బంది పడిన ములుగు,కొత్తగూడెం, ఆసిఫా బాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలో సుమారు ఐదు వేల కిట్లు వరద బాధితులకు పంపిణీ చేయడానికి వారు కిట్స్ ఇచ్చారని తెలిపారు. ప్రతి నిత్యావసర సంచిలో 13 రకాల నిత్యావసరాలు ఉంటాయని ఆయన తెలిపారు. పదికిలోల బియ్యం, కిలో కందిపప్పు,కిలో పెసరపప్పు,కిలో శనగ పప్పు, కిలో చెక్కర, కిలో ఉప్పు, లీటరు వంటనూనె, ధనియాలు, ఆవాలు, పసుపు, గరం మసాలా, చింతపండు వంటి నిత్యావసరాలు వారికి ఇచ్చేలా దాతలు రూపొందించారని తెలిపారు. కామారెడ్డి జిల్లా అసిస్ట్ పోలీస్ కమి షనర్ చైతన్య బి, కామారెడ్డి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇంచార్జ్ ఫ్లడ్ రిలీఫ్ నర హరి, చర్ల సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజువర్మ, కొత్తగూడం సిఆర్‌పిఎఫ్ డిసి ప్రీత, నిర్మల్ అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, రియాజ్ అలీ, కొమురం భీమ్ జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, యాడ్లకోల్లెక్టర్, ములుగు అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్‌కు కిట్లు అందజేశారు.

## డిజిపి కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్న వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు శుక్రవారం నా డు డిజిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పి అండ్ ఎల్ ఐజిపి రమేష్ ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమెచేసిన త్యాగాలను శ్లాఘించారు. ఐలమ్మ నేటి తరం వారికి మార్గ దర్శకంగా నిలిచారని ఆయన తెలిపారు. రైతులతో పా టు అణగారిన వర్గాల వారికి ఐలమ్మ చేసిన సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమం లో డిజిపి కార్యాలయం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ యోగేశ్వరరావు, డిఎస్‌పిలు వేణుగోపాల్, ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించాలి

**వైద్య మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం**

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** అధికారుల మధ్య సమన్వయం, నిర్లక్ష్యం కారణం గా గత పదేళ్లుగా నీలోఫర్ ఆసుపత్రిలోని నిరుపయోగంగా ఉన్న ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించేలా చర్యలు తీసుకో వాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామో దర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ధర్మశాల భవనాన్ని నిరుపయో గంగా ఉంచడంపై మంత్రి అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఎంతో ప్రతిష్టాత్మక ఉస్మానియా మెడికల్ కాలేజీలోని అనుబంధ 10 టీచింగ్ అసుపత్రులలో వైద్య సేవల బలోపేతంపై వైద్య శాఖ ఉన్నతాధికారులతో మంత్రి వరసగా సమీ క్షలు నిర్వహించారు. ఈ సమావేశంలో ఉస్మానియా మెడికల్ కాలేజీకి అనుబంధ కాలేజీ నిలోఫర్ అసుపత్రి లో ఓపి, ఐపి, రోగులకు అందిస్తున్న సేవలు, ఎక్విఫ్ మెంట్ ఉపయోగం, రిపేర్లు, డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్, ఇతర సిబ్బంది, రోగులకు కనీస సౌకర్యాలు, మౌలిక సదుపాయాల కల్పనపై సుదీర్ఘంగా చర్చించారు. నీలోఫర్ ఆసుపత్రిలో గ్రామీణ ప్రాంతాల నుండి అసుపత్రికి వచ్చే నిరుపేద కుటుంబాలకు చెందిన రోగుల సహాయకులు ఆసుపత్రి బయట చెట్ల కింద, ఆసుపత్రి రోడ్డు పక్కన ఎదురుచూపులు చూస్తూ నిలువ నీడ లేక పడుతున్న పరిస్థితిపై మంత్రి దామోదర రాజనర్సింహ చలించి పోయా రు. మానవత్వంతో వారిని అక్కున చేర్చుకోవాలని అధికారులను అదేశించారు.

అసుపత్రిలో అన్ని భవనాల పరిస్థితిపై ఆరాతీశారు. నిలోఫర్ అసుపత్రి స్థలంలో రోగుల సహాయకుల కోసం జిహెచ్ఎం సి వారి సహాకారంతో పదేళ్ళ క్రితం నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉన్న విషయాన్ని మంత్రి తెలుసుకున్నారు. అధికా రుల మధ్య సమన్వయం, నిరక్ష్యం కారణంగా గత పదేళ్ళుగా ధర్మశాల భవనాన్ని రోగుల సహా యకులకు కేటాయించకుండా నిరుపయోగంగా ఉంచడంపై మంత్రి రాజనర్సింహ అధికారులపై అగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే నిలోఫర్ అసుపత్రిలోని ధర్మశాల భవనాన్ని రోగుల సహాయకులకు కేటాయించాలని అధికారులను అదేశించారు. మంత్రి అధేశాల మెరకు రాష్ట్ర వైద్య శాఖ ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్ చోంగ్తూ అధ్యక్షతన నిలోఫర్ అసుపత్రి డెవలప్‌మెంట్ సోసైటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ ఎండి ఫణింద్ర రెడ్డి, డిఎంఈ డాక్టర్ నరేంద్ర, జిహెచ్ఎంసి జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి, అసుపత్రి సూపరిటెండేంట్ డాక్టర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. అధికారులు ధర్మశాల భవనాన్ని (జీ ఫ్లస్ 3 భవనంలో 72 రూములు ఉన్నాయి) పరిశీలించారు. నిలోఫర్ అసుపత్రిలో వైద్య చికిత్స కోసం రోగుల సహాయకుల కోసం ధర్మశాల భవనాన్ని స్వాధీనం చేయాలని వైద్య,ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జిహెచ్ఎంసి అదేశించారు. ధర్మశాల భవనంలో గదులను రోగుల సహాయకులకు కేటాయించడం జరిగింది.



## హైదరాబాద్‌ను ప్రపంచ గోల్ఫర్లకు ప్రీమియంగా తీర్చిదిద్దుతాం

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** అంతర్జాతీయ ఆటగాళ్లను ఆకర్షిం చడంతో తెలంగాణ గోల్ఫ్ టూరిజం కేంద్రంగా ఎదగగల సామర్థ్యం ఉందని స్పష్టమవుతోందని, మరిన్ని మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేసి, హైద రాబాద్‌ను ప్రపంచ గోల్ఫర్లకు ప్రీమియర్ గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ గోల్ఫ్ టోర్నమెంట్ 2025 ముగింపు కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి సిఎం రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు.

వేల కోట్లు రూపాయల పెట్టుబడులను ఆకర్షించి, కొత్త భాగస్వామ్యాలను ఏర్పరిచి, మన పర్యాటక రంగాన్ని మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నామన్నారు.తెలంగాణలో ఉన్న పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని ప్రపంచ పర్యాటకులకు ఆత్మీయ ఆహ్వానం పలుకుతున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో గోల్ఫ్ టోర్నమెంట్‌లను హైదరాబాద్ వేదికగా నిర్వహించబోతున్నామని మంత్రి తెలిపారు.అనంతరం విజేత బంగ్లాదేశీ గోల్ఫర్ జమాల్ హుస్సేన్ కు రూ.15 లక్షలు, రన్నరప్ అక్షయ శర్మకు రూ. 10 లక్షల ప్రైజ్‌మనీ అందజేశారు. విజేతలకు, టోర్నీలో పాల్గొన్న గోల్ఫర్లకు, ఈ ఈవెంట్‌ను విజయవంతం చేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో హైదరా బాద్ గోల్ఫ్ క్లబ్ అధ్యక్షుడు బీవీకే రాజు, పీజీటీఐ సీఈవో అనుదీప్ జైన్, పీజీటీఐ డైరెక్టర్ విక్రసింగ్, తదితరులు పాల్గొన్నారు. ఈ టోర్న మెంట్‌లో ప్రొఫెషనల్ గోల్ఫర్స్, అమెచ్యూర్ గోల్ఫర్స్, ఇండియా, చెక్ రిపబ్లిక్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లోని ప్రముఖ అంతర్జాతీయ గోల్ఫర్స్ పాల్గొన్నారు.

## పాఠశాలల్లోని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

**ప్రభుత్వానికి టిజిహెచ్ఎంయు విజ్ఞప్తి**

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పాఠశాల విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కరించాలని తెలంగాణ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుల సంఘం(టిజిహెచ్ఎంయు) డిమాండ్ చేసింది. ప్రభుత్వ విద్యకు తోడ్పాటు అందించాలనే ఉద్దేశ్యంతో 'తెలంగాణ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం' (టిజిహెచ్ఎంయు) ఏర్పాటు చేసుకున్నట్టు సంఘం నాయకులు తెలిపారు. సంఘం నాయకులు శుక్రవారం సమావేశమై రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఎండి నజీముద్దీన్ ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా జి హర్షవర్ధన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కాట్రగడ్డ చంద్రశేఖర్, అసోసియేట్ అధ్య క్షులుగా కె మధుసూదన్ రెడ్డి, ట్రెజరర్‌గా పి వెంకటేశ్, ఉపాధ్యక్షులుగా జాక వెంకటేష్, మాధవరెడ్డి, బుద్ధదేవ్, అంజయ్య ఎన్నికైనట్టు తెలిపారు.

## ప్రజారవాణా వ్యవస్థలో మహిళల భద్రతకు పెద్దపీట

**మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో వినూత్న చర్యలు**

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ప్రజా రవాణా వ్యవస్థను వాడుకుంటున్న మహిళలకు తమ ప్రయాణంలో మరింత భద్రత లభించేలా రాష్ట్ర మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) కొత్త చర్యలు చేబట్టింది. ఇందులో ఆర్టీసీతోపాటు మెట్రో, ఐసిసిసి, రవాణాశాఖ, ప్రైవేటు బస్సుల నిర్వాహకులు, ఆటో డ్రైవర్లను భాగస్వా ములను చేసింది. దీని వల్ల మహిళలు ఒంటరిగా లేదా తమ పిల్లలతో కలిసి ప్రయాణాలు చేసే సమయ ంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 100 లేదా 112కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ఇందుకోసం మహిళలు తమ సెల్‌ఫోన్‌లో ఒక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఇందులోని బటన్ ను నొక్కితే నిమిషాల వ్యవధిలో సమీపంలోని గస్తీ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుంటారు. ఇదే సమ యంలో మహిళలు తమ ప్రయాణ సమ యంలో తమకు ఏదైనా ఇబ్బందులు ఎదురైతే బస్సులోనైతే కండక్టర్ లేదా డ్రైవర్‌కు సమాచారం ఇస్తే వారు వెంటనే పోలీ సులకు చెబుతారు. దీని తరువాత వేధింపులకు పాల్పడ్డ వారిని పట్టుకునేం దుకు పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుంటారు. ఈ వ్యవస్థను డబ్ల్యుఎస్‌డబ్ల్యు స్వయంగా పర్య వేక్షిస్తారు. ఈ వ్యవస్థ 100 లేదా 112తో అను సంధానమై వుండడం వల్ల నేరగాళ్లు ఎక్కడన్నా తప్పించుకునేందుకు అవకాశం ఉండదని డబ్ల్యు ఎస్‌డబ్ల్యు అధికారులు తెలిపారు. మహిళలు తమ ప్రయాణ సమయంలో ఎలాంటి వేధింపులు ఎదురైనా ధైర్యం గా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని వారు కోరారు.

# మద్యం షాపులకు రిజర్వేషన్ల కేటాయింపులు పూర్తి

**రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు..**

**గౌడలకు 393, ఎస్సీలకు 262, ఎస్టీలకు 131 కేటాయింపు**

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొత్తంగా 2620 మద్యం షాపులకు రిజర్వేషన్ల ఖరారు పూర్తి చేశారు. మద్యం దుకాణాల్లో గౌడలకు, ఎస్సీలకు, ఎస్టీలకు రిజర్వేషన్ల ప్రక్రియ అయా జిల్లా కలెక్టర్ల సమ క్షంలో డ్రా పద్దతిలో కేటాయింపులు జరిగాయి. కొత్త మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ వెలువరించారు. అనం తరం రిజర్వేషన్ల ప్రక్రియ కూడ పూర్తి చేశారు. దరఖా స్తుల వేయడమే తరువాయిగా మిగిలింది. దరఖాస్తు దారులు రిజర్వేషన్లకు సంబంధించిన మద్యం షాపులకు మినహా మిగిలిన మద్యం షాపులకు ఎన్ని దరఖాస్తులైన చేసుకునే అవకాశం కల్పించారు. దరఖాస్తుల స్వీకరణ శుక్రవారం ప్రారంభమైంది.

అక్టోబరు 18 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆక్టోబరు 23న డ్రా పద్దతిలో మద్యం దుకాణాల యజమాను లను లాటరీ పద్దతిలో ఎంపిక చేయనున్నారు. దరఖాస్తుదారులు ప్రధానంగా మద్యం దుకా ణానికి దరఖాస్తుకు రూ.3 లక్షల డీడీ కాని, చలాన్ ద్వారా రుసుం చెల్లించాల్సి ఉంటంది. రిజర్వేషన్ల కోటా ఉన్న వారికి కూడ ఇదే పద్దతులు వర్తిసాయని ఎక్సైజ్ అధికా రులు తెలిపారు. దరఖాస్తుతోపాటు మూడు కలర్ పాస్‌పోర్టు ఫోటోలు, ఆధార్, పాన్‌కార్డుల జీరాక్స్ కాపీ లను జత పరుచాల్సిందన్నారు. దరఖాస్తుల కోసం డీడీలను కాని చాలన్ల ద్వారా కాని ఆయ డీపీఓ పేరున తీయాల్సి ఉంటుందన్నారు.

మద్యం దుకాణాల రిజర్వేషన్ల వివరాలు జిల్లాల వారిగా ఇలా ఉన్నాయి :ఆదిలాబాద్‌కు 40 వైన్‌షాపులు కేటాయించగా వాటిలో 1 గౌడ, ఎస్సీ 5, 9 ఎస్టీలకు కేటాయించారు. ఆసిఫాబాద్‌లో 32 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 2, ఎస్సీ 4, ఎస్టీలకు 5, మంచిర్యాలలో 73 వైన్ షాప్‌లు కేటాయించగా వాటిలో 6 గౌడ, ఎస్సీకు 10, ఎస్టీలకు 6, నిర్మల్లో 47 ఉండగా వాటిలో గౌడకు 3, ఎస్సిలకు 5, ఎస్టీలకు 1, హైదరాబాద్‌లో 82 ఉండగా వాటిలో గౌడకు 3, ఎస్సీలకు 5, ఎస్టీలకు 1, సికిందరా బాద్‌లో 97 వైన్‌షాపులకు గాను 6 గౌడ,ఎస్సీలకు 7, ఎస్టీలకు 1,జగిత్యాలలో 71 ఉండగా వాటిలో గౌడకు 14, ఎస్సీలకు 8, ఎస్టీలకు ఎటువంటి రిజర్వేషన్ కల్పించ లేదు.

అదేవిధంగా కరీంనగర్‌లో 94 వైన్‌షాపులకు 17 గౌడ, ఎస్సీలకు 9, పెద్దపల్లిలో 74 ఉండగా వాటిలో గౌడలకు 13, ఎస్సీకు 8,సిరిసిల్లలో 48 వైన్‌షాపులు ఉండగా వాటిలో 9 గౌడకు, ఎస్సీలకు 5, ఖమ్మంలో 116 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 18, ఎస్సీలకు 14. ఎస్టీలకు 8,కొత్తగూడెంలో 88 వైన్‌షాపులకు గాను 6 గౌడ, 7 ఎస్సీ,44 ఎస్టీలకు, గద్వాల్లో 34 ఉండగా వాటిలో గౌడకు 5,ఎస్సీలకు 6,మహబూబ్‌నగర్‌లో 90 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడ 14, ఎస్సీలకు 10, ఎస్టీలకు 3, నాగర్‌కర్నూల్‌లో 67 వైన్ షాపులు ఉండగా వాటిలో గౌడకు 9, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4,వనపర్తిలో 36 వైన్‌షాపులు ఉండగా 4 గౌడ, ఎస్సీ5, ఎస్టీ 1లకు మెదక్‌లో 49వైన్ షాపులు ఉండగా గౌడకు 9,ఎస్సీలకు 6, ఎస్టీలకు 1, రంగారెడ్డిలో 101 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 9, ఎస్సీలకు 13, ఎస్టీలకు 2, సిద్దిపేటలో 93 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 16, ఎస్సీలకు 19, నల్గొండలో 154 వైన్‌షాపులు ఉండగా గౌడకు 34, ఎస్సీలకు 14, ఎస్టీలకు 4, సూర్యపేటలో 93 వైన్‌పులు ఉండగా వాటిలో గౌడ 27,ఎస్సీలకు 10, ఎస్టీలకు 3, భువనగిరిలో 82 వైన్‌షాపులు ఉండగా వాటిలో 21 గౌడ,7 ఎస్సీ, ఎస్టీలకు 1, కామారెడ్డిలో 49 వైన్‌షాపులు ఉండగా వాటిలో 7 గౌడ,5 ఎస్సీ, 2 ఎస్టీ, నిజామాబాద్‌లో 102 వైన్‌షాపులకు గాను 11 గౌడ,11 ఎస్సీ,2 ఎస్టీ, మల్కాజిగిరిలో 88 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 12, ఎస్సీలకు 7, ఎస్టీలకు 1, మేడ్చెల్లో 118 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడకు 11, ఎస్సీకి 5 ఎస్టీకి 1, సరూర్‌నగర్‌లో 138 వైన్‌షాపులు ఉండగా వాటిలో 25 గౌడ, ఎస్సీకి 11, ఎస్టీలకు 2,శంషాబాద్‌లో 111 మద్యం షాపులు ఉండగా వాటిలో 9 గౌడ, ఎస్సీకి 6, వికారాబాద్‌లో 59వైన్ షాపులు ఉండగా వాటిలో గౌడ 6, ఎస్సీకి9 జనగామలో 50 వైన్‌షాపులకు గాను 13 గౌడ, ఎస్సీకి 5, ఎస్టీకి 1, భూపాల పల్లిలో 59 వైన్‌షాపులకు గాను 9 గౌడ, ఎస్సీలకు 7, ఎస్టీలకు 11, మహబూబాద్‌లో 61 వైన్‌షాపులు ఉండగా వాటిలో గౌడ 13, ఎస్సీకి 5, ఎస్టీకి 12,వరంగల్ రూరల్లో 57 ఉండగా 14 గౌడ, 6 ఎస్సీ, 2 ఎస్టీలకు, వరంగల్ అర్బన్‌లో 67 గౌడ,15 ఎస్సీ, ఎస్టీకి 1 సామాజిక వర్గాల వారికి మద్యం షాపులకు రిజర్వేషన్లు కేటాయించారు. ఈ విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2620 మద్యం షాపులకు 393 గౌడ సామాజిక వర్గానికి, 262 ఎస్సీ సామాజిక వర్గానికి 131 ఎస్టీ సామాజిక వర్గానికి వైన్‌షాపులు సామాజిక వర్గాలవారీగా కేటాయించారు.



బతుకమ్మ ఆడి పాడుతున్న మంత్రి సీతక్కతోపాటు మహిళలు

## బతుకమ్మ ఆడి పాడిన మంత్రి సీతక్క

**ఆటపాటలతో ఉర్రూతలూగించిన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** ప్రభుత్వ భాషా సాం స్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలం గాణ సంగీత నాటక అకాడమీల సహకారంతో రవీంద్రభారతిలో ఆరో రోజు బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. సంప్రదాయబద్ధంగా మంత్రి సీతక్క బతుకమ్మ ఆడి పాడి ఉత్తేజపరిస్తే తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆట పాటలతో ఉర్రూతలూగించారు. తెలంగాణ సంప్రదాయ వైభవాన్ని నలచెరుగులా చాటుతూ మహిళలు, చిన్నారులు రంగురంగుల పూల సోయ గాలు వెల్లివిరియగా బతుకమ్మల చుట్టూతిరుగుతూ సంప్రదాయ గీతాలతో ఆధ్యాత్మికమార్గంలో పయనింపజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగన్నారు. ఈ వేడుకల్లో పెద్దసంఖ్యలో మహిళలు, చిన్నారులతోపాటు భాషా సాంస్కృతికశాఖ డైరెక్టర్ డా. ఏనుగు నరసింహారెడ్డి, సాంస్కృతిక సారథి కార్యదర్శి విజయ్‌కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు సాయంత్రం మంత్రి సీతక్క రవీంద్రభారతిలోని ప్రివ్యూ థియేటర్‌లో పువ్వుల బతుకమ్మ పాటను ఆవిష్కరించి ఆడబిడ్డల ఆత్మగౌరవం, తెలంగాణ కీర్తికిరీటం బతుకమ్మ అన్నారు.

## జల సంరక్షణతోనే జన సంరక్షణ: మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** వర్షపు నీటి సంరక్షణలో తెలంగాణ అగ్రస్థానంలో నిలవడం పట్ల మంత్రి సీతక్క గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని పంచా యతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో ప్రత్యేకంగా అభినం దించారు. వర్షపు నీటి సంరక్షణలో దేశంలో కెల్లా తెలంగాణ ఉత్తమ రాష్ట్రంగా ఎంపిక కావడం వెనక తెలం గాణ ప్రభుత్వ సంకల్పంతో పాటు, పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారుల సమన్వయం, క్షేత్రస్థాయి సిబ్బంది తోడ్పాటు ఎంతగానో ఉందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. జల సంరక్షణతోనే జన సంరక్షణ సాధ్యమవుతుందని, జల సంరక్షణలో భాగమైన గ్రామీణ అభివృద్ధి శాఖ సిబ్బందినీ అభినంది స్తున్నట్లు చెప్పారు. గురువారం కేంద్రం ప్రకటిం చిన జల సంచాయ్ జన భాగీదారీ 1.0 విభాగంలో తెలంగాణకు అగ్రస్థానం దక్కింది.

తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధిశాఖ ఆధ్వర్యంలో 5,20,362 వర్షపు నీటి సంరక్షణ పనులు పూర్తి అయ్యాయి. చెక్‌డ్యాంలు, ఇంకుడు గుంతలు,రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ వంటి పనుల్లో తెలంగాణ దేశంలో తొలి స్థానంలో నిలి చింది. ప్రజల భాగస్వామ్యంతో జల సంరక్షణ విజయ వంతమైంది. అయితే 5 లక్షలకు పైగా వర్షపునీటి సంరక్షణ పనులను పూర్తి చేయడంలో పంచాయతీరాజ్ గ్రామీణా భివృద్ధి శాఖ కీలకంగా వ్యవహరించింది.

ఈ విజయానికి కారణమైన తెలం గాణ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను, క్షేత్రస్థాయి సిబ్బందిని సచివాలయంలో మంత్రి ప్రత్యేకంగా అభినందించడంతో ఆ శాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డా. చిన్నారెడ్డి

## సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 102

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సిఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 102 దరఖాస్తులు అందాయి. భారీ వర్షం కురుస్తున్నప్పటికీ సీఎం ప్రజావాణిపై భరోసాతో ప్రజాభవన్‌కు వచ్చి ప్రజలు తమ సమస్యలపై దర ఖాస్తులు అందజేసారు. వర్షంలో ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రజాభవన్ మెయిన్‌గేటు వద్ద నుంచి ప్రజావాణి వరకు బ్యాటరీ వెహికిల్ లో సిబ్బంది తరలించారు.

శుక్రవారం అందిన అర్జీలలో పంచా యతీరాజ్, గ్రామీణా భివృద్ధి శాఖకు సంబంధించి 34దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 21 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 26 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణికి 01దరఖాస్తులు వచ్చాయి.ఇతర శాఖలకు సంబంధించి 20దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. సిఎం ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణా ళికా సంఘం వైస్‌ఛైర్మన్ జి. చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

## మోడల్ స్కూళ్ల టీచర్లకు 010 పద్దు కింద వేతనాలివ్వాలి

**నోషనల్ సర్వీస్, పెండింగ్ బకాయిలు చెల్లించాలి**

**రాష్ట్ర మోడల్ స్కూళ్ల సంఘాల జెఎసి డిమాండ్**

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న టీచర్లకు 010 పద్దుకింత వేతనాలను ఇవ్వాలని తెలంగాణ మోడల్ స్కూల్స్ సంఘాల జేఏసి డిమాండ్ చేసింది. శుక్రవారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో టిఎస్ఎం ఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండయ్య అధ్యక్షతన తెలంగాణ మోడల్ స్కూళ్లలోని వివిధ సంఘాల రాష్ట్ర బాధ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంఎస్‌టియు అధ్యక్షుడు యస్. విఠల్, ఎంఎస్‌యుటిఎ రాష్ట్ర అధ్యక్షులు టి అరవింద్‌ఘోష్, టిఎపియుఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేష్ గౌడ్, ఎంఎస్‌యుటిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాజిద్, ఎంఎస్‌యుటిఎ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివప్రసాద్, ఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రాంతికుమర్, సాత్విక్ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, శ్రీనివాస్, జితేందర్, తిరుమలేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడల్ స్కూళ్లలో నెలకొన్న దీర్ఘకాలిక సమస్య ల పరిష్కారం కోసం తెలంగాణ మోడల్ స్కూల్ సంఘాల ఐక్యవేదిక ఏర్పాటు చేసుకొని, స్టీరింగ్ కమిటి సభ్యులను నియామించుకున్నట్టు జేఏసి ప్రకటించింది. అనంతరం జేఏసి విధివిదానాలను ప్రకటించారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, నోషనల్ సర్వీస్, పెండింగ్ బకాయిల చెల్లింపు చేపట్టాలని తీర్మానం చేశారు. కారుణ్య నియ మాకాల అంశంపై కూడా చర్చించినట్టు జెఎసి నేతలు తెలిపారు. త్వరలోనే జెఎసి స్టీరింగ్ కమిటీ రెండో సమావేశంలో కార్యాచరణ ప్రకటించనున్నట్టు జెఎసి నేతలు తెలిపారు. మిగిలిన మోడల్ స్కూల్ సంఘాలు కూడా జెఎసిలో భాగస్వామ్యం కావాలని కోరారు.



శుక్రవారం జూబ్లీహిల్స్ నివాసంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

# 42శాతం రిజర్వేషన్ ఉత్తర్వులపై హర్షం

## టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్

**హైదరాబాద్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని పిసిసి చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిల పట్ల వారిని రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చేయాలన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. అగ్రవర్ణమైన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం బిసి రిజర్వేషన్లు అమలు కోసం అహర్నిశలు కృషి చేసారని ప్రకటనలో పేర్కొన్నారు. బిసి సమాజం పక్షాన, కాంగ్రెస్ పార్టీ తరపున వారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసేందుకు కృషి చేసిందనితెలిపారు. రాజకీయ, సాంకేతిక, న్యాయ పరమైన, రాజ్యాంగ పరమైన అన్ని రకాల చర్యలు తీసుకొని ఇప్పుడు జీవో ఇచ్చింది దేశంలో ఒక పకడ్బందీగా, కులఘనన చేపట్టి, బిసి కమిషన్ వేసి అన్ని రకాలుగా సాంకేతికంగా సమాచారాన్ని సేకరించి రిజర్వేషన్లు అమలు చేసేందుకు జీవో ఇచ్చిందని పేర్కొన్నారు..ఇది కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధికి ఇచ్చిన మాట నిలబెటు ్టకోవాలన్న తపనకు నిదర్శనమని టిపిసిసి చీఫ్ తెలిపారు.



శుక్రవారం న్యూఢిల్లీలో నేషనల్ జియోసైన్స్ అవార్డులను ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

## చాకలి ఐలమ్మ చిత్రపటానికి సిఎం పుష్పాంజలి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు26:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి జూబ్లీహిల్స్ నివాసంలో ఆ వీరనారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,ఎంపీ రఘువీర్‌రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్‌రెడ్డితో కలిసి నివాళు అర్పించారు.

## చాకలి ఐలమ్మ చిత్రపటానికి చైర్మన్, స్పీకర్ నివాళులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, సెప్టెంబరు26:** శుక్రవారం తెలంగాణ శాసన సభ ప్రాంగణంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీస్పీకర్ బండ ప్రకాష్, మంత్రి వాకాటి శ్రీహరి, లేజిస్లేచర్ సెక్రెటరీ డా. నరసింహాచార్యులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# బిసిల కోటా జీవో జారీ

>> నివేదిక సమర్పించింది. తెలంగాణ వెనుకబడిన తరగతులకు గ్రామీణ, పట్టణ సంస్థ స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును అన్ని రాజకీయ పార్టీలు ఉభయ సభలలో ఏకగ్రీవంగా ఆమోదించాయి. ఈ క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మరో వైపు స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ క్రమంలో శనివారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఎన్నికల సంఘం.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కీలక సమావేశం నిర్వహించనుంది. ఈ సమావేశానికి సీఎస్ రామకృష్ణారావు, డిజిపి జితేందర్‌తో పాటు ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై శనివారం లేదా ఆదివారం) ఎన్నికల సంఘం అధికారులు మీడియా సమావేశం నిర్వహించే అవకాశాలు ఉన్నాయి.

ఆ తర్వాత ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే ఛాన్స్ ఉంది. కాగా, రాష్ట్రంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, ఎంపీపీ,జెడ్పీల రిజర్వేషన్ల విధానంపై పంచాయతీరాజ్ శాఖ జీవో జారీ చేసింది. ఎస్సీ,ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు జీవో పేర్కొన్నారు. బిసిలకు కులగణన డేటా ఆధారంగా రిజర్వేషన్లు కల్పించారు. ఇప్పటికే బిసి,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. శనివారం రాజకీయ పార్టీల సమక్షంలో డ్రా ద్వారా మహిళా రిజర్వేషన్లు ఖరారు చేయనున్నారు. మండల,జిల్లా పరిషత్‌లకు ముందుగా ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఎంపిటిసి,జెడ్పీటిసి ఎన్నికల తర్వాత పంచాయతీ ఎన్నికలు జరిపే అవకాశం ఉన్నట్లు సమాచారం. పంచాయతీలు,వార్డుల్లో రిజర్వేషన్ల విధివిధానాలపై కూడా జీవో జారీ అయింది. ఎట్టి పరిస్థితుల్లోనూ అక్టోబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం సైతం ఇప్పటికే ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్లు,సిబ్బందికి శిక్షణ, బ్యాలెట్ బాక్సులు వంటవన్నీ సిద్ధం చేసుకుని రిజర్వేషన్ల జాబితా కోసం వేయిట్ చేస్తున్నది. ఇప్పుడు రిజర్వేషన్లు కూడా ఖరారు అయినందున షెడ్యూల్ ఖరారు చేసి ఎన్నికల నగారా మోగించడమే మిగిలింది.

# చర్యలకు రెడీ



>> కాంగ్రెస్ నేతలు కళ్ల కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారని ఎద్దేవా చేశారు. అరెస్టు చేసుకోండి. అరెస్టు భయం తనకు లేదని స్పష్టం చేశారు. తన అరెస్టుతో సిఎం రేవంత ్రెడ్డికి పైశాచిక ఆనందం తప్ప మరొకటి రాదని కెటిఆర్ మండిపడ్డారు. తాను ఏ తప్పు చేయ లేదని... ఏం చేసుకుంటారో చేసుకోవాలని సవాల్ విసిరారు. తనతో రేవంత్‌రెడ్డి లైడిటెక్టర్ టెస్ట్‌కు రావాలని ఛాలెంజ్ చేశారు. ఎసిబి కేసు తనపై ఉందని, రేవంత్‌రెడ్డిపైనా ఎసిబి కేసుందని గుర్తుచేశారు. ఆర్ఎస్(రేవంత్, సంజయ్) బ్రదర్స్‌కు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు.

# సునీత గోపీనాథ్

>> త్వరలో జరుగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో, పార్టీలో సీనియర్ నేతగా, జూబ్లీ హిల్స్ ప్రజల అభిమాన నాయకుడిగా స్థానం సంపాదించుకున్న మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతకే ప్రాధాన్యతనిస్తూ వారిని అభ్యర్థిగా ఎంపిక చేశారు. తద్వారా.. చిత్తశుద్ధి కలిగిన నిస్వార్థ నేతగా, వారి నిబద్ధతను పరిశీలించిన మీదట, మాగంటి గోపీనాథ్ పార్టీకి, ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపునిస్తూ, జూబ్లీ హిల్స్ ప్రజల ఆకాంక్షల మేరకు దివంగత గోపీనాథ్ కుటుంబానికే అవకాశం ఇవ్వాలని కెసిఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

# మళ్లీ కుండపోత

>> త్తంగా ఉండాలని, నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిటీలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలని సీఎస్‌ను సిఎం ఆదేశించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం మరోసారి కుండపోత కురిసింది. పలుచోట్ల కురిసిన భారీ వర్షానికి నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బేగంబజార్, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్, సికింద్రాబాద్ తదితర ప్రాంతాల్లో రోడ్లు వర్షపు నీటితో జలమయమయ్యాయి. రోడ్లపై వరద నీటితో వాహనదారులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షం కారణంగా మూసారాంబాగ్ బ్రిడ్జి పై నుంచి మూసీ వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి వాహనాలు రాకుండా పోలీసులు, రెవెన్యూ అధికారులు నిలిపివేశారు. భారీ వర్షాలకు ఉస్మాన్ సాగర్ నిండిపోవడంతో పైనుంచి నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేయడంతో అంబర్‌పేటలోని మూసారాంబాగ్ బ్రిడ్జిపై నుంచి వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో కాచిగూడ ట్రాఫిక్ పోలీసులు బ్రిడ్జిపై బారికేడ్లను ఏర్పాటు చేసి వాహనాలను పూర్తిగా నిలిపివేశారు. దిల్‌సుఖ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలను గోల్నాక కొత్త వంతెన వైపు దారి మళ్లించారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఈసా, మూసీ నదుల నుంచి పెద్ద ఎత్తున వరదనీటి ప్రవాహం జంట జలాశయాల్లోకి చేరడంతో అవి నిండుకుండలా మారాయి. గంటగంటకు వరద పెరుగుతుండటంతో జలమండలి అధికారులు రెండు జలాశయాల గేట్లను ఎత్తి మూసీ కాలువలోకి విడుదల చేస్తున్నారు. సాయంత్రం 4 గంటల వరకు ఉస్మాన్ సాగర్ 11 గేట్లు 7 ఎడుగుల మేర ఎత్తి 7,986 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. హిమాయత్ సాగర్ ఆరు గేట్లు మూడు అడుగుల మేర ఎత్తి 6,103 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో మూసీలో వరద ప్రవాహం ఎక్కువైంది. నార్సింగి మంచిరేవుల వద్ద రహదారిపై వరద నీరు పోటెత్తడంతో ఆ రూట్‌లో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. పురానాపూల్, చాదర్ ఘాట్, ముసారాంబాగ్ వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. మూసీకి వరద ప్రవాహం పోటెత్తడంతో పరివాహక ప్రాంతాల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలను జారీ చేశారు. అఫ్జల్ గంజ్ వద్ద శివాజీ బ్రిడ్జి కింద భూలక్ష్మి ఆలయ సమీపంలో నివసిస్తున్న 55 కుటుంబాలను గోడెకిఖబర్ ప్రాంతంలోని కమ్యునిటీ హాల్లోకి తరలించారు.

# భారీగా లగ్జరీ కార్ల స్మగ్లింగ్!

>> మాజీ మంత్రి కెటిఆర్ కూడా వున్నట్లు ఇడి వద్ద ఆధారాలు వుండడంతో ఆయనను కూడా విచారించే వీలుందని తెలిసింది. ఇవే లగ్జరీ కార్లపై ఓవైపు కస్టమ్స్ అధికారులు ఆపరేషన్ సమకూర్ పేరిట దేశ వ్యాప్తంగా సోదాలు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో కేరళకు చెందిన నటులు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల ఇళ్లలో సోదాలు చేయడం విదితమే. ఓవైపు కస్టమ్స్ అధికారుల ఆపరేషన్ కొనసాగుతుండగానే ఈడీ మనీలాండరింగ్ కోణంలో విచారణ చేబట్టడం గమనార్హం. భారత్‌లో అక్రమంగా విదేశీ లగ్జరీ కార్ల విక్రయాలపై ఇడి దృష్టి సారించింది. లగ్జరీ కార్లను చట్ట వ్యతిరేకంగా భారత్‌లో దిగుమతి చేయడంతో పాటు వాటికి చిన్నపాటి మార్పులు చేసి ఇక్కడే తయారైనట్లు చూపి అధిక ధరలకు విక్రయిస్తున్న స్మగ్లర్ల భరతం పట్టేందుకు కస్టమ్స్ అధికారులు ఆపరేషన్ సమకూర్ పేరిట దేశ వ్యాప్తంగా మూడు రోజుల క్రితం సోదాలు చేబట్టడం తెలిసిందే.. భూటాన్ దేశంలో సైనిక శ్రేణిలో కొనసాగిన ఖరీదైన కార్లను అక్కడి ప్రభుత్వం తొలగించగా వాటిని తక్కువ ధరకు కొన్న కొందరు, భారత్‌కు అక్రమంగా తరలించి, ఎక్కువ ధరకు అమ్మినట్లు నిఘా వర్గాల నుంచి పక్కా సమాచారం అందుకున్న కస్టమ్స్ అధికారులు ఈ దాడులు నిర్వహించడం విదితమే. ఈసందర్భంగా పదికిపైగా ఖరీదైన లగ్జరీ కార్లను కస్టమ్స్ అధికారులు జప్తు చేశారు. వీటిని కొన్న ప్రముఖులకు నోటీసులు జారీచేశారు. ఇలా నోటీసులు అందుకున్న వారిలో మాలీవుడ్ నటులుకూడా వున్నారు. కస్టమ్స్ అధికారుల విచారణ ఓవైపు సాగుతుండగానే శుక్రవారంఇడి అధికారులు హైదరాబాద్‌లో ఇదే లగ్జరీ కార్ల విక్రయాలపై పలుచోట్ల దాడులు చేశారు. భూటాన్ సహా యూరప్ దేశాల్లో లక్ష రూపాయల నుంచి ఐదు లక్షల రూపాయలకు ఈ లగ్జరీ కార్లను కొందరు డీలర్లు కొని వాటిని భారత్‌లో అక్రమంగా తరలించి ఎలాంటి కస్టమ్స్ డ్యూటీలు, పన్నులు చెల్లించకుండా, ఇతరత్రా నిబంధనలు పాటించకుండా దర్జాగా వాటిని నాలుగైదు రెట్లు అధిక ధరలకు అమ్మడంతో పాటు కొన్నింటిని తామే దర్జాగా వాడుతున్న కస్టమ్స్ అధికారుల నుంచి సమాచారం సేకరించిన ఇడి అధికారులు ఇందులో భాగంగా మొదట హైదరాబాద్‌లో ఖరీదైన కార్ల డీలర్ బషరత్ ఖాన్‌ను టార్గెట్ చేశారు. బషరత్ ఖాన్ చాలాకాలంగా విదేశాల్లో ఖరీదైన లగ్జరీ కార్లను ముఖ్యంగా ల్యాండ్ క్రూజర్లను భారత్‌లో అక్రమంగా తరలించి అమ్ముతున్నట్లు డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు ఆరోపిస్తుండడం విదితమే. ఈక్రమంలో ఇడి అధికారులు ఆరు నెలల క్రితం బషరత్ ఖాన్‌ను అరెస్టు చేశారు. అయితే ఇతను చాలా సందర్భాలలో నిబంధనలు పాటించడం లేదని ఇడి అధికారులు తాజాగా గుర్తించారు. ఇదంతా ఫెమా ఉల్లంఘన కిందకు వస్తుందని వారు చెబుతున్నారు. ఈ క్రమంలో జూబ్లీహిల్స్‌లోని బసరత్‌ఖాన్ ఇంటితో పాటు గచ్చిబౌలిలోని అతని కార్యాలయం, అతని అనుచరుల ఇళ్లలో సోదాలు చేబట్టిన ఇడి అధికారులు కీలక పత్రాలను జప్తు చేశారు. కాగా ఒక్క హైదరాబాద్‌లోనే బసరత్ ఖాన్ పదుల సంఖ్యలో లగ్జరీ కార్లను రాజకీయ నేతలు, బడా వ్యాపారులకు అమ్మినట్లు ఇడి అధికారులు గుర్తించారు. బషరత్ ఖాన్ వద్ద ఖరీదైన కారును కొన్న వారిలో కెటిఆర్ కూడా వున్నట్లు ఇడి అధికారులు గుర్తించారు. గతంలో కెటిఆర్ కాన్వాయ్‌లో వున్న ఓ లగ్జరీకారు బసరత్ ఖాన్‌వద్ద కొన్నట్లు ఇడి గుర్తించింది. ఈ కారును కొనే సమయంలో ఎలాంటి నిబంధనలు పాటించలేదని ఇడి విచారణలో తేలిందని సమాచారం. ఈ నేపథ్యంలో బసరత్ ఖాన్ వద్ద లగ్జరీ కారు కొన్నందుకు కెటిఆర్‌ను విచారించాలని ఇడి అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. కెటిఆర్‌తో పాటు మరికొందరు రాజకీయ నేతలు, బడా వ్యాపారులకు ఇడి నోటీసులు ఇచ్చే వీలుందని సమాచారం, బసరత్ ఖాన్ అమెరికా, జపాన్‌లలో కొన్న లగ్జరీ కార్లను శ్రీలంక, దుబాయ్‌ల మీదుగా భారత్‌కు తెచ్చినట్లు ఇడి గుర్తించింది. ఈ కేసుకు సంబంధించి ఇడి అధికారులు కొందరిని అరెస్టు చేసే వీలుందని తెలిసింది.

# వారం - వర్జ్యం

27-09-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
పంచమి మ.12.03
అనూరాధ రా.1.07
వర్జ్యం : ఉ.7.22-9.09
దు.తె.5.58-ఉ.7.34
శుభసమయం: ఉ.5.30-6.30, సా.6.30-7.30
రాహుకాలం - ఉ.9.00-10.30

# వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**వృషభం :** పాత బాకీలు వసూలవుతాయి. ఓర్పుతో ముందుకు సాగుతారు.

**మిథునం:** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూరు. వాహన సౌఖ్యం పొందుతారు.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**సింహం:** నూతన ప్రయాత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**కన్య :** కోపతాపాలకు దూరంగా ఉండండి. నూతన ప్రయత్నాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు.

**తుల :** ఎదుటి వారి విషయాలలో జోక్యం వద్దు. ఆర్థికాభివృద్ధి కొరకు ఎంతో కృషి చేస్తారు.

**వృశ్చికం:** ఇంటి యందు శుభకార్యాల గురించి సన్నిహితులతో చర్చిస్తారు. వస్తులాభం.

**ధనుస్సు:** పురాతన వస్తు సేకరణ చేస్తారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం:** స్త్రీ మూలంగా ధనలాభం పొందుతారు. కోర్టు కేసులు పరిష్కారదశకు చేరుకుంటాయి.

**కుంభం:** ఊహించని విధంగా ఉద్యోగావకాశాలు దరికి చేరుతాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం.

**మీనం :** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అక్టోబర్ నెలాఖరుకు డిసిసి అధ్యక్షుల నియామకాలు!

## ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేను కలిసిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 26,ప్రభాతవార్త :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా క్షేత్రస్థాయి నుంచి కొత్తరక్తంతో బలోపేతం చేయడానికి అక్టోబర్ నెలాఖరులో డిసిసి అధ్యక్షులను నియామకాలు చేపట్టాలని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే ఆదేశించినట్లు టిపిసిసి ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఢిల్లీలో శుక్రవారం ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేను టిపిసిసి ప్రసిడెంట్ మహేష్‌కుమార్ లాంఛనంగా కలిశారు.తెలంగాణ లో అమలౌతున్న సంక్షేమ కార్యక్రమాలు, తీసుకుంటున్న ప్రజాహిత నిర్ణయాలను ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే కు గౌడ్ వివరించాను. జిల్లాల్లో సమర్ధవంతమైన నాయకత్వాన్ని రూపొందించాలని ఖర్గే ఆదేశించారు. క్షేత్ర స్థాయిలోప్రతిపక్షాలను ధీటుగా ఎదుర్కొనే నాయకులకే బాధ్యతలు అప్పగించాలని జిల్లా బాధ్యతలు నిర్వహించే నాయకులకు ఉండాల్సిన నాయకత్వ లక్షణాల అర్హతలు ఖర్గే నిర్దేశించారు. సంస్థాగత పునర్నిర్మాణం పగడ్బందీగా, ఏ గ్రూపు వత్తిడి కి లొంగకుండా పనిచేయాలన్నారు. మహేష్‌కుమార్ స్పందిస్తూ అక్టోబర్ 4 వ తేదీ నుంచి ఎఐసిసి పరిశీలకులు అన్ని జిల్లాల్లో పర్యటించేందుకు వసతి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అక్టోబర్ 15 వ తేదీ కల్లా ప్రతి జిల్లాకు, డిసిసి అధ్యక్ష పదవికి ఎంపిక చేసిన ఆరుగురు పేర్లను ఎఐసిసి పరిశీలకులు సమర్పిస్తామని వివరించారు. అక్టోబర్ నెలాఖరు కల్లా డిసిసి అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తవుతుందని తెలిపారు.

**చాకలిఐలమ్మకు ఢిల్లీలో మహేష్‌కమార్‌గౌడ్ నివాళులు**

తెలంగాణ అభివృధి సంక్షేమం విషయంలో రాజకీయాలు ఉండొద్దని కిషన్ రెడ్డి బండి సంజయ్ ఒక మెట్టుదిగి వస్తే బిసిబిల్లు ఆమోదం పొందుతుందని టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఢిల్లీతెలంగాణ భవన్‌లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆ వీరనారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఫార్ములా ఈ కారు రేసులో కెటిఆర్ తప్పు చేశారని,ముద్దాయిగా నిరూపించబడ్డారు శిక్ష తప్పదని ఆయన అన్నారు. మూసి సుందరీకరణ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గుజరాత్లో సబర్మతి నది డెవలప్ చేసుకున్నట్టు తెలంగాణలో మూసిని సుందరికరించాల్సిన అవసరం ఉందని చెప్పారు.కిషన్ రెడ్డి నాకు మంచి మిత్రుడే.ఆయన రాష్టానికి తీసుకొచ్చిన ప్రాజెక్టులు ఏంటో చర్చకు సిద్ధమా అని మహేష్ ప్రశ్నించారు. మీరు పిలవండి కలిసి పని చేస్తాం అని సిఎం రేవంత్ రెడ్డి కూడా కేంద్రమంత్రులను కోరినా ఉదాసీనంగా కిషన్‌రెడ్డి బండి సంజయ్‌లు వ్యవహరిస్తున్నారు. ముఖ్యమంత్రి మంత్రి,వారి మంత్రి మండలి రాష్ట్ర ప్రయోజనాల కొరకు కలిసి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. రేవంత్ రెడ్డి అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తి ఆయనపట్టికి,బిసి రిజర్వేషన్ చేశారని అన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లు కేంద్రం దగ్గర పెండింగ్ ఎందుకు ఉందో కేంద్ర మంత్రులు చెప్పాలని కోరారు.

**భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన మహనీయుడు మన్మోహన్: మహేష్‌కుమార్‌గౌడ్**

ఆధునిక సంస్కరణలతో భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన మహనీయడు మన్మోహన్ సింగ్ అని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఢిల్లీలో మాజీ ప్రధాని , పద్మ విభూషణ్‌డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా వారి స్మృతికి ఘన నివాళ్ళు అర్పించారు. దేశ అభివృద్ధికి కొత్త దిశ చూపిన నాయకుడని కీర్తించారు.

# కొత్త డిజిపిగా బి. శివధర్ రెడ్డి

>> దక్షిణ మండల డిసిపిగానూ వైజాగ్ పోలీసు కమిషనర్‌గానూ ఎస్ఐబి డిఐజిగానూ, పర్సనల్ విభాగం ఐజిగానూ అదనపు డిజిగానూ సేవలందించారు. నిఘా విభాగం ఐజిగా బిఆర్ఎస్ హయాంలో పనిచేసిన ఆయన కాంగ్రెస్ హయాంలో అదే విభాగంలో మరోసారి చేరి డిజిగా పదోన్నతి పొందా రు. నిఘా విభాగంలో డిజి స్థాయిలో పని చేసిన మొదటి అధికారి ఆయనే కావడం గమనార్హం. కాగా ఈ నెల 30వ తేదీన ప్రస్తుత డిజిపి జితేందర్ పదవీ విరమణ చేయనుండడం తెలిసిందే. జితేందర్ స్థానంలో శివధర్ రెడ్డి పేరును సర్కారు ఖరారు చేస్తుందని కొన్ని నెలలుగా వార్తలు వస్తుండగా దీనిని నిజం చేస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. అయితే డిజిపి పోస్టుకు సిటీ కమిషనర్‌గా వున్న ఆనంద్ ప్రయత్నించినప్పటికీ సర్కారు శివధర్ రెడ్డిని ఎంచుకుంది. ఆనంద్ 1991 బ్యాచ్ అధికారి. ఆయనకు ఇంకా మూడేళ్ల సర్వీసు వుంది. సాధారణంగా డిజిపిగా పదవీ విరమణ చేసే అధికారికి ఆరోజున డిజిపి కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం వుంటుంది. అదే రోజున కొత్త డిజిపి బాధ్యతలు స్వీకరించడం ఆనవాయితీగా వుంటుంది. అయితే ఈ నెల 30వ తేదీన దూర్గష్టమిఅవడంతో మంచిరోజు కాదనే భావనతో అక్టోబర్ ఒకటవ తేదీన శివధర్ రెడ్డి కొత్త డిజిపిగా బాధ్యతలు చేబడుతున్నారని తెలిసింది. కాగా డిజిపిగా నియామక ఉత్తర్వులు అందిన తరువాత శివధర్ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపిగా నియాక ఉత్తర్వులను సిఎం రేవంత్ రెడ్డి శివధర్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా శివధర్ రెడ్డిని సిఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఇదే సమయంలో తనను డిజిపిగా నియమించిన సిఎం రేవంత్ రెడ్డికి శివధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం వెంట చీఫ్ సెక్రటరీ రామకృష్ణా రావు కూడా వున్నారు.

**సిటీ కొత్వాల్ రేసులో ఇద్దరు హేమాహేమీలు**

ఇదిలావుండగా కొత్త డిజిపిగా శివధర్ రెడ్డిని సర్కారు నియమించడంతో రాష్ట్రంలో భారీగా సీనియర్ ఐపిఎస్‌లను బదిలీ చేసే అవకాశం వుంది. ఇందులో మొదటగా సిటీ కమిషనర్ ఆనంద్‌ను బదిలీ చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే తనకన్నా ఏడాది జూనియర్ అయిన జితేందర్ డిజిపిగా వుండగా ఆనంద్ కమిషనర్‌గా వున్నారు. ఇలాంటి ఘటన దేశంలో ఇక్కడే జరగడం గమనార్హం. ఇప్పుడు తనకన్నా మూడేళ్ల జూనియర్ అధికారి డిజిపిగా బాధ్యతలు చేబట్టనుండడంతో ఆనంద్ పోలీసు కమిషనర్ పోస్టు నుంచి వైదొలగే అవకాశం వుందని వార్తలువస్తున్నాయి. సర్కారుకూడా ఆనంద్ గౌరవానికి భంగం కలగకుండా ఎసిబి, విజిలెన్స్ విభాగాలకు బాస్‌గా నియమించనుందని తెలిసింది. కాగా కమిషనర్‌గా ఆనంద్ స్థానంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్, ఆర్టీసీ ఎండి సజ్జన్నార్‌లలో ఒకరిని నియమించే వీలుంది. వీరిలోనే ఒకరికి సిటీ కమిషనర్‌గా నియమిస్తే రెండవ అధికారిని నిఘా విభాగం బాస్‌గా నియమించే వీలుంది. అయితే కమిషనర్ రేసులో పర్సనల్ విభాగం అదనపు డిజి అనిల్ కుమార్, ఎసిబి అదనపు డిజి విజయ్ కుమార్, మరో సీనియర్ అధికారి సంజయ్ కుమార్ జైన్‌లు కూడా వున్నట్లు సమాచారం. దీంతో పాటు ఇతర విభాగాలకుకూడా సర్కారు కొత్తవారిని నియమించే వీలుంది.

# ఔషధాలపై 100% టారిఫ్

>> ప్రకటించారు. ట్రంప్ నిర్ణయం భారతీయ కంపెనీలపై తీవ్రమైన ప్రభావం చూపనుంది. అయితే అమెరికాలో తయారీ యూనిట్ల నిర్మాణం చేపట్టిన కంపెనీలకు మాత్రం ఈ సుంకాల నుంచి మినహాయింపు ఉంటుందని ట్రంప్ స్పష్టం చేశారు. అదేవిధంగా అప్‌హోస్టర్డ్ ఫర్నీచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్' వేదికగా పేర్కొన్నారు. జాతీయ భద్రతతో పాటు ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు.

అమెరికా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది.

2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం. ఎప్పటి నుంచో అమెరికాలోనే ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలని కంపెనీలను ఒత్తిడి చేస్తున్నారు. టారిఫ్‌లను విధించడం ద్వారానే కంపెనీలు దేశీయ కర్మాగారాల్లో మరింత పెట్టుబడి పెట్టేలా బలవంతం చేయవచ్చని ట్రంప్ మొదటి నుంచి వాదిస్తున్నారు. ఈ పన్నుల భారాన్ని దిగుమతిదారులు అధిక ధరలరూపంలో వినియోగదారులకు, వ్యాపారాలకు బదిలీ చేస్తారనే భయాలను ట్రంప్ కొట్టిపారేశారు.

**భారత ఫార్మా రంగంపై తీవ్ర ప్రభావం**

భారతీయ ఔషధ పరిశ్రమకు అమెరికా ప్రధాన మార్కెట్. భారత ఔషధ ఎగుమతుల్లో 40 శాతం అమెరికాకే వెళ్తున్నాయి. ఈ క్రమంలో అమెరికా విధించనున్న ఈ 100 శాతం టారిఫ్, భారతదేశ ఫార్మాస్యూటికల్ (ఔషధ) పరిశ్రమపై తీవ్ర ప్రభావం చూపవచ్చని అంచనా. ఫార్మాస్యూటికల్ రంగంపై టారిఫ్‌లు విధిస్తే భారతీయ ఫార్మా కంపెనీల ఆదాయాలపై గణనీయమైన ప్రభావం పడవచ్చని ఈ ఏడాది ఆగస్టులో ఎస్‌బిఐ రీసెర్చ్ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ట్రంప్ భారతీయ ఫార్మా ఎగుమతులపై 50 శాతం టారిఫ్ విధించినట్లయితే, 2026 ఆర్థిక సంవత్సరంలో ఫార్మా కంపెనీల ఆదాయాలు 5 నుంచి 10 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని ఆ నివేదిక అంచనా వేసింది. ఎందుకంటే, అనేక పెద్ద భారతీయ ఫార్మాకంపెనీలు తమ మొత్తం ఆదాయంలో 40 నుంచి 50 శాతంవరకు అమెరికా మార్కెట్ నుంచే పొందుతు న్నాయి. టారిఫ్‌ల కారణంగా భారత ఉత్పత్తులు అమెరికా వంటి ప్రపంచంలోనే అతిపెద్ద ఔషధ మార్కెట్‌లో ఉనికిని కోల్పోయే అవకాశముంది. పెరిగిన ఖర్చులను విని యోగదారులకు బదిలీచేయలేక కంపెనీలలాభాలు గణనీయంగాతగ్గే ఛాన్స్ ఉంది.

**ఇతర ఉత్పత్తులపై కూడా సుంకాలు**

ఫార్మాతో పాటు, ట్రంప్ ఇతర గృహోపకరణ ఉత్పత్తులపై కూడా సుంకాలను ప్రకటించారు. అక్టోబర్ 1నుంచి కిచెన్‌పరికరాలుబాత్రూం వాటినీస్‌పై 50శాతం, అప్‌హోస్టర్డ్ ఫర్నీచర్‌పై 30శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధిస్తానని తెలిపారు. విదేశీ ఫర్నీచర్ సంస్థలు అమెరికా మార్కెట్‌ను వరదలా ముంచెత్తుతున్నాయని, జాతీయ భద్రతా కారణాలతో వాటిపై భారీ టారిఫ్‌లు తప్పనిసరి అని వివరించారు. విదేశీ తయారీ ట్రక్కులు, విడిభాగాలు దేశీయ ఉత్పత్తిదారులను దెబ్బతీస్తున్నాయని ట్రంప్ అన్నారు. తాజా సుంకాలు దేశీయ తయారీని పెంచుతాయని, ప్రభుత్వ బడ్జెట్ లోటును తగ్గించడంలో సాయపడతాయని ట్రంప్ వాదిస్తున్నారు.

# విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం నకిలీ సర్టిఫికెట్లు

## ఐఇసి కన్సల్టెన్సీ నిర్వాహకుడి అరెస్టు

**గచ్చిబౌలి, సెప్టెంబరు 26 ప్రభాతవార్త :** విదేశీ యూనివర్సిటీలో చదివేందుకు నకిలీ సర్టిషికేట్లను స ృష్టించిన ఐఈసి కన్సల్టెన్సీ నిర్వాహకుడిని పోలీసులు అరెస్టు చేశారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలాఉన్నాయి.. హైటెక్‌సిటీ పరిధిలోని కొత్త గూడలో నివాసంఉండే దీపక్‌రెడ్డి అమెరికా యూనివర్సిటీలో ఉన్నతచదువులు చదివేందుకు ప్రయత్నిం చాడు. ఇందులో భాగంగా యుఎస్‌లోని ప్రఖ్యాత యూనివర్సిటీలో అడ్మిషన్ కోసం పంజాగుట్టలోని ఐఈసి కన్సల్టెన్సీని 2022లో సంప్రదించాడు. ఐఈసి కన్సల్టెన్సీ నిర్వాహకుడు వెంకటకిరణ్ 2.50 లక్షల రూపాయలకు దీపక్‌రెడ్డితో బేరం కుదుర్చుకున్నాడు. ఇందులో భాగంగా రాజస్థాన్‌లోని మేవార్ యూనివర్సిటీ నుంచి బిటెక్ చదివినట్లు నకిలీ సర్టిఫికేట్లు స ృష్టించిన వెంకటకిరణ్ వాటి సాయంతో అమెరికాలోని యూనివర్సిటీలో దీపక్‌రెడ్డికి అడ్మిషన్ ఇప్పించాడు. కాగా ఈ విషయం దీపక్‌రెడ్డి తన కుటుంబ సభ్యులకుచెప్పాడు. నకిలీ సర్టిఫికేట్లతో సీటుసాధించి, ఉన్నత చదువులు చదివితే ఎప్పటికైనా బయట పడుతుందని హెచ్చరించడంతో దీపక్‌రెడ్డి పోలీసులకు ఆశ్రయించాడు. దీంతో ఎస్ఓటీ, గచ్చిబౌలి పోలీసులు ఐఈసి కన్సల్టెన్సీ నిర్వాహకుడు వెంకటకిరణ్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా ఐఈసి కన్సల్టెన్సీ నిర్వాహకులు ఈ విధంగా నకిలీ సర్టిఫికేట్లు స ృష్టించి ఎంతమంది వద్ద భేరం కుదర్చుకున్నారు, ఎంతమందిని విదేశాలకు పంపించారు అనే విషయమై పోలీసులు కూపీ లాగుతున్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల భేటీ

>> 6వ తేదీ నుంచి 23వ తేదీ వరకు విదేశీ పర్యటనకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెళ్లనున్నారు. విదేశీ పర్యటనకు ముందే ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంపై విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి.ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు తాము బిఆర్ఎస్‌లోనే ఉన్నామని, తమ వేతనం నుంచి ప్రతి నెలా రూ.5వేలు బిఆర్ఎస్ఎల్పీ కార్యాలయానికి అందజేస్తున్నామని, తమ పేర్లు కూడా బిఆర్ఎస్ఎల్పీ జాబితాలోనే ఉన్నాయని పేర్కొంటున్నారు. నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం సిఎం రేవంత్‌రెడ్డిని కలిశామని, తాము పార్టీ మారలేదని స్పీకర్‌కు అఫిడవిట్లు కూడా సమర్పించామని తెలిపారు. కాగా స్పీకర్‌తో పాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బండ ప్రకాశ్ కూడా విదేశీ పర్యటనకు వెళ్తున్నారు.

# మహిళల ఖాతాల్లోకి నేరుగా రూ.10 వేలు

## ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్‌యోజన ప్రారంభించిన ప్రధాని మోడీ

**పాట్నా,సెప్టెంబరు 26:** బీహార్‌లో మహిళా సాధికారతే లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం ఓ కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన'ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ పథకం కింద తొలి దశలో రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ. 10,000 చొప్పున జమ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఒకేసారి మొత్తం రూ. 7,500 కోట్లను లబ్ధిదారులకు బదిలీ చేశారు. ఈ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం పాట్నాలో జరగ్గా, ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. పాట్నాలోని కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఉప ముఖ్యమంత్రులు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ కొందరు లబ్ధిదారులతో ముచ్చటించారు. మహిళల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 30 కోట్లకు పైగా జన్ ధన్



ఖాతాలు తెరవడం వల్లే ఇప్పుడు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నిధులు జమ చేయగలుగుతున్నామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. "ఒకప్పుడు కేంద్రం 100 రూపాయలు పంపిస్తే, ప్రజలకు చేరేసరికి 15 రూపాయలే మిగిలేవని ఓ మాజీ ప్రధాని చెప్పారు. కానీ ఈ రోజు, ప్రతి రూపాయి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వెళుతోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మాట్లాడుతూ, మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు అందించిన రూ. 10,000 సాయంతో వ్యాపారంలో రాణించిన మహిళలకు భవిష్యత్తులో రూ. 2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, కోటికి పైగా 'జీవికా దీదీ'లతో గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవితాలను మార్చామని నితీశ్ కుమార్ వివరించారు. ఇదే సమయంలో ఆయన ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. 2005కు ముందు రాష్ట్రాన్ని పాలించిన వారు, పదవి పోగానే తమ భార్యను ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టారని ఎద్దేవా చేశారు. మొత్తం 3.06 కోట్ల దరఖాస్తులు రాగా, తొలి దశలో 75 లక్షల మందిని ఎంపిక చేసినట్లు ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తెలిపారు. 2025లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎన్డీయే ప్రభుత్వం ఈ భారీ పథకాన్ని ప్రారంభించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

## రాహుల్ అమెరికా ప్రసంగ వివాదం

# కాంగ్రెస్ అగ్రనేతకు హైకోర్టులో చుక్కెదురు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి అలహాబాద్ హైకోర్టులో చుక్కెదురైంది. తన వ్యాఖ్యలపై దర్యాప్తుకు వారణాసి ప్రత్యేక కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాహుల్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో రాహుల్ వ్యాఖ్యలపై విచారణకు మార్గం సుగమమయింది. గతేడాది అమెరికా పర్యటనలో ఓ వర్గాన్ని ఉద్దేశించి రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్యలపై వారణాసి ప్రత్యేక కోర్టు రివిజన్‌పిటిషన్‌ను స్వీకరించింది. దీనిని సవాల్‌చేస్తూ రాహుల్ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం దానిని తోసిపుచ్చింది. అమెరికా పర్యటనలో భాగంగా గతేడాది వర్జీనియాలో భారతీయ సంతతి ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్‌గాంధీ కొన్ని వర్గాలు,భాషలు, మతాలను ఆర్‌ఎస్‌ఎస్ అభద్రతాభావానికి గురిచేస్తుందని ఆరోపించారు. ఇలా భారత్‌లో మత స్వేచ్ఛపైనే పోరాటం జరుగుతుందని, రాజకీయ గురించి కాదన్నారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు బదులిస్తూముందు కూర్చొన్న వారిలో తలపాగాతో ఉన్న వ్యక్తిని ఉద్దేశిస్తూ సిక్కులు తలపాగాలు, కడియాలు ధరించవచ్చా? వారు గురుద్వారాకు వెళ్లగలుగుతున్నారా?అనే వాటిపైనే భారత్‌లో ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. అన్ని మతాలకు ఇదే పరిస్థితి తప్పడం లేదన్నారు. ఈ వ్యాఖ్యలను బిజెపి తీవ్రంగా తప్పుపట్టింది.

# టాయిలెట్‌లో 40 మంది బాలికల నిర్బంధం

## యుపిలోని ఓ మదర్సాలో ఘటన వెలుగులోకి

**బహ్రైచ్, సెప్టెంబరు 26:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని బహ్రైచ్‌లో అనుమతిలేని ఓ మదర్సాలో టాయిలెట్‌లో 40 బాలికలను నిర్బంధించిన ఘటన వెలుగుచూసింది. బాధితులంతా 9-14 ఏళ్ల లోపు వారే. మదర్సాపై నిత్యం ఫిర్యాదులు వస్తుండడంతో పయాగ్‌పూర్ సబ్‌డివిజనల్ మెజిస్ట్రేట్ (ఎస్‌డీఎం) అశ్విని కుమార్ పాండే పోలీసుల బందోబస్తు మధ్య తనిఖీలు నిర్వహించారు. పయాగ్‌పూర్ మండలంలోని పహల్వారా గ్రామంలో మూడంతస్థుల భవనంలో నిర్వహిస్తున్న మదర్సాకు ఎలాంటి అనుమతి లేవని గుర్తించారు.

టాయిలెట్లకు తాళాలు వేసి ఉండటాన్ని గమనించిన మహిళా పోలీసులు బలవంతంగా వాటిని తెరిచిచూడగా, బాలికలను బంధించిన విషయం వెలుగు చూసింది. ఆ మదర్సాపై ఎస్‌డీఎం ఆరా తీయగా, మూడేళ్ల నుంచి ఎలాంటి అనుమతి లేకుండా నిర్వహి స్తున్నట్లు తేలింది.

బాలికలను స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు చెందిన పునరావాస కేంద్రానికి తరలించారు. మదర్సాపై సమగ్ర దర్యాప్తునకు ఆదే శించారు. అటు పోలీసులు మదర్సా నిర్వాహ కులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# లాకప్ డెత్ కేసు: నలుగురు పోలీసులకు 11యేళ్లు జైలు

**మరో ఇద్దరు సిఐ, ఎస్ఐల సస్పెన్షన్**

**మద్రాసు హైకోర్టు బెంచ్ సంచలన తీర్పు**

**డాక్టర్ల మెడికల్ రిపోర్టులపై మండిపాటు**

**శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశం**

**మదురై, సెప్టెంబరు 26:** ఓ లాకప్ డెత్ కేసులో నలుగురు తమిళనాడు పోలీసులకు మదురై హైకోర్టు ధర్మాసనం కోర్టు 11 ఏళ్ల జైలు శిక్ష విధించింది. శిక్ష పడిన వారిలో ఇన్‌స్పెక్టర్ అలెక్స్ రాజ్, కానిస్టేబుళ్లఉ సతీష్, రవి, రవి చంద్రన్‌లకు ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలను తుడిచేయడానికి ప్రయత్నించారనే ఆరోపణలపై ఇన్‌స్పెక్టర్ ప్రేమచంద్రన్, సబ్‌ఇన్‌స్పెక్టర్ కన్నర్, మరో ఇన్‌స్పెక్టర్ అరుణాచలంపై కొత్తగా చార్జిషీట్ దాఖలు చేయాలని క్రైమ్ బ్రాంచ్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీబీ సీఐడీ)లను న్యాయస్థానం ఆదేశించింది. ప్రేమచంద్రన్, కన్నన్ రిటైర్డ్ కాగా, ఇప్పటికీ సర్వీసులో ఉన్న ఇన్‌స్పెక్టర్ అరుణాచలంను వెంటనే సస్పెండ్ చేయాలని ఉత్తర్వులిచ్చింది.

అదనంగా కస్టోడియల్ హింసను కప్పిపుచ్చడానికి మెడికల్ రికార్డులను తారుమారు చేశారనే ఆరోపణలతో ప్రభుత్వ వైద్యులను కోర్టు తీవ్రంగా మందలించింది. పోస్టుమార్టం నిర్వహించిన డాక్టర్ జయకుమార్, ఆస్పత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీలతపై తమ నివేదికలలో గాయాల వివరాలను దాచినందుకు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది. ఇక కేసు విషయానికొస్తే, 2019లో 17ఏళ్ల ముత్తు కార్తీక్ అనే యువకుడిని ఓ క్రిమినల్ కేసులో విచారణ కోసం ఎస్ఎస్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తీసుకెళ్లారు. విచారణ సమయంలో పోలీసులు నిందితుడిపై దారుణంగా దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డాడు. అచేతనంగా పడిపోవడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యు లు ధ్రువీకరించారు. తమ కుమారుడిని పోలీసులే చంపేశారు, తనకు న్యాయం చేయాలని కోరుతూ మృతుడి తల్లి జయ మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు సీబీసీఐడీ దర్యాప్తుకు ఆదేశించింది. సీబీసీఐడీ దర్యాప్తు చేసి చార్జిషీట్ దాఖలు చేయడం, దానిపై సుదీర్ఘ విచారణ అనంతరం నలుగురు పోలీసులకు 11ఏళ్ల జైలు శిక్ష విధించింది.



# భారత్- అమెరికా మధ్య త్వరలోనే వాణిజ్య ఒప్పందం

## యుఎస్‌లో కేంద్రమంత్రి పీయూష్ గోయెల్ చర్చలు

### సానుకూల స్పందన వచ్చిందని సంకేతాలు

**వాషింగ్టన్, సెప్టెంబరు 26:** భారత్ - అమెరికా మధ్య సుంకాల ప్రతిష్టంభనకు తెరదించి, సాధ్యమైనంత త్వరగా వాణిజ్య ఒప్పందం జరిగేలా ఇరుదేశాలు చర్చలు ప్రారంభించాయి. ఇటీవల న్యూఢిల్లీకి వచ్చిన అమెరికా ప్రతినిధి బృందం భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారులతో చర్చలు జరిపారు. తాజాగా కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ నేపథ్యంలో యూఎస్ వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారుల ప్రతినిధి బృందంతో చర్చలు జరిపారు. ద్వైపాక్షిక ఒప్పందంలోని వివిధ అంశాలపై అభిప్రాయా లను మార్పిడి చేసుకున్నాయి. రెండు దేశాలకు ప్రయోజనం చేకూర్చే వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించడానికి పరస్పరం అంగీకరించినట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. "ద్వైపాక్షిక సమస్యలపై అమెరికాలో చర్చలు జరిగాయి. వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయెల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వ ప్రతినిధులతో భేటీ అయి, వివిధ అంశాలపై చర్చలు జరిపింది. ఒప్పందంకు సంబంధించి ఇరువైపులా అభిప్రాయాలను మార్పిడి చేసుకున్నారు. పరస్పర ప్రయోజన కరమైన వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించే లక్ష్యంగా చర్చలు కొనసాగాయి అని పేర్కొంది. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై యూఎస్ వాణిజ్య ప్రతినిధి జామీసన్ గ్రీర్, భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియా గోర్‌తో పీయూష్ గోయెల్ సమావేశమయ్యారు. 'ఒప్పందంలోని వివిధ అంశాలపై ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. ఒప్పందం రూపురేఖలపై ఇరుపక్షాలు అభిప్రాయాలను పంచుకున్నాయి. పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందాన్ని త్వరగా ముగించాలని నిర్ణయించాయి' అని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సమావేశాల్లో సానుకూల స్పందన అభించిందని పేర్కొంది.

# లడఖ్‌లో ఘర్షణలు.. వాంగ్‌చుక్ అరెస్ట్

**లేహ్, సెప్టెంబరు 26:** లడఖ్‌కు రాష్ట్ర సాధన కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. లడఖ్‌కు హోదా ఇవ్వాలనే డిమాండ్‌తో బుధవారం చేపట్టిన నిరసన కార్యక్రమం ఘర్షణలకు దారితీసింది. ఈ ఘర్షణలకు వాంగ్‌చుక్ రెచ్చగొట్టే ప్రకటనలే కారణమని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ నేపథ్యంలోనే వాంగ్‌చుక్‌ను అరెస్టు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. బుధవారం లడఖ్‌లో జరిగిన హింసాకాండలో నలుగురు మృతిచెందగా, భద్రతా సిబ్బందితో సహా 50 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. విదేశీ సహకారం (నియంత్రణ) చట్టం (ఎస్‌సీఆర్ఏ) 2010 కింద విదేశాల నుండి స్వీకరించడానికి వాంగ్‌చుక్ లాభాపేక్షలేని స్టూడెంట్స్



ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూవ్‌మెంట్ ఆఫ్ లడఖ్ రిజిస్ట్రేషన్‌ను హోంమంత్రిత్వ శాఖ రద్దు చేసిన మరుసటి వాంగ్‌చుక్ అరెస్టు కావడం ప్రాధాన్యత సంతరిం చుకుంది. వాంగ్‌చుక్ మీడియాతో మాట్లాడుతూ 'తన సంస్థ లాభాపేక్షలేనిది, విదేశీ విరాళాలను స్వీకరించలేదు. యూఎన్, స్విస్, ఇటాలియన్ సంస్థలతో వ్యాపార లావాదేవీలు నిర్వహించింది. అన్ని పన్నులు చెల్లించింది' అని వివరించారు.

# సూపర్ విక్టరీ

- లంకపై భారత్ గెలుపు - 20ఓవర్ల మ్యాచ్ టై
- సూపర్ ఓవర్ ఆడిన జట్లు - శ్రీలంక 2-2, భారత్ 3-0
- రేపు దుబాయ్ వేదికగా పాకిస్తాన్‌తో భారత్ ఫైనల్ ఢీ

ఆట



దుబాయ్, సెప్టెంబర్ 26: ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు ముందు టీమిండియా సూపర్ విజయం సాధించింది. సూపర్-4లో భాగంగా శనివారం శ్రీలంకతో జరిగిన మ్యాచ్ టై అయ్యింది. దీంతో సూపర్ ఓవర్ ఆడాల్సి వచ్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 2 వికెట్లు కోల్పోయి 2 పరుగులు చేసింది. అనంతరం టీమిండియా తొలి బంతిని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బాది, మూడు పరుగులు చేయడంతో సునాయాసంగా జట్టును గెలిపించాడు. అంతకుముందు టాస్ ఓడిన టీమిండియా తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఆసియా కప్ చివరి లీగ్ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు దంచేశారు. ఈ టోర్నీలో పరుగుల వరద పారిస్తున్న అభిషేక్ శర్మ మరోసారి సత్తాచాటాడు. వరుసగా మూడో హాఫ్ సెంచరీ కొట్టాడు. 31 బంతుల్లో 61 రన్స్ చేసి ఔట్ అయ్యాడు. తిలక్ వర్మ (34 బంతుల్లో 49 రన్స్ నాటౌట్), సంజూ శాంసన్ (23 బంతుల్లో 39 రన్స్) రాణించారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో భారత్ 5 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. సూపర్ 4లో వరుసగా రెండు మ్యాచుల్లో ఓడిన శ్రీలంకకు భారత్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం 203 పరుగుల లక్ష్యఛేదనతో బరిలోకి శ్రీలంక ఆరంభం నుంచి పరుగుల వరద పారించింది. మరో ఓపెనర్‌లో పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరినా, ఓపెనర్ పథమ్ నిసాంక మాత్రం బ్యాట్‌తో చెలరేగిపోయాడు. 58 బంతుల్లో 7 ఫోర్లు, 6 సిక్స్‌లతో నిసాంక(107) సెంచరీతో కదంతొక్కాడు. కుశాల్ పెరెర 32 బంతులెదుర్కొని 8 ఫోర్లు, 1 సిక్స్‌తో 58 పరుగుల చేయగా, ఆఖరిలో దసన్ షనక 11 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 22 పరుగులు చేశాడు. దీంతో శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 202 పరుగులు చేసింది. మ్యాచ్ టై అయ్యింది. సూపర్ ఓవర్ ఆడగా, శ్రీలంక తొలుత 2 వికెట్లు కోల్పోయి 2 పరుగులు చేయగా, అనంతరం టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఓపెనర్‌గా బరిలోకి దిగి తొలి బంతిని బాది, మూడు పరుగులు చేశాడు. జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు ముందు జరిగిన మ్యాచ్‌లో గెలుపు టీమిండియాకు బూస్ట్ నిస్తుందని చెప్పవచ్చు. ఆదివారం 28వ తేదీన భారత్ - పాకిస్తాన్ మధ్య దుబాయ్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరుగనుంది.

వాణిజ్యం

# ప్రైమ్‌సేవలపై ఫిర్యాదులకు దిగివచ్చిన అమెజాన్

## రూ.22,178 కోట్లు చెల్లించేందుకు అంగీకారం

**న్యూయార్క్, సెప్టెంబరు 26:** ప్రపంచంలోనే అతిపెద్ద ఈకామర్స్ సంస్థ. తన ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ సేవలపై అమెరికా ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్టీసీ) ఆరోపణలను పరిష్కరించడానికి ఏకంగా రూ.22,178 కోట్లు చెల్లించడానికి అంగీకరించింది. ఈ సెటిల్‌మెంట్‌లో ఒక బిలియన్ డాలర్లు జరిమానాగా, 1.5 బిలియన్ డాలర్లు కస్టమర్లకు రీఫండ్‌ల రూపంలో చెల్లించబడుతుంది. కస్టమర్లను తప్పుదారి పట్టించే విధంగా ప్రైమ్ సబ్‌స్క్రి ప్షన్‌లలో చేర్చడం, ఆ తర్వాత వాటిని రద్దు చేయడంలో ఇబ్బందులు వస్తున్నాయని అనేక మంది ఎఫ్టీసీకి ఫిర్యాదు చేశారు. ఎఫ్టీసీ యాంటీట్రస్ట్, కన్స్యూమర్ ప్రొటెక్షన్‌ను పర్యవేక్షించే సంస్థ. ఆ క్రమంలో 2023లో అమెజాన్, దాని ముగ్గురు ఎగ్జిక్యూటివ్‌లపై కేసు దాఖలు చేసింది. అమెజాన్ తన కస్టమర్లను 2010లో ఆన్‌లైన్ షాపర్ల రక్షణ కోసం రూపొందించిన చట్టాన్ని ఉల్లంఘించే విధంగా ప్రవర్తించిందని ఎఫ్‌టిసి ఆరోపించింది. ఎఫ్‌టిసి ప్రకారం లక్షలాది కస్టమర్లు తెలియకుండానే ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌లో చేరారు. దీంతోపాటు ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ రద్దు ప్రక్రియ అమె జాన్‌లో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆ క్రమంలో కస్టమర్లను రద్దు చేయకుండా నిరోధించేలా, తప్పుదారి పట్టించేలా రూపొందించబడిందని ఎఫ్‌టిసి ఆరో పించింది. ఇది కస్టమర్లను గందరగోళానికి గురిచేస్తుందని తెలిపింది. దీనిపై అమెజాన్ సెటిల్ చేసుకునేందుకు సిద్ధం కాగా, దీనిని ఎఫ్‌టిసి చారిత్రాత్మకంగా అభివర్ణించింది. ఇది 10 సంవత్సరాల పాటు అమల్లో ఉంటుం దని తెలిపింది. దీంతోపాటు అమెజాన్‌కు చెందిన ఇద్దరు ఎగ్జిక్యూటివ్‌లు, నీల్ లిండ్‌సే, మీల్ ఘనీ, ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్‌లకు సంబంధించి మోసపూరిత పద్ధతుల్లో పాల్గొన కుండా నిషేధించబడ్డారు. మూడో ఎగ్జిక్యూటివ్ రస్సెల్ గ్రాండినెట్టి ఈ కేసు నుంచి తప్పించబడ్డారు. దీనిపై అమెజాన్ ప్రతినిధి మార్క్ బ్లాఫ్కిన్ స్పందించారు. అమెజాన్, మా ఎగ్జి క్యూటివ్‌లు ఎల్లప్పుడూ చట్టాన్ని అనుసరించా రని తెలిపారు. కానీ ఈ సెటిల్‌మెంట్ మేము ముందుకు సాగడానికి, కస్టమర్లకు మరింత సేవలు అందించేందుకు అవకాశం ఇస్తుందని తెలిపింది. అమెజాన్ ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ ధర అమెరికాలో సంవత్సరానికి 139డాలర్లు లేదా నెలకు 15 డాలర్లు. ఈ సెటిల్‌మెంట్‌లో భాగంగా, అమెజాన్ కస్టమర్లకు గరిష్టంగా 51 డాలర్ల వరకు రీఫండ్‌లు అందించబడతాయి. అమెజాన్ తన ప్రైమ్ సబ్‌స్క్రిప్షన్ రద్దు ప్రక్రియను సులభతరం చేసేందుకు కూడా అంగీకరించింది.

# మహిళల వన్‌డేలో ఇండియా విక్టరీ

## న్యూజిలాండ్‌పై 4 వికెట్లు తేడాతో గెలుపు



**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్ వార్మప్ మ్యాచ్‌లో షఫాలీ వర్మ, మమత మడివాలా అర్ధ సెంచరీల కారణంగా ఇండియా జట్టు న్యూజిలాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్ 2లో జరిగిన మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 273 పరుగులు చేసింది. వర్షం కారణంగా ఇండియా లక్ష్యాన్ని డిఎల్ఎస్ పద్ధతి ప్రకారం 40 ఓవర్లలో 224 పరుగులకు సవరించారు. 2000 తర్వాత తొలిసారిగా వన్డే ప్రపంచ కప్ గెలవాలనే లక్ష్యంతో ఉన్న వైట్ ఫెర్న్స్ జట్టును ఆతిథ్య ఇండియా మూడు బంతుల్లోనే ఓడించి లక్ష్యాన్ని చేరుకుంది. షఫాలి 49 బంతుల్లో 11 బౌండరీలు, ఒక సిక్సర్ తో 70 పరుగులు చేసింది. కానీ వృందా దినేష్, ధారా గుజ్జర్, తేజల్ హాసబ్నిస్ తదితరులు త్వరితగతిన వెనుదిరగడంతో, ఇండియా 6 వికెట్లు కోల్పోయి 121 పరుగులతో ప్రమాదకర స్థితిని ఎదుర్కొంది. వికెట్ కీపర్‌బ్యాటర్ మమత 60 బంతుల్లో 56 నాటౌట్ పరుగులు చేసి, ఆరు ఫోర్లు, ఒక సిక్స్‌తో అజేయంగా నిలిచింది. ఆల్ రౌండర్ మిన్ను మణి ఆమెకు మద్దతుగా 53 బంతుల్లో 39 పరుగులు చేసి, మూడు ఫోర్లు, ఒక సిక్స్‌తో 6 వికెట్లు నష్టానికి 226 పరుగులు చేసి విజయం సాధించింది. ఇక న్యూజిలాండ్ జట్టు సుజీ బేట్, జార్జియా ప్లిమ్మర్ ఔట్ కావడం, కెప్టెన్ సోఫీ డివైన్ (34) మరియు మాడీ గ్రీన్ (30) ప్రతిఘటించినప్పటికీ, భారత బౌలర్ల ధాటికి 5 వికెట్లు కోల్పోయి 85 పరుగుల వద్ద న్యూజిలాండ్ తక్కువ స్కోరుకే అవుట్ అయ్యే పరిస్థితి ఎదురైంది. ఇసాబెల్లా 100 బంతుల్లో 15 ఫోర్లు మరియు ఒక సిక్సర్‌తో 101 పరుగులు చేసి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు చేసింది. దీంతో న్యూజిలాండ్ 50 ఓవర్లలో 273/9 స్కోరు చేసింది. ఇండియా తరఫున పేసర్ సయాలి సత్ఘారే 3/45తో అత్యుత్తమ బౌలర్‌గా నిలవగా, మిన్ను, టైటాస్ సాధు, సైమా ఠాకూర్, ప్రియా మిశ్రా, తనూజా కన్వర్, ప్రేమా రావత్ తలా ఒక వికెట్ తీశారు.

## జూనియర్ ప్రపంచ కప్‌లో

# జోనాథన్‌కు స్వర్ణం రష్మికకు రజతం



**న్యూఢిల్లీ:** ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్-2025, భారత్ టీనేజర్ జోనాథన్ స్వర్ణంతో అందరి దృష్టిని ఆకర్షించగా, భారత్‌కే చెందిన రష్మిక సహగల్ రష్మిక రజతం గెలుచుకుంది. జూనియర్ ప్రపంచ కప్‌లో రెండో రోజు శుక్రవారం భారత్‌కు చెందిన 16 ఏళ్ల జోనాథన్ గవిన్ ఆంటోనీపురుషుల 10 మీటర్లఎయిర్ పిస్టల్ టైటిల్‌ను గెలుచుకుని చరిత్ర సృష్టించాడు. 586-19+తో అర్హతలో అగ్రస్థానంలో నిలిచిన అతడు 10 సెకన్లలో 24 షాట్‌లలో 21 షాట్‌లుషూట్ చేసి 8.5 పాయింట్ల తేడాతో స్వర్ణం సాధించాడు. ఇటలీకి చెందిన లూకా అరిఘి 236.3 (572-21+)తో రజతం, స్పెయిన్‌కు చెందిన లూకాస్ సాంచెజ్ టోమ్ 215.1 (573-11+)తో కాంస్యం గెలుచుకున్నాడు. వ్యక్తిగత తటస్థ అథ్లెట్ వ్లాడిస్లావ్ మకరోవ్ (194.3), ఇగోర్ టుపిట్సిన్ (134.9) వరుసగా నాలుగు మరియు ఏడవ స్థానాల్లో నిలిచారు. కాగా మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్లో వ్యక్తిగత తటస్థ అథ్లెట్ ఎవెలినా షియానా 240.9 పాయింట్లతో స్వర్ణం సాధించింది. 573-17తో ఐదవ అర్హత సాధించిన భారత్‌కు చెందిన రష్మిక సహగల్ తీవ్రంగా పోరాడినప్పటికీ ఓడిపోయింది.

## జిఎస్టీ తగ్గింపు తొలిరోజే

# రూ.11 లక్షలకోట్ల డిజిటల్ లావాదేవీలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** కేంద్రం జీఎస్టీ రేట్లను తగ్గించిన కొత్త రేట్లు ఈనెల 22 నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో వినియోగదారుల్లో ఉత్సాహం రెట్టింపైంది. పలు వస్తువుల రేట్లు తగ్గడంతో పాటుగా నవరాత్రుల సందర్భంగా పలు సంస్థలు భారీ ఆఫర్లు ప్రకటించడంతో తొలి రోజు దేశంలో కొనుగోళ్లు భారీగా జరిగాయి. ఫలితంగా మూడున్నర దశాబ్దాల్లోనే లేనంతగా డిజిటల్ చెల్లింపులు ఒక్కరోజులోనే రికార్డు



స్థాయిలో పెరిగాయి. జీఎస్టీ రేట్లు తగ్గిన తొలిరోజైన సెప్టెంబరు 22న ఏకంగా రూ.11 లక్షల కోట్ల విలువైన డిజిటల్ లావాదేవీలు నమోదైనట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ లావాదేవీల్లో అధికభాగం ఆర్‌టిజిఎస్ ద్వారా జరిగినవే కావడం గమనార్హం. ఆర్‌టిజిఎస్ ద్వారా రూ. 8.2 లక్షల కోట్లు, నెఫ్ట్ ద్వారా రూ. 1.6 లక్షల కోట్లు, యూపిఐ ద్వారా రూ. 82,477 కోట్ల చెల్లింపులు జరిగినట్లు ఆర్‌బిఐ గణాంకాలు వెల్లడించాయి. అంతేకాదు డెబిట్, క్రెడిట్ కార్డు చెల్లింపులు కూడా పెరిగాయి. క్రెడిట్ కార్డు చెల్లింపులు 6 రెట్లు పెరిగి రూ.10,411 కోట్లకు, డెబిట్ కార్డు చెల్లింపులు 4 రెట్లు అధికమై రూ.814 కోట్లకు చేరాయి. అంతకుముందు రోజు, అంటే సెప్టెంబరు 21న దేశవ్యాప్తంగా నమోదైన డిజిటల్ చెల్లింపుల విలువ కేవలం రూ.1.1 లక్షల కోట్లుగా మాత్రమే ఉంది. అదే జీఎస్టీ రేట్లు తగ్గింపు అమల్లోకి వచ్చిన ఒక్క రోజులోనే డిజిటల్ లావాదేవీలు ఏకంగా 10 రెట్లు పెరగడం విశేషం. జీఎస్టీ రేట్లు తగ్గింపు తొలిరోజు కార్ల అమ్మకాలు భారీగా జరిగినట్లు మారుతీ, టాటా, హ్యుందాయ్ సంస్థలు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక సెప్టెంబరు 23న కూడా రూ.11.19 లక్షల కోట్ల విలువైన డిజిటల్ చెల్లింపులు నమోదయ్యాయి.

# వారాంతంలోను తప్పని నష్టాలు

## సెన్సెక్స్, నిఫ్టీల్లో ఫార్మా సుంకాల ఎఫెక్ట్



**ముంబయి, సెప్టెంబరు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లకు శుక్రవారం నష్టాల సునామీ తప్పలేదు. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, అమెరికా కొన్ని ఫార్మా దిగుమతులపై కొత్తగా సుంకాలు విధించడంతో ఇన్వె స్టర్లు అమ్మకాలు పెరిగాయి. ఫలితంగా సూచీలు భారీ నష్టాలతో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 733.22 పాయింట్లు పతనమై 80,426.46 వద్ద స్థిరపడింది. మరోవైపు నిఫ్టీ 236.15 పాయింట్లు నష్టపోయి 24,654.70 వద్ద క్లోజ్ అయింది. ఈ వారం చివరి ట్రేడింగ్ సెషన్‌లో మార్కెట్లు బలహీనంగానే ప్రారంభమయ్యాయి. గత సెషన్ ముగింపు 81,159.68తో పోలిస్తే,సెన్సెక్స్ 80,956.01 వద్ద మొదలైంది. ట్రేడింగ్ సాగేకొద్దీ అమ్మకాల ఒత్తిడి తీవ్రం కావడంతో ఒక దశలో 80,332.41 వద్ద ఇంట్రాడే కనిష్ఠానికి పడిపోయింది. అన్ని రంగాల్లోనూ అమ్మకాలు వెల్లువెత్తడంతో మార్కెట్ కోలుకోలేకపోయింది. ముఖ్యంగా అమెరికా నిర్ణయంతో ఫార్మా రంగం షేర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. నిఫ్టీ ఫార్మా సూచీ ఏకంగా 470 పాయింట్లు (2.14%) కుదేలైంది. దీనితో పాటు ఐటీ రంగం కూడా భారీగా నష్టపోయింది. నిఫ్టీ ఐటీ సూచీ 846 పాయింట్లు పతనమైంది. అలాగే నిఫ్టీ బ్యాంక్ 1.07 శాతం, నిఫ్టీ ఆటో 1.02 శాతం, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 1 శాతం మేర నష్టపోయాయి. ఆసియా మార్కెట్ల పతనాన్ని ప్రతిబింబిస్తూ భారత మార్కెట్లోనూ నష్టాలఊచకోత జరిగిందని విశ్లేషకులు తెలిపారు. ఫార్మా రంగంపై కొత్త టారిఫ్‌ల దెబ్బకు ఇన్వెస్టర్ల సెంటిమెంట్ తీవ్రంగా దెబ్బతింది. దీంతో ఫార్మా స్టాక్స్ భారీనష్టాల్లోకి జారుకున్నాయని వారు వివరించారు. ప్రపంచ అనిశ్చితినేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరిస్తు న్నారని వారు పేర్కొన్నారు. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 2.05%, స్మాల్‌క్యాప్ 100 సూచీ 2.26%చొప్పున భారీగా నష్టపోయాయి. సెన్సెక్స్ స్టాక్స్‌లో ఎల్అండ్ టీ, టాటా మోటార్స్ మినహా మిగిలినవన్నీ నష్టాల్లోనేముగిశాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, టాటాస్టీల్, బజాజ్ ఫైనాన్స్, ఏషియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, ఇన్ఫోసిస్, టీసీఎస్, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి షేర్లు ప్రధాన నష్టాల్లో ఉన్నాయి.

## నేటి అలంకరణ

## శ్రీ లలితా త్రిపుర సుందరీదేవి



"ప్రాతస్మరామి లలిత వదనారవిందం
బింబాధరం పృథుల మౌక్తిక శోభినాశమ్
ఆకర్ణదీర్ఘ నయనం మణికుండలాఢ్యం
మందస్మితం మృగమదోజ్జ్వల ఫాలదేశమ్"

పూర్వం ఆలయంలో అమ్మవారికి వామాచార పద్ధతిలో బలులు సమర్పిస్తూ పూజలు జరిగేవట. ఆ కాలంలో ఆలయాన్ని సందర్శించిన శ్రీ శంకరాచార్యులు వారు వామాచార పద్ధతిని తొలగించి దక్షిణాచార పద్ధతిలో నిత్యం అమ్మవారికి పూజలు జరిగేలా ఏర్పాటుచేసి తన దివ్యశక్తితో ఆలయంలో శ్రీచక్రాన్ని ప్రతిష్ఠించారు. శంకరాచార్యులవారి ఆదేశానుసారం ఆనాటి నుండి ఈనాటి వరకు అమ్మవారి అష్టోత్తరాలు కాకుండా శ్రీలలితా అష్టోత్తరశతనామ, సహస్రనామాలతోనే పూజలు జరుగుతున్నాయి. ఆ కారణంగానే దుర్గాదేవి దసరాలో శ్రీలలితా త్రిపురసుందరి దేవిగా అలంకరిస్తారు. శ్రీమహాలక్ష్మీదేవి శ్రీసరస్వతీదేవి ఇరువైపులా నిల్చుని వింజామరలు వీస్తుండగా చిరునవ్వులు చిందిస్తూ చేతిలో చెరుకుగడను ధరించి శివుని వక్షస్థలం మీద ఆసీనురాలైన వరదాభయ మూర్తిగా ప్రకాశించే శ్రీలలితాత్రిపురసుందరి దేవి త్రిపురత్రయంలో రెండోశక్తి. దేవీ ఉపాసకులకు ఈమే ముఖ్యదేవత. త్రిగుణాతీతమైన కామేశ్వర స్వరూపం లలితాత్రిపురసుందరీదేవి అమ్మవారు. శ్రీపార్వతి, శ్రీలక్ష్మి, శ్రీసరస్వతుల శక్తులతో కూడిన దివ్యశక్తులను కలిగిన మాతగా శ్రీలలితాత్రిపుర సుందరీదేవి దర్శనమిస్తుంది. పంచదశాక్షరీ మహామంత్ర అధిష్ఠాన దేవతగా లలితాత్రిపురసుందరిని ఆరాధిస్తారు. సకల లోకాతీతమైన కోమలత్వం కలిగిన మాతృమూర్తి ఈ అమ్మవారు. చెరుకుగడ, విల్లు, పాశాంకుశాలను ధరించిన రూపంలో కుడివైపున శ్రీలక్ష్మీదేవి, ఎడమవైపున శ్రీసరస్వతీదేవి సేవలు చేస్తుండగా లలితాదేవి భక్తులను అనుగ్రహిస్తుంది. ఇరుపక్కల లక్ష్మీసరస్వతులను ఉంచుకొని, మనం ప్రార్థించిన వెంటనే దారిద్ర్య దుఃఖాలను తొలగించి, సకల ఐశ్వర్యాభీష్టాలను ఈ అమ్మవారు సిద్ధింపజేస్తుంది. ఈమె శ్రీవిద్యా స్వరూపిణి. సృష్టి, స్థితి, సంహారరూపిణి. కుంకుమతో నిత్యపూజలు చేసే సువాసినులకు (ముత్తైదువలకు) ఈ తల్లి మాంగల్య సౌభాగ్యాన్ని ప్రసాదిస్తుంది.

**వస్త్రం:** గంధపు వర్ణం
**పుష్పాలు :** గులాబీలు, తెల్ల పద్మాలు
**నివేదన:** పాలు, పెరుగు, వెన్న, తేనె, బెల్లం, పండ్లు, పాలపొంగలి వంటి బాలబోగం (సారస్వత నైవేద్యం) గారెలు
**మంత్రం:** 'ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రేనమః' అనే మంత్రాన్ని 108సార్లు జపించాలి. శ్రీచక్రానికి లలితా అష్టోత్తరంతో కుంకుమార్చన చేస్తూ మాంగల్యబలం కోరుతూ సువాసినిలు పూజ చేయ్యాలి.

- భట్టిప్రోలు నటరాజ కుమార్

## బిసిలు రేవంత్‌కు రుణపడి ఉంటారు

### ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు జీవో విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడి బిసిలు రుణపడి ఉంటారని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బిసిబిడ్డకాకపోయినా రాహుల్ గాంధీ మాట కోసం బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. .బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు అసెంబ్లీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపినా పట్టించుకోలేదని ఆరోపించారు. బిల్లు ఆమోదం కోసం జంతర్ మంతర్ లో ధర్నా చేశామని గుర్తుచేశారు. బిసి పక్షపాతి గా రేవంత్ రెడ్డి జీవో తీసుకువచ్చారని తెలిపారు.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉన్నాం

### మూసీ పరీవాహక ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

### భారీ వర్షాలపై కలెక్టర్లు, ఎస్పీలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతో పాటు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గ ఆదేశించారు. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. భారీ వర్షాలపై సిఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ జితేందర్‌తో కలిసి కలెక్టర్లు, ఎస్పీలు, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గడిచిన 24 గంటల్లో భారీ వర్షాలు కురిసిన ప్రధానంగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలు, వచ్చే 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న జిల్లాల్లో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు మార్గనిర్దేశం చేశారు.

## బతుకమ్మ పూలతో చెరువులు శుద్ధి

### మహిళా శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

**హైదరాబాద్, సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** బతుకమ్మ తయారీకి ఉపయోగించే తంగేడు, గునుగు, కట్ల పూలలో ఔషధ గుణాలు ఉండటంతో కొత్తగా చెరువులోకి చేరిన కొత్తనీరును పూలతో శుద్ది చేయడం కోసం బతుకమ్మ ఆటలు ఆడటం జరుగుతోందని మహిళా శిశుసంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గాంధీభవన్‌లో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు అధ్యక్షతన మహిళా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తాగునీరు, పంటలిచ్చిన చెరువులను కృతజ్ఞతాభావంతో మొక్కుకోవడమే బతుకమ్మ ఆచారం అని ఆమె అన్నారు. ఈ నెల 29 నాడు గిన్నిస్ రికార్డ్ బతుకమ్మను సరూర్‌నగర్ స్టేడియం లో నిర్వహిస్తున్నాం పెద్ద ఎత్తున మహిళలంతా పాల్గొనాలని చెప్పారు. పదివేలమందికి పైగా పాల్గొనాలని దీని కోసం కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు అధ్యక్షతనా మహిళా కాంగ్రెస్ శ్రేణు లందరికీ ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. తెలంగాణ ప్రత్యేక ఆస్తిత్వం చిహ్నాం బతుకమ్మ బోనాలు అని ఈ సందర్భంగా అన్నారు. దాండియా వంటి ఆటలను మనమీద గత పాలకులు రుద్దారని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు.

# ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు రాణించేలా ప్రోత్సాహం

### గ్రామీణ క్రీడాకారులకు భరోసా ఇవ్వాలనే స్పోర్ట్స్ పాలసీ

### రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్, సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** 2036 ఒలంపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు గోల్డ్ మెడల్స్ సాధించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఈమేరకు శుక్రవారం నిజాం కళాశాల గ్రౌండ్లో 17వ హ్యాండ్‌బాల్ అండర్ 12 గర్ల్స్ బాయ్స్ నేషనల్ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు హాజరై ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ పోటీలకు 22 రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన వారు మాత్రమే క్రీడాకారుడు అవుతారని క్రమ శిక్షణ లేని ఎన్నడూ క్రీడాకారుడు కాలేడన్నారు. మైదానంలోకి దిగినప్పుడు తల్లిదండ్రులను, ఊరును, దేశం కోసం ఆడుతున్నామని మైదానంలో అందరికీ కన్నా బెస్ట్ పర్ఫామెన్స్ ఇస్తాను అని రంగంలోకి దిగాలని అప్పుడే విజేతలు అవుతారు. పోటీలో విజేత ఐతే ప్రపంచమే మీ వెనుక వస్తుందని ఈ పోటీల్లో పాల్గొనే వాళ్ళలో చాలా మంది గొప్ప క్రీడాకారులు అవుతారు అని నమ్ముతు న్నానన్నారు. మినిస్టర్ కొడుకులు మినిస్టర్ కావొచ్చేమో కానీ క్రీడాకారుల కొడుకు క్రీడాకారుడు కాలేడని అందుకు పట్టుదల, శ్రమ ఉండాల న్నారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకా రులకు భరోసా ఇవ్వాలి అన్న ఉద్దేశంతో స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చిం దని నికితా జరీన్, సిరాజ్ లాంటి క్రీడాకారులకు ప్రభుత్వం పారి తోషికం, ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చిం దని గుర్తు చేశారు. తెలంగాణలో ఎంత జనాభా ఉందో అంతే జనాభా సౌత్ కొరియా ఉందని కానీ వాళ్ళు ఒలంపిక్స్‌లో 36 గోల్డ్ మెడల్స్ సాధించింది.

మరి 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశం ఎన్ని మెడల్స్ సాధించాలన్నారు. 2036 ఒలంపిక్లో దేశం తరఫున తెలంగాణ క్రీడాకారులు మెడల్స్ సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శాట్స్ కార్పొరేషన్ చైర్మన్ శివ సేనారెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



### అధికారుల కళ్లుగప్పి విమానంలో కేరళ నుంచి ఢిల్లీకి

# ఒంటరిగా వెళ్లిన 13 యేళ్ల బాలిక

### ఢిల్లీ విమానాశ్రయంలో పట్టుకుని కేరళ పోలీసులకు అప్పగింత

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** దేశంలోని విమానాశ్రయాలలో భద్రత పలు దశల్లో కట్టుదిట్టంగా వుండడం తెలిసిందే. కేంద్ర పారిశ్రామిక భద్రతా విభాగంతోపాటు ఆయా రాష్ట్రాల పోలీసులు నిరంతరం భద్రతపై సమన్వ యం చేసుకోవడం విదితమే. అయినప్పటికీ కొన్నిసార్లు భద్రతలో డొల్లతనం బయటపడుతూనే వుం టుంది. ఇలాంటి ఘటనే ఇది. గురువారం నాడు జరిగిన ఈ ఘటన సంచలనం రేపింది. కేరళలో కనిపించకుండా పోయిన 13 ఏళ్ల బాలిక ఒంటరిగా విమానంలో ఢిల్లీకి చేరుకోవడం ఢిల్లీకి చేరాక బిత్తర చూపులు చూడడంతో అక్కడి అధికారులకు అనుమానం వచ్చి ఆరా తీయగా అసలు విషయం వెలుగు చూసింది. వివరాలు ఇలావున్నాయి. తిరువ నంతపురం పరిధిలోని విజింజం ప్రాంతంలో నివసించే వలస బెంగాలీ దంపతులు కుమార్తె 13 ఏళ్ల బాలిక గురువారం ఉదయం ఏడు గంట ప్రాంతంలో ఇంటి నుంచి కనిపించకుండా పోయింది. దీనిపై బాలిక తల్లి దండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై పోలీసుల విచారణ సాగుతుండగానే ఆ బాలిక ఓ ఆటోలో తిరువనంతపురం విమానాశ్రయంకు వెళ్లినట్లు తేలింది. దీంతో పోలీసులు విమానాశ్రయ అధికారులతో మాట్లాడగా సిసి ఫుటేజిల ఆధారంగా ఆ బాలిక అప్పటికే ఢిల్లీకి విమాన ంలో ఒంటరిగా వెళ్లినట్లు నిర్ధారణ అయ్యింది. దీని తరువాత తిరువనంతపురం విమానాశ్రయ అధికారులు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయ అధికారులకు సమాచారం పంపి ఆ బాలికను అదుపులోకి తీసుకోవాలని కోరారు. ఇంతలో ఆ బాలిక ప్రయాణించిన విమానం ఢిల్లీకి చేరింది. దీని తరువాత విమానాశ్రయంలో ఒంటరిగా దిగి బిత్తర చూపులు చూస్తున్న ఆ బాలికను విమానాశ్రయ అధికారులు తమ అదుపులోకి తీ సుకుని విచారించగా తాను ఒంటరిగానే విమానంలో వచ్చానని, ఎక్కడా తనను ఎవరూ ఆపలేదని, విమా నంలో ప్రయాణించేందుకు టికెట్ వుం దని చెప్పడంతో అధికారులు షాక్‌కు గురయ్యారు. సాధారణంగా మైనర్ బాలికలు ఒంటరిగా విమానాల్లో ప్రయాణించే సమయంలో అధికారులు అ నేక జాగ్రత్తలు తీసుకుంటారు. అయితే ఈ బాలిక విషయంలో అలాంటివి ఏమీ పాటించలేదని తేలింది. చెక్ ఇన్ బోర్డింగ్ ప్రక్రియలను ఆ బాలిక ఎలా పూర్తి చేసేందనే దానిపై తిరువనంతపురం విమానాశ్రయ అధికారులు సమాధానం ఇవ్వడం లేదు. ఆ బాలికకు విమానంలో ప్రయాణించేందు కు టికెట్ ఎవరు ఇప్పించారనేది కూడా తెలియరాలేదు. దీనిపై పౌర విమానాయాన శాఖ విచారణకు ఆదేశించింది. ఢిల్లీ వచ్చిన బాలికను భద్రత మ ధ్య తిరిగి కేరళకు పంపారు. ఇటీవలే ఓ బాలుడు ఆఫ్ఘనిస్తాన్ నుంచి ఢిల్లీకి విమానంలో టైర్ల పక్కన గేర్ రాడ్ వద్ద ప్రమాదకరంగా కూర్చుని మూ డు గంటల పాటు ప్రయాణించి రావడం సంచలనం రేపింది. ఈ బాలుడిని పోలీసులు విచారించి ఎలాంటి కుట్ర కోణం లేదని తేలడంతో తిరిగి ఆ ఫ్ఘనిస్తాన్‌కు పంపించారు. ఈ ఘటన మరువక ముందే కేరళ బాలిక ఉదంతం మరింత సంచలనం రేపింది.

## కెడబ్ల్యుడిటి-2 విచారణ

## అక్టోబరు 29 నుంచి 31కి వాయిదా

**హైదరాబాద్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** కృష్ణాజల వివాదాల ట్రిబ్యునల్ -2 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మద్యనీటి పంపకాలను అక్టోబర్29కి వాయిదా వేసింది. శుక్రవారం కెడబ్ల్యుడిటి చైర్మన్ జస్టిస్ బ్రిజేష్‌కుమార్ సభ్యులు జస్టిస్ రాంమోహన్‌రెడ్డి జస్టిస్ తాళపత్రలతో కూడిన ధర్మాసనం అక్టోబర్ 29నుంచి 31 ఆంధ్రప్రదేశ్ తన వాదనలు వినిపించడానికి అవకాశం ఇచ్చారు.





## ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ఎస్‌హెచ్‌ఎస్

**హైదరాబాద్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** స్వచ్ఛతా హి సేవా (ఎస్‌హెచ్‌ఎస్) 2025 ప్రచారంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ సర్కిల్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కార్యాలయం మరియు చుట్టుపక్కల పరిశుభ్రత కార్యకలాపాలను నిర్వహించింది. 'ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాథ్ ది ఫైవ్ పిల్లర్స్ ఆఫ్ యాక్షన్ కింద ఎస్‌హెచ్‌ఎస్ 2025(సిటియుఎస్) ట్రాన్స్‌మిషన్ ఆఫ్ క్లీన్‌లెస్ టార్గెట్ యునిట్స్ పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమం 17 సెప్టెంబర్ 2025 నుండి ప్రారంభమైంది. ఈ కార్యక్రమం చీఫ్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్లు, ఇతర సీనియర్ అధికారుల ఆధ్వర్యంలో జరిగింది. సుల్తాన్ బజార్, గుజరాతీ గల్లీ తదితర ప్రాంతాల్లో శుక్రవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన కమ్యూనిటీని సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. బహిరంగ ప్రదేశాలలో పరిశుభ్రత ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యాచరణ స్వచ్ఛత (పరిశుభ్రత) సందేశాన్ని ఆకర్షణీయంగా, ప్రతిధ్వనించే రీతిలో వ్యాప్తి చేసిందన్నారు. రోజువారీ జీవితంలో పరిశుభ్రత పరిశుభ్రతను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత గురించి పాల్గొనేవారిలో అవగాహన కల్పించడం ఈ కార్యాచరణ లక్ష్యం. ఈ సందర్భంగా సిజిఎంఎస్. రాధాకృష్ణన్ మాట్లాడుతూ పరిశుభ్రత అంటే కేవలం పరిశుభ్రత మాత్రమే కాదని, అది మన విలువలు, క్రమశిక్షణ, నాయకత్వానికి అద్దం పడుతుందన్నారు. మా శాఖల వెలుపల ఉన్న ప్రాంగణాలు మా స్వంతం కానప్పటికీ, అవి శుభ్రంగా స్వాగతించేలా ఉండేలా చూసుకోవడం మా బాధ్యత అన్నారు. సిబ్బంది, కస్టమర్ల కోసం పరిశుభ్రమైన విశ్రాంతి గదులు, చక్కగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్లతోనే స్థానిక ఎన్నికలు

### మంత్రి పొన్నం ప్రభాకర్

### ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కచ్చితంగా బిసిలకు 42శాతం రిజర్వేషన్లతోనే వెళ్లడం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తమ ప్రజాప్రభుత్వం చట్టపరంగా బిసిల రిజర్వేషన్ల విషయంలో వెనుకడుగు వేయదన్నారు. బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రభుత్వపరంగా శుక్రవారం జరిగిన వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ 130వ జయంతి వేడుకలు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి ప్రభాకర్ విశిష్ట అతిథులు రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మాజీ సభ్యుడు వి.హనుమంతరావు, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ నిరంజన్, ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ రాజయ్య, బిసి కార్పొరేషన్ ఛైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, బిసి కమిషన్ సభ్యులు టి.సురేందర్, బాలలక్ష్మి, బిసి సంక్షేమశాఖ కమిషనర్ బాలమాయాదేవి, బిసి నాయకులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులతో కలిసి ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి, ఇనగుర్తి మధు వ్రాసి పాడిన పాటను, రజకుల ముద్దుబిడ్డ చాకలి ఐలమ్మ పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.

సామాజిక ఉద్యమాల స్ఫూర్తి చాకలి ఐలమ్మ, భూమి కోసం, ముక్తి కోసం నిరంకుశ పాలనపై పోరాడిన ధీరవనిత అని కొనియాడారు. కులవృత్తులు నామోషికాదు... మారుతున్న కాలానుగుణంగా మారాలి... అప్పుడే ఆర్థికంగా అభివృద్ధి చెందుతామన్నారు. అన్నింటికన్నా ముఖ్యంగా ప్రతీఒక్కరూ విద్యపొందేలా చూడాలని, విద్యతోనే అత్యున్నతస్థాయికి చేరుతామన్నారు. రజకుల సమస్యలపై సమీక్షా సమావేశం ఏర్పాటుచేశామని, 119 నియోజకవర్గాల్లో ఎలక్ట్రిక్ డ్రైక్లీనింగ్ సెంటర్లు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. 250 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై అంతరాయం లేకుండా నిరంతర సరఫరా జరగాలని ఆదేశాలిచ్చాం.. అధికారులు అడ్డంకులు సృష్టిస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించామన్నారు. 3రోజుల్లో జీఓ 102 అమలయ్యేలా ఆదేశాలిస్తామని హామీనిచ్చారు.

## 70 మద్యం బాటిళ్ల స్వాధీనం

### ఇద్దరిని అరెస్టు చేసిన ఎక్సైజ్‌అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** కర్ణాటక నుంచి డిఫెన్స్ మద్యం బాటిళ్లను బస్సు ద్వారా హైదరాబాద్ దిగుమతి చేసుకొని అమ్మకాలు సాగిస్తు న్న ఇద్దరి వ్యక్తుల నుంచి 70 బాటిళ్లను ఘటేస్కర్ ఎక్సైజ్ స్టేషన్ సిఐ రవి సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఏక్సైజ్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారంకర్ణాటకకు చెందిన శివ శంకర్‌రెడ్డి అనే వ్యక్తి చెంగిచెర్ల ప్రాంతంలోని గోగికర్ విజయ్ భాస్కర్‌కి బస్సులో పంపిస్తాడని తెలిపారు. చెంగిచెర్ల క్రాస్ రోడ్డు సమీపంలో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో మెడం రవి అనే వ్యక్తి వద్ద మద్యం బాటిల్ లభించిందన్నారు. దాన్ని పరిశీలిస్తే..కర్ణాటక డిఫెన్స్ బాటిల్ కావడంతో ఈ బాటిల్ ఎక్కడ నుంచి కొనుగోలు చేశావని ప్రశ్నించగా విజయ భాస్కర్ పేరు చెప్పాడని తెలిపారు. మైత్రి ఇడోస్ ఇజ్జాపూర్ ఉన్న విజయ్ భాస్కర్ ఇంట్లో సోదాలు నిర్వహించగా 69 మద్యం బాటిళ్లు లభించాయని సీఐ రవి తెలిపారు. ఈ ఇద్దరితోపాటు కర్ణాటక నుంచి మద్యం సరఫరా చేసే శివ శంకర్ రెడ్డిపై కూడ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# వనస్థలిపురంలో ఆర్‌ఎస్ బ్రదర్స్ 15వ షోరూమ్

### ప్రారంభించిన నాగచైతన్య, శోభితా ధూళిపాళ



**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** వనస్థలిపురంలో ఆర్‌ఎస్ బ్రదర్స్ 15వ షోరూంను సినినటులు నాగచైతన్యం, శోభితా ధూళిపాళ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ సందర్భంగా నాగచైతన్య "ఆర్.ఎస్. బ్రదర్స్ పేరు వింటే చాలు సంప్రదాయం, విశ్వసనీయత, సరికొత్త ఫ్యాషన్ల గుర్తుకు వస్తాయి. ఈ సరికొత్త షోరూమ్ హైదరాబాద్ వనస్థలిపురం వాసులకు అద్భుతమైన షాపింగ్ గమ్యంగా నిలుస్తుంది అని చెప్పటంలో సందేహం లేదు" అన్నారు. షోరూమ్ విశేషాల గురించి ప్రశంసిస్తూ శోభిత ధూళిపాల "ఆర్.ఎస్. బ్రదర్స్ వారి ఈ సరికొత్త షోరూమ్ కేవలం వస్త్రాలకే పరిమితం కాదు. వేడుకలకు ప్రతిబింబం పండుగలు మొదలుకుని వివాహాది శుభకార్యాల కలెక్షన్స్ వరకు కుటుంబంలోని అన్ని తరాల వారి అవసరాలకు అచ్చంగా సరిపోయే అనేక వైవిధ్యభరితమైన విశేషాలు ఈ షోరూమ్‌లో అడుగడుగునా అలరిస్తాయన్నారు. ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, ఛైర్మన్ అయిన శ్రీ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "సంప్రదా యాలను, ఫ్యాషన్లను ప్రతిబింబించే విధంగా మా 15వ షోరూము వనస్థలిపురంలో నెలకొల్పడం మాకెంతో గర్వకారణంగా ఉందన్నారు. ఈ ప్రాంతం లోని ప్రతి కుటుంబానికీ ఇది షాపింగ్ గమ్యం అవుతుందని మా గట్టి నమ్మకమన్నారు. ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. రాజమౌళి మాట్లాడుతూ "అతి పెద్దదైన మా సరికొత్త షోరూము వనస్థలిపురంలో నెలకొల్పడం ద్వారా షాపింగ్‌లో వైవిధ్యాన్నీ, విలువలనూ మరో స్థాయికి తీసుకు వెళ్లామని చెప్పడానికి ఎంతో ఆనందిస్తున్నా మనామ్నరు. ఫెస్టివల్ కలెక్షన్స్ మొదలుకుని వెడ్డింగ్‌వేర్ వరకు వనస్థలిపుర వాసులు కోరుకునే ప్రతి అంశం ఇక్కడ అత్యంత ప్రత్యేక స్థాయిలో లభిస్తుందన్నారు. ఆర్.ఎస్. బ్రదర్స్ సంస్థా పకుడు, హెల్ టైం డైరెక్టర్ టి. ప్రసాదరావు మాట్లాడుతూ "మంచి అభిరుచులు కలిగిన షాపింగ్ ప్రియులు హైదరాబాద్ నగరాన్ని విస్తరింపజేసిన ఈ వనస్థలిపురంలో నెలకొల్పిన మా అతిపెద్ద సరికొత్త షోరూమ్‌కు ఈ ప్రాంతంలోని కుటుంబాల వారిని సవినయంగా ఆహ్వానిస్తున్నామన్నారు. దసరా, దీపావళి వివాహాది శుభకార్యాల సందర్భంగా మావద్ద చేసే షాపింగ్ మీకు పరిపూర్ణమైన ఆనందాన్నీ, శుభాన్నీ అందించగలదని ఆశిస్తున్నామన్నారు. భారతదేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన వివిధ ప్రాంతాల పట్టుచీరలు, ఫ్యాన్సీ చీరలు, మెన్స్, కిడ్స్ డిజైనర్ వేర్స్ మావద్ద సరసమైన ధరలకు లభిస్తాయన్నారు.

# రూ.15వేల కోట్ల పెట్టుబడులు.. 50 వేల ఉద్యోగాలు

### హెల్దీ టూరిజం. ఫిల్మ్, మెడికల్ టూరిజం పోర్టళ్ల ప్రారంభం

### నేడు శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్.. హాజరుకానున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 26:** నచ్చిన అడవి దగ్గరే రాత్రి వేళ బస చేసే అవకాశం, మన సంప్రదాయ వంటలను ప్రతి ఒక్కరికి పరిచయం చేయడం, మనం అందించే వైద్య సేవలను ప్రపంచానికి తెలియజేయడం. సందర్శన కోసం మన దగ్గరకు వచ్చే పర్యాటకులకు సకల వసతులు కల్పించి వారికి మరిచిపోలేని మధురానుభూతి కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర పర్యాటక శాఖ వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అనేక నూతన ప్రాజెక్టులకు శ్రీకారం చుడు తోంది...ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ శిల్పారామం వేదికగా శనివారం నిర్వహించే తెలంగాణ టూరిజం కాంక్లేవ్-2025లో వాటిని రాష్ట్ర ప్రజలకు ఆవిష్కరించనుంది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి ఇందులో పాల్గొననున్నారు. కాంక్లేవ్‌లో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టనున్న పలు కార్యక్రమాలను ప్రారంభించనున్నారు. పర్యాటక రంగాన్ని కేవలం ఆహ్లాదానికే పరిమితం చేయకుండా దాని నుంచి పెట్టుబడులు ఆకర్షించడం, పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టకుంది.

అందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ), పూర్తిగా ప్రైవేటు పెట్టుబడులను రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం టూరిజం పాలసీని అధ్యయనం చేసిన పలువురు పెట్టుబడిదారులు రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, హాస్పిటాలిటీ ప్రాజెక్టుల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. ఇందులో అనంతగిరి కొండల్లో జెసోమ్ అండ్ జెన్ మేఘా సంస్థ సంయుక్త భాగస్వామ్యంతో అత్యాధునిక వెల్‌నెస్ సెంటర్, ద్రాక్ష పంట నుంచి వైన్ తయారీ యూనిట్, అటవీ ప్రాంతంలో తాజ్ సఫారీ, మహేంద్ర కంపెనీ ఆధ్వర్యంలో వాటర్‌ఫ్రంట్ రిసార్ట్స్, ఫైవ్ స్టార్ హోటల్స్, తెలంగాణలో టైర్ 2 నగరాల్లో జింజర్ హోటళ్లు, నాగార్జున సాగర్‌లో వెల్‌నెస్ రిట్రీట్.. వెడ్డింగ్ డెస్టినేషన్ సెంట బుద్ధవనాన్ని మరింత ఆకర్షనీయంగా తీర్చిదిద్దేందుకు తైవాన్‌కు చెందిన ఫో గాంగ్ షాన్ సిద్ధంగా ఉంది. సిఎం ఎ.రేవంత్ రెడ్డి సమక్షంలో నేడు ఈ సంస్థలు ఆయా పనులకు సంబంధించి ఒప్పందాలు చేసుకోనున్నాయి.

ఫలితంగా రూ.15 వేల కోట్లు పెట్టుబడులు తెలంగాణకు రావడంతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 50 వేల మందికి ఉపాధి లభించనుంది. ప్రపంచ చిత్ర పరిశ్రమకు మరింత స్నేహపూరిత వాతావరణం కల్పించి అత్యధిక చిత్రాలు హైదరాబాద్‌లోనే నిర్మించేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పిం చింది. ఇందులో భాగంగా శనివారం రోజు ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను ప్రారంభించనుంది.


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 486 Of 2025**
**BETWEEN:**
M/s. YES Bank Ltd. ....Applicant
And
Mr. Nagendra Ravi Kumar Vithanala ...Defendants
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
**Mr. Nagendra Ravi Kumar Vithanala, S/o. Mr. Ramachirangeevi Vithanala,** 11-4-699, Red Hills, Lakdikapool, Near Hanuman Temple, Khairatabad, Hyderabad-500004.
**Also at: Mr. Nagendra Ravi Kumar Vithanala,** C/o.Mithril Tele Communications Pvt. Ltd., 5-5-126/1, Plot No.55, Near D Mart, Vanasthalipuram, Hyderabad-500070.
....Defendant
Please take the summons in the above **O.A.No. 486 OF 2025** filed by the Applicant for Recovery of **Rs. 23,38,498.27/- (Rupees Twenty Three Lakh Thirty Eight Thousand Four Hundred Ninety Eight And Twenty Seven Paise Only)** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Newspaper and posted the matter on **30/10/2025**.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **30/10/2025 at 10.30 A.M at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this **24th day of September, 2025.**
**(By order of the Tribunal)**
**Sd/- Registrar**
**Debts Recovery Tribunal-II, Hyderabad.**

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
**O.A. No. 487 Of 2025**
**BETWEEN:**
M/s. YES Bank Ltd. ....Applicant
And
Mr. Sudhakar Pittala ....Defendant
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
To,
**1. Mr. Sudhakar Pittala, S/o.Mr.Y Muthaiah Pittala,** H.No:1-95/7, Veera Reddy Nagar, Boduppal, Medchal Dist, Hyderabad-500092.
**Also At:** Mr. Sudhakar Pittala, S/o. Mr. Y Muthaiah Pittala, Shop No: 1-95/4/1, Veera Reddy Nagar, Boduppal, Hyderabad-500092.
**Permanent Address:** Mr. Sudhakar Pittala, S/o.Mr.Y Muthaiah Pittala, 2-8, Arroor Nalgonda, Telangana-508112.
**2. Mrs. Chittaboina Bhavani, D/o. Mr. Chittaboina Istari,** H.No:1-95/7, Veera Reddy, Hyderabad-500092. ....Defendants
Please take the summons in the above **O.A.No. 487 OF 2025** filed by the Applicant for Recovery of **Rs.35,33,687.87/- (Rupees Thirty Five Lakh Thirty Three Thousand Six Hundred Eighty Seven And Eighty Seven Paise Only)** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA"** Telugu Newspaper and posted the matter on **30/10/2025.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under; (i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original Application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **30/10/2025 at 10.30 A.M at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001**, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this **24th day of September, 2025.**
**(By order of the Tribunal)**
**Sd/- Registrar**
**Debts Recovery Tribunal-II, Hyderabad.**




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.